# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1


RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 142 | బుధవారం 21-05 -2025 | పేజీలు : 12 | వెల - 3




## ఎల్‌కేజీకి రూ.లక్ష!

ప్రైవేటు పాఠశాలల బాదుడు






**నగరంలో మూడు కేటగిరీలు...**
**టాప్ స్కూల్స్‌లో ఫీజు రూ.60 వేల నుంచి రూ.80 వేలు**
**రెండో కేటగిరీలోని స్కూల్స్‌లో రూ.30 వేల నుంచి రూ.60 వేలు**
**మూడో కేటగిరీలోని స్కూల్స్‌లో రూ.20 వేల నుంచి రూ.30 వేలు**
**ట్రాన్స్‌పోర్టు, పుస్తకాలు, యూనిఫామ్ ఖర్చులు అదనం**
**తక్కువలో తక్కువ రూ.50 వేలు నుంచి రూ.1.5 లక్షలు వసూలు**
**ఏటా పది నుంచి 20 శాతం మేర పెంపు**
**నియంత్రణపై దృష్టిసారించని విద్యా శాఖ అధికారులు**

నగరంలో పలు ప్రైవేటు పాఠశాలలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఏటా పది నుంచి 20 శాతం మేర పెంచేస్తూ పిల్లల తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని మోపుతున్నాయి. ప్రైవేటు స్కూల్స్ వసూలుచేసే ఫీజులను పర్యవేక్షించాల్సిన విద్యా శాఖ వర్గాలు పట్టనట్టు వ్యవహరిస్తున్నాయి. ఫీజులను బట్టి నగర పరిధిలోని స్కూల్స్‌ను మూడు కేటగిరీలుగా విభజించవచ్చు. ఇందులో టాప్ కేటగిరీలో ఉండే స్కూల్స్‌లో ఫీజులు రూ.లక్షల్లో ఉంటాయి. ఈ జాబితాలో పది పాఠశాలలు ఉంటాయి. ఆయా స్కూల్స్‌లో ఎల్‌కేజీ విద్యార్థికి తక్కువలో తక్కువ లక్ష నుంచి లక్షన్నర (ఏసీ అయితే) వరకూ చెల్లించాల్సి ఉంటుంది. అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, ఇతర ఫీజుల పేరిట సుమారు రూ.60 వేల నుంచి రూ.80 వేల వరకూ వసూలు

# తుమ్మిడిహెట్టిపై ప్రతిపాదనలు సిద్ధం చేయండి



**148 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మాణానికి చర్యలు**
**ఎస్ఎల్‌బీసీ తవ్వకం చేపట్టాలి: ఉత్తమ్**

## విశాఖ డిప్యూటీ మేయర్ గా ఎన్నికైన గోవిందరెడ్డికి పవన్ కల్యాణ్ అభినందనలు




**విశాఖ డిప్యూటీ మేయర్ గా దల్లి గోవిందరెడ్డి ఏకగ్రీవం**
**తమ పార్టీ నేతకు కీలకపదవి దక్కడం పట్ల పవన్ హర్షం**
**అభినందనలు తెలుపుతూ ప్రకటన విడుదల**

గే్రటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ గా దల్లి గోవిందరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. గోవిందరెడ్డి విశాఖ 64వ డివిజన్ లో జనసేన కార్పొరేటర్ గా ఉన్నారు. తమ పార్టీకి చెందిన నేత డిప్యూటీ మేయర్ కావడం పట్ల జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. డిప్యూటీ మేయర్ గా ఎన్నికైన దల్లి గోవిందరెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఓ ప్రకటన చేశారు. "64వ డివిజన్ లో జనసేన అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన గోవిందరెడ్డి పార్టీ సిద్ధాంతాలు, విధివిధానాలకు అనుగుణంగా అనునిత్యం పనిచేస్తారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషి ప్రశంసనీయం. గోవిందరెడ్డి డిప్యూటీ మేయర్ బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తారని, నగర అభివృద్ధికి, మౌలిక వసతుల మెరుగుదలకు కృషి చేస్తారని, సదా ప్రజల పక్షాన నిలుస్తారని ఆకాంక్షిస్తున్నాను" అంటూ పవన్ కల్యాణ్ తన ప్రకటనలో పేర్కొన్నారు.



# ఏపీలో రేషన్ విధానంలో కీలక మార్పు...

**ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ పంపిణీ విధానం రద్దు**
**జూన్ 1 నుంచి చౌక దుకాణాల ద్వారానే రేషన్ సరఫరా**
**65 ఏళ్లు పైబడిన వృద్ధులకు మాత్రం ఇంటికే సరుకులు**

ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ పంపిణీ విధానంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. జూన్ 1 నుంచి చౌక ధరల దుకాణాల (రేషన్ షాపుల) ద్వారానే రేషన్ సరుకుల సరఫరా జరుగుతుందని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. అయితే, 65 ఏళ్లు పైబడిన వ ృద్ధులకు, దివ్యాంగులకు మాత్రం గతంలో మాదిరిగానే ఇంటికే నేరుగా సరుకులు అందజేస్తామని ఆయన తెలిపారు. మంత్రివర్గ సమావేశం అనంతరం, కేబినెట్ తీసుకున్న నిర?యాలను మంత్రి పార్థసారథితో కలిసి నాదెండ్ల మనోహర్ మీడియాకు వివరాలు వెల్లడించారు.

## భర్త జైల్లో .. భార్య ఊహల్లో..

**జగన్ మళ్లీ సీఎం అయితే హోంమంత్రి తానేనట!**
**ఉబ్బితబ్బిబ్బవుతున్న నందిగం సురేశ్ భార్య**
**లాయర్‌తో ఆనందాన్ని పంచుకున్న బేబీలత**
**ఇరువురి ఫోన్ సంభాషణ సోషల్ మీడియాలో వైరల్**




భర్త జైల్లో ఉంటే భార్య దుఃఖించటం సహజం. కానీ, ఇందుకు భిన్నంగా మాజీ ఎంపీ, వైసీపీ నేత నందిగం సురేశ్ భార్య ఆశలు, ఆలోచనలు ఉండటం, అవి బహిర్గతమవటంతో

## విద్యా వ్యవస్థకు మీరే బ్రాండ్ అంబాసిడర్లు



**కఠిన సవాళ్లు ఎంచుకుంటేనే ఉన్నత శిఖరాలు**
**ఇక ప్రభుత్వ ఫలితాలపై పత్రికా ప్రకటనలు**
**టెన్త్ టాపర్ల సన్మాన కార్యక్రమంలో మంత్రి లోకేశ్**
**మంత్రి లోకేశ్‌తో సన్మానం ఊహించలేదు**



# మళ్లీ తెరపైకి లిఫ్టు

**పోలవరం డెడ్ స్టోరేజీ నుంచి గోదావరి జలాలు తోడేద్దాం**
**2021 నాటి ఉత్తర్వును బయటకు తీసిన ప్రాజెక్టు అధికారులు**
**డ్యాం ఎత్తును 41.15 మీటర్లకు కుదించిన జగన్**
**దానికి విరుగుడుగా ఎత్తిపోతల నిర్మాణానికి జీవో 134 జారీ**
**అప్పట్లోనే సర్వత్రా విమర్శల వెల్లువ**

మూలనపడేసిన పోలవరం ఎత్తిపోతల పథకం మళ్లీ తెరపైకి వచ్చింది. దీనిని చేపట్టేందుకు సిద్ధమైన ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు ఆకస్మికంగా పూర్వపు జీవో 134ను బయటకు తీయడం కలకలం రేపుతోంది. వాస్తవానికి పోలవరం ఉసురు తీసేలా దాని ఎత్తును 45.72 మీటర్ల నుంచి 41.15 మీటర్లకు కుదిస్తూ ముఖ్యమంత్రిగా నాడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర?యం తీసుకున్నారు. నిల్వ సామర్థ్యాన్ని తగ్గించినందుకు విరుగుడుగా డెడ్ స్టోరేజీ నుంచి గోదావరి జలాలను పశ్చిమ గోదావరి మెట్ట ప్రాంతానికి తీసుకెళ్లేందుకంటూ రూ.912.84 కోట్లతో ఎత్తిపోతల పథకం నిర్మించాలని జీవో 134 జారీచేశారు. ప్రాజెక్టు డెడ్ స్టోరేజీలో 35 మీటర్ల వద్ద నుంచి ఎత్తిపోతల ద్వారా నీటిని తోడేసేందుకు ఆమోద ముద్ర వేశారు.


-మిగతా2లో





# మహానాడు నిర్వహణకు 19 కమిటీలు

**8 సమన్వయ కమిటీలో మంత్రి లోకేశ్, పల్లా**
**8 తీర్మానాల కమిటీ కన్వీనర్‌గా యనమల**
**మంత్రి ఫరూక్‌కు మీడియా బాధ్యతలు**

## ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులను కలిసిన గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ రామ్మూర్తి



**ములుగు టౌన్( నంది పత్రిక ) మే 21 :** జాతీయ మానవ హక్కుల కమిటీ ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్ ను గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి వీరమల్ల రామ్మూర్తి ఈరోజు కేశవాపూర్ లోని వారి స్వగృహంలో కలిసి గ్రేటర్ హైదరాబాద్ కు సంబంధించిన పలు విషయాలపై చర్చించారు. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు శోభారాణి ఆధ్వర్యంలో అనేక ప్రజా సమస్యలను ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నామని వారికి వివరించారు. అన్ని డివిజన్ కమిటీల నిర్మాణపై చర్చించారు. ఈ సందరరేగా గ్రేటర్ హైదరాబాద్ కమిటీ నాయకుల పనితీరును ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షులు డాక్టర్ వి రామన్న, వెంకటాపూర్ మండల అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్థాన్ అత్యున్నత పౌర పురస్కారం అందుకున్న భారతీయులు వీరే!

ఇటీవల జరిగిన 'ఆపరేషన్ సింధూర్' విషయంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ), కాంగ్రెస్ పార్టీల మధ్య మాటల తూటాలు పేలాయి. ఈ క్రమంలో పాకిస్థాన్ అత్యున్నత పౌర పురస్కారం 'నిషాన్-ఎ-పాకిస్థాన్' ప్రస్తావనకు వచ్చింది. బీజేపీ నేత అమిత్ మాలవీయ, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని ఉద్దేశించి మాట్లాడుతూ, ఆయన పాకిస్థాన్ అవార్డు కోసం ప్రయత్నిస్తున్నారా అన్నట్లుగా వ్యాఖ్యానించారు. దీనికి కాంగ్రెస్ కూడా ఘాటుగానే బదులిస్తూ, బీజేపీ నేతల పేర్లను ఈ అవార్డుకు సూచించింది. ఈ రాజకీయ వివాదం నేపథ్యంలో, అసలు గతంలో ఈ పాకిస్థాన్ పురస్కారాన్ని అందుకున్న భారతీయులు ఎవరు, ఎందుకు వారికి ఈ గౌరవం దక్కింది అనే ఆసక్తికర అంశాలు ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి.

**'నిషాన్-ఎ-పాకిస్థాన్' అంటే ఏమిటి?** 'నిషాన్-ఎ-పాకిస్థాన్' అనేది పాకిస్థాన్ ప్రభుత్వం అందించే అత్యున్నత పౌర పురస్కారం. దేశానికి లేదా మానవాళికి విశిష్ట సేవలు అందించిన వ్యక్తులకు దీన్ని ప్రదానం చేస్తారు. ఇది సైనిక పురస్కారమైన 'నిషాన్-ఎ-హైదర్' తో సమానమైనది. దీని తర్వాత 'నిషాన్-ఎ-ఇంతియాజ్' రెండో అత్యున్నత పౌర పురస్కారంగా ఉంది. కళలు, సాహిత్యం, సైన్స్ లేదా ప్రజాసేవ వంటి రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన వారికి దీన్ని ఇస్తారు. ఇక 'తమౌ-ఎ-పాకిస్థాన్' నాల్గవ స్థాయి పౌర పురస్కారం. అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించినా లేదా పాకిస్థాన్‌కు, మానవాళికి సేవ చేసినా ఈ అవార్డు ఇస్తారు. సాధారణంగా ఈ పురస్కారాలను పాకిస్థాన్ స్వాతంత్ర్య దినోత్సవం (ఆగస్టు 14) నాడు ప్రకటించి, పాకిస్థాన్ దినోత్సవం (మార్చి 23) నాడు అందజేస్తారు.

## మహానాడు నిర్వహణకు 19 కమిటీలు

తెలుగుదేశం పార్టీ యేటా ప్రతిషా'త్మకంగా నిర్వహించే పార్టీ పండుగ మహానాడు నిర్వహణకు 19 కమిటీలను నియమించారు. కమిటీల వివరాలను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మంగళవారం విడుదల చేశారు. మహానాడు సమన్వయ కమిటీ కన్వీనర్‌గా మంత్రి లోకేశ్ నియమితులయ్యారు. ఈ కమిటీలో పల్లా శ్రీనివాసరావుతోపాటు పలువురు మంత్రులు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కిలారు రాజేశ్ ఉన్నారు.

**కమిటీలు, కన్వీనర్లు...** ఆహ్వాన కమిటీ: పల్లా శ్రీనివాసరావు (ఏపీ), బక్కని నర్సింహులు (తెలంగాణ) తీర్మానాల కమిటీ : యనమల రామక ృష?డు వసతి ఏర్పాట్ల కమిటీ : మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు సభా నిర్వహణ కమిటీ: కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు భోజనాల కమిటీ : మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మీడియా కమిటీ: ఎన్ఎండీ ఫరూక్. మంత్రి వంగలపూడి అనిత (కో కన్వీనర్), మంత్రి కొలుసు పార్థసారధి (సభ్యులు), బీవీ వెంకటరాముడు (పార్టీ రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్), దారపనేని నరేంద్ర (పార్టీ కేంద్ర కార్యాలయ మీడియా కో-ఆర్డినేటర్) మహానాడు ఆర్థిక వనరుల కమిటీ : మంత్రి అనగాని సత్యప్రసాద్ సాంస్క ృతిక కార్యక్రమాల కమిటీ : మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఫొటో ప్రదర్శన కమిటీ: మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రతినిధుల నమోదు కమిటీ : చింతకాయల విజయ్ సభాప్రాంగణ పరిరక్షణ కమిటీ : మంత్రి నిమ్మల రామానాయుడు అలంకరణ కమిటీ : ఎమ్మెల్యే పులివర్తి నాని రవాణా కమిటీ: మంత్రి పొంగూరు నారాయణ వాహన పార్కింగ్ కమిటీ: ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు రక్తదానం, మెడికల్ క్యాంప్ కమిటీ: మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి వలంటీర్ల నిర్వహణ కమిటీ: మంత్రి కొల్లు రవీంద్రజనసమీకరణ కమిటీ : మంత్రి గొట్టిపాటి రవికుమార్ సుందరీకరణ - పరిశుభ్రత కమిటీ : మంత్రి వాసంశెట్టి సుభాశ్

# ప్రభుత్వ ఉద్యోగస్తులలో ఏసీబీ భయం లేదు

**ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్లు ప్రతి ప్రభుత్వ ఆఫీసులో పెట్టాలి**

**సమాచార హక్కు చట్టాన్ని ప్రభుత్వ ఆఫీస్ గోడల బోర్డులపై రాసిన అధికారులు అవినీతి నిరోధక శాఖ టోల్ ఫ్రీ నంబర్ కూడా రాయాలి.**

**ఎన్ హెచ్ ఆర్ సి ములుగు మండల్ ప్రెసిడెంట్ వీరమల్ల రామన్న**

**ములుగు జిల్లా బ్యూరో ( నంది పత్రిక) మే 21 :** ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న అధికారులు, ఉద్యోగులకు అవినీతి నిరోధక శాఖ ఒకటి ఉంటుందన్న భయం లేకుండా పోతున్నది. పట్టుబడితే శాశ్వతంగా ఉద్యోగం పోదని... నాలుగు రోజులు ఆగితే మళ్లీ ఉద్యోగంలోకి రావచ్చన్న ధీమా అవినీతి అధికారుల కు ఉందని ఎన్ హెచ్ ఆర్ సి ములుగు మండల ప్రెసిడెంట్ వీరమల్ల రామన్న అన్నారు ఉద్యోగుల్లో పెరిగిపోతున్నది అవినీతి భూతం . ప్రభుత్వం ఇచ్చే జీతం కన్నా ఎక్కువగా లంచాలకు మరిగిన అధికారులు ఉద్యోగులు అవినీతి నిరోధక శాఖను అసలు పట్టించుకోవడం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పరువు కన్నా పైసానే ముఖ్యం అనుకున్న ఉద్యోగులు అవినీతి నిరోధక శాఖను లెక్క చేయడం లేదన్న చర్చ ఉద్యోగ వర్గాల్లో మొదలైంది.

**వరుస ఘటనలు జరుగుతున్నా.. ?** కొద్ది రోజులుగా వరుసగా అవినీతి నిరోధక శాఖ దాడుల్లో ప్రభుత్వ ఉద్యోగులు అధికారులు ప్రత్యక్షంగా లంచం తీసుకుంటూ పట్టుబడుతున్న సంఘటనలు పెరుగుతున్నాయి. అందులోనూ వేధింపుల కేసుల కన్నా ఎక్కువగా చిన్నచిన్న వ్యవహారాలకు పెద్ద మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తూ దొరికిపోతున్నారు. దీనికి గల కారణాలను విశ్లేషిస్తే అవినీతి నిరోధక శాఖకు పట్టుబడిన ఉద్యోగులు అధికారులకు కొద్ది కాలంలోనే తిరిగి ఉద్యోగం దక్కుతుండడంతో... లంచాలకు మరిగిన అధికారులు ఉద్యోగుల్లో విశ్వాసం పెరిగిపోతున్నది. ఇంతకాలం పనిచేసిన జీతమే కదా..! గట్టిగా నాలుగేళ్ల అవినీతిని నమ్ముకుంటే 40 ఏళ్ల సర్వీసును మించి సంపాదించవచ్చన్న అత్యాశ... లంచమే ఉద్యోగంగా భావిస్తున్న అధికారులు ఉద్యోగుల్లో పెరిగిందన్న అభిప్రాయాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. వివిధ జిల్లాల్లో రెండు సంవత్సరాల వ్యవధి నుండి ప్రభుత్వ ఉద్యోగులు అవినీతి నిరోధక శాఖకు పట్టుబడుతూనే ఉన్నారు . ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చిన ప్రజల నుంచి డబ్బులు డిమాండ్ చేసి కేసుల్లో ఇరుక్కోవడం ఒక కోణం అయితే... సొంత శాఖలోనే పనిచేస్తూ డబ్బులు డిమాండ్ చేసి పట్టుబడుతున్న తీరు ఉద్యోగుల్లో జుగుప్సాకరంగా మారుతున్నది. సాటి ఉద్యోగి నుంచి లంచం డిమాండ్ చేయడం పట్ల ఉద్యోగుల్లో ఒక రకమైన ఆగ్రహం కూడా వ్యక్తం అవుతోంది.ఇలా ఎన్నో ఘటనలు జరుగుతున్నప్పటికీ అధికారులు ఉద్యోగుల్లో ఏసీబీ అంటే భయం లేకుండా పోతుందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. దీనికి కారణాలు చూస్తే పరీష్మెంట్ కింద ఆరు నెలలు సస్పెండ్ అంతేగా కొద్ది కాలంలోనే ఉద్యోగం వస్తుందన్న ధీమా వారిలో ఉందని అన్నారు ఈ సమావేశంలో స్టేట్ సోషల్ మీడియా కో కన్వీనర్ కోడిపాక రవి. ఎన్ హెచ్ ఆర్ సి ములుగు మండల ఉపాధ్యక్షులు బుద్దే మల్లయ్య మండల ప్రధాన కార్యదర్శి కోడిపాక మహేందర్ మరియు పట్టణ అధ్యక్షులు ఉప్పుల కోమాల. పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ ఉమర్ తదితరులు పాల్గొన్నారు




## మళ్లీ తెరపైకి లిఫ్టు

దీనిపై అప్పట్లోనే సాగునీటిరంగ నిపుణులు, సాగునీటి సంఘాల సమా?ఖ్య ప్రతినిధులు పెద్దఎత్తున నిరసన తెలిపారు. పోలవరం బ్యారేజీగా మిగిలిపోతుందంటూ 'ఆంధ్రజ్యోతి' వరుస క?థనాలు ప్రచురించింది. నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు కూడా ఈ నిర?యాన్ని ఆక్షేపించారు. ఎత్తును కుదించడం వల్ల 194.60 టీఎంసీల నిల్వ సామర్థ్యం నుంచి 119 టీఎంసీల నిల్వకు ప్రాజెక్టు పరిమితమవుతుందని.. బహుళార్థ సాధక ప్రాజెక్టు నుంచి చిన్న తరహా బ్యారేజీగా పోలవరం మిగిలిపోతుందని, దీనిని పూర్తి చేసినా.. గోదావరి జిల్లాలకు సాగునీరు అందదని నిపుణులు హెచ్చరించారు. రూ.55,848 కోట్లను వ్యయం చేసి ప్రాజెక్టును నిర్మించినా ఏమాత్రమూ ప్రయోజనం ఉండదన్నారు. జల విద్యుత్కేంద్రం కూడా నిరుపయోగంగా మారుతుందని స్పష్టం చేశారు. ప్రజా వ్యతిరేకత తీవ్రతరం కావడంతో.. జగన్ ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ (ఈసీఆర్ఎఫ్) డ్యాం పనులు ప్రారంభించలేదు. ఫలితంగా గోదావరికి వచ్చిన భారీ వరదకు డయాఫ్రం వాల్ ధ్వంసమైంది. తర్వాత ఎగువ కాఫర్ డ్యాంలో సీపేజీ వచ్చింది. గైడ్‌బండ్ కూడా కుంగిపోయింది. ఈ పరిణామాల దరిమిలా కేంద్ర జలశక్తి శాఖ నిర్మాణ పనులను తన నియంత్రణలోకి తీసుకుంది. పనులపై సలహాలివ్వడానికి అమెరికా, కెనడాలకు చెందిన నిపుణులను నియమించింది. వారి సూచనల మేరకే ఇప్పుడు కొత్త డయాఫ్రం వాల్ పనులు, ఈసీఆర్ఎఫ్ డ్యాం సన్నాహక పనులు జరుగుతున్నాయి. ఈ తరుణంలో.. పోలవరం ఇంజనీరింగ్ అధికారులు ఒక్కసారిగా జగన్ ఆలోచనలను అమలు చేసేందుకు సన్నద్ధమయ్యారు. ఈ ఆర్థిక సంవత్సరంలో పోలవరం డెడ్‌స్టోరేజీలో 35 మీటర్ల వద్ద నుంచి నీటిని ఎత్తిపోసేలా లిఫ్ట్ ఇరిగేషన్ చేపడదామని, దీనిపై గతంలోనే జీవో జారీ అయిందని జల వనరుల శాఖ ఉన్నతా?ధికారులకు నివేదించడం గమనార్హం. వారి ఆలోచనలు మంత్రి నిమ్మల రామానాయుడి ద ృష్టికి కూడా వెళ్లినట్లు సమాచారం.

## ఎల్‌కేజీకి రూ.లక్ష!

చేస్తున్నారు. వీటితోపాటు రవాణా చార్జీ (బస్సు) కింద నెలకు రూ.2 వేలు చొప్పున ఏడాదికి రూ.20 వేల నుంచి రూ.24 వేలు, పుస్తకాల కోసం రూ.4 వేల నుంచి రూ.8 వేలు, యూనిఫామ్ కోసం రూ.4 వేల నుంచి ఆరు వేలు వసూలు చేస్తున్నారు. ఇతర యాక్టివిటీస్ పేరిట మరో మూడు నుంచి ఆరు వేల రూపాయలు తీసుకుంటున్నాయి. మొత్తంగా చూసుకుంటే పేరొందిన స్కూల్స్‌లో ఎల్‌కేజీకి కనీసం లక్ష రూపాయల వరకూ వసూలు చేస్తున్నాయి. ఇక స్కూల్స్‌లో ఉండే ఏసీ, ఇతర సదుపాయాలను బట్టి అదనంగా మరో రూ.20 వేల నుంచి రూ.40 వేల వరకు చెల్లించాల్సి ఉంటుంది. రెండో కేటగిరీకి చెందిన స్కూల్స్‌లో ఎల్‌కేజీ విద్యార్థికి అడ్మిషన్ ఫీజు, ఇతర ఫీజులు కలిపి ఏడాదికి 30 వేల నుంచి రూ.50 వేల వరకు ఉంటున్నాయి. ఈ స్కూల్స్‌లో కూడా పుస్తకాలకు, రవాణా ఖర్చులకు, యూనిఫామ్‌కు మరో రూ.30 నుంచి రూ.40 వేలు వరకు వెచ్చించాల్సి ఉంటుంది. ఈ కేటగిరీకి చెందిన స్కూల్స్ నగర పరిధిలో సుమారు 50 వరకు ఉంటాయి. ఈ స్కూల్స్‌లో ఎల్‌కేజీ విద్యార్థికి రూ.60 వేల నుంచి రూ.90 వేల వరకూ అవుతోంది. ఇక, మూడో కేటగిరీకి చెందిన స్కూల్స్ ఫీజులు మొదటి రెండు కేటగిరీలతో పోలిస్తే కొంత తక్కువగా ఉన్నప్పటికీ భారీగానే వసూలు చేస్తున్నారు. ఈ స్కూల్స్ కూడా అడ్మిషన్స్, ఇతర ఫీజులు కలిపి ఏడాదికి రూ.20 వేల నుంచి రూ.30 వేలు, పుస్తకాలు, యూనిఫామ్, ఇతర ఖర్చులకు కలిపి మరో రూ.20 వేలు వసూలు చేస్తున్నారు. అంటే, ఎల్‌కేజీ చదివించాలంటే సాధారణ, మధ్య తరగతి ప్రజలకు కనీసం రూ.50 వేలు వెచ్చించాల్సి వస్తోంది. ఇక, తరగతిని బట్టి ఫీజులు మారుతుంటాయి. ఒక్కో తరగతికి వెళుతున్న కొద్దీ 10 నుంచి 20 శాతం అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. టాప్ స్కూల్‌లో ఐదో తరగతి విద్యార్థికి రెండు లక్షల వరకూ ఖర్చవుతుందని చెబుతున్నారు.

**ప్రైవేటు వైపు పరుగులు..** ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, ఉత్తమ బోధనా నైపుణ్యాలు కలిగిన ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ సాధారణ, మధ్య తరగతి ప్రజలు తమ పిల్లలను ప్రైవేటు స్కూల్స్‌లో చేర్పించేందుకు మొగ్గుచూపుతున్నారు. దీనిని ఆసరాగా చేసుకుంటున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు భారీగానే ఫీజులు వసూలు చేస్తున్నాయి. ప్రైవేటు పాఠశాలలు వసూలుచేసే ఫీజులను నియంత్రించడంలో విద్యా శాఖ అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. ఫీజుల పట్ల తల్లిదండ్రుల్లో ఆవేదన వ్యక్తమవుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.

**రెండో తరగతికి రూ.లక్షకుపైనే...**

**- రాజేశ్వరరావు, విద్యార్థి తండ్రి** మా అబ్బాయి ప్రముఖ స్కూల్‌లో రెండో తరగతి చదువుతున్నాడు. ఏడాదికి రూ.60 వేలు స్కూల్ ఫీజు కడుతున్నా. పుస్తకాలు, ఇతర ఖర్చులకు మరో రూ.40 వేలు వరకూ ఖర్చు అవుతోంది. ప్రత్యేక కార్యక్రమాల కోసం మరో పది వేల రూపాయలు చెల్లిస్తున్నాం. రెండో తరగతి చదివే విద్యార్థికి లక్ష రూపాయలకు పైగా వెచ్చిస్తున్నా. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా వాడి జీవితం బాగుంటుందన్న ఆశతో ఖర్చుకు వెనుకాడడం లేదు. సాధారణ స్కూల్‌లో చేర్పించాలని ఆలోచించా. ఈ స్కూల్‌తో పోలిస్తే రూ.3 వేలు మాత్రమే తగ్గుతోంది. ఆ మాత్రం దానికి ఎందుకని పెద్ద స్కూల్‌లో చేర్పించాం. చదువుతోపాటు క్రమశిక్షణ, ఇతర యాక్టివిటీస్‌కు పెద్దపీట వేస్తారని చెప్పడంతో ఈ స్కూల్‌లో చేర్పించాను.

# లైంగిక వేధింపుల కేసులో సీఐ సస్పెండ్?

**హత్యకు గురైన ఓ వైద్యుడి భార్య పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు పోలీస్ శాఖలో తీవ్ర చర్చ**

**వరంగల్ పోలీస్ కమిషనర్ సున్ ప్రీత్ సింగ్ ఘటనపై విచారణ చేపట్టగా నిజమని తేలడంతో సిఐని సస్పెండ్ చేశారు**

**వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి:( నంది పత్రిక)మే 21:** వరంగల్ కమిషనరేట్ పరిధిలోని పరకాలలో పీఎస్‌లో గతంలో సిఐగా పనిచేసిన వెంకటరత్నం కొద్దిరోజుల క్రితం అక్కడి నుండి వరంగల్ నగరంలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ కు ట్రాన్స్‌ఫర్ అయ్యారు ఇక్కడ సిఐగా బాధ్యతలు స్వీకరించారు. అయితే స్థానిక మంత్రి అనుచరుడి మెప్పుకోసం కొన్నాళ్లు వాళ్లకు అనుకూ లంగా పని చేసిన ఇతను వాళ్ల ద్వారా ప్రశంసలు పొందాడు. ఆ తర్వాత కొన్ని విషయాల్లో వారిని తప్పుదారి పట్టించి తన వ్యక్తిగత కార్యక్రమాలతో పోలీస్ శాఖకు మచ్చ తెచ్చే విదంగా ప్రవర్తించారని అతనిపై విమర్శలు ఉన్నాయి. అయితే నగరంలో కొద్ది రోజుల క్రితం హత్యకు గురైన ఓ వైద్యుడి భార్య పట్ల ఇతను అసభ్యంగా ప్రవర్తించినట్లు పోలీస్ శాఖలో తీవ్ర చర్చ జరిగి నట్టు సమాచారం. అయితే వైద్యుడి హత్యకేసులో అతని భార్యే ప్రధాన నిందితురాలిగా గుర్తించిన పోలీసులు ఆమెను అరెస్టు చేశారు. ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిందని ప్రియుడితో సహా ఆమెను జైలుకు పంపారు. ఈ క్రమంలో జైల్లో ఖైదీగా ఉన్న వైద్యుడి భార్యను విచారణ పేరుతో మూడురోజుల కస్టడీకి తీసుకున్న సీఐ.. పీఎస్ ఆవరణలోనే ఆమె పట్ల లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. అయితే కస్టడీ విచారణ తర్వాత ఆమెను జైలుకు తరలించే సమయంలో ఈ విషయం బయటికి రావడంతో వరంగల్ పోలీస్ కమిషనర్ సున్ ప్రీత్ సింగ్ ఘటనపై విచారణ చేపట్టారు.విచారణలో లైంగిక వేధింపులు నిజమని తేలడంతో ఆ సీఐని సీపీ సస్పెండ్ చేశారు.అయితే ఇతనిపై ఇవే కాకుండా మరికొన్ని ఆరోపణలు కూడా ఉన్నట్టు తెలుస్తోంది.



## విద్యా వ్యవస్థకు మీరే బ్రాండ్ అంబాసిడర్లు

ప్రభుత్వ సంస్కరణలతో రాష్ట్ర విద్యా వ్యవస్థలో మ్యాజిక్ జరుగుతోందని మానవ వనరుల అభివ ృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. దీనిపై దేశవ్యాప్తంగా చర్చ కూడా జరుగుతోందన్నారు. 'షైనింగ్ స్టార్స్' పేరుతో.. పదో తరగతిలో టాపర్లుగా నిలిచిన 47 మంది విద్యార్థులను మంగళవారం ఉండవల్లిలోని నివాసంలో ఆయన సన్మానించారు. ప్రముఖులు రచించిన తొమ్మిది రకాల పుస్తకాలను వారికి కానుకగా అందజేశారు. ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ 'మిమ్మల్ని చూస్తుంటే గర్వంగా ఉంది. ఆర్థిక ఇబ్బందులున్నా తల్లిదండ్రులను తలెత్తుకునేలా చేశారు. ఎన్ని కష్టాలు ఎదురైనా లక్ష్య సాధన కోసం పట్టుదలతో ముందుకు సాగాలి. అనేక సవాళ్లు ఉన్నా విద్యాశాఖలో సంస్కరణలు చేపడుతున్నాం. నేడు మీరు సాధించిన విజయంతో ప్రభుత్వ విద్యా వ్యవస్థపై నమ్మకం పెరుగుతుంది. ఏపీ విద్యా వ్యవస్థకు మీరే బ్రాండ్ అంబాసిడర్లు. వచ్చే ఏడాది నుంచి ప్రైవేటు పాఠశాలల తరహాలో ప్రభుత్వ ఫలితాలపై పేపర్లలో ప్రకటనలు జారీచేస్తాం. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరాలంటే కఠినమైన లక్ష్యాలనే ఎంచుకోవాలి. జీవితంలో అనేక పరీక్షలుంటాయి. పరీక్షలను సవాలుగా తీసుకునేవారే విజేతలుగా నిలుస్తారు. జూన్ నెలాఖరుకు విద్యా సంస్కరణలు పూర్తిచేస్తాం" అని మంత్రి అన్నారు. విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ మాట్లాడుతూ... విద్య ద్వారా మాత్రమే సమాజంలో కఠిమైన సమస్యలు పరిష్కారమవుతాయన్నారు.

## భర్త జైల్లో .. భార్య ఊహల్లో..

అందరూ ఆశ్చర్యపోతున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో బాపట్ల ఎంపీగా ఉన్న నందిగం సురేశ్ ఆనాటి ముఖ్యమంత్రి జగన్ అండ చూసుకొని అనేక అరాచకాలకు పాల్పడిన విషయం తెలిసిందే. అప్పటి పాపాలు ఇప్పుడు ఆయనను వెంటాడుతూ పలు కేసుల్లో నిందితునిగా ఉన్న విషయం తెలిసిందే. సురేశ్‌ను అరెస్టు చేసిన సందరాళ్లో ఆయన భార్య బేబీలత పోలీసులతో ఘర్షణ పెట్టుకొని, ఆ తరువాత మీడియాతో మాట్లాడిన సందరాలు ఉన్నాయి. దీంతో ఆమె పేరు వెలుగులోకి వచ్చింది. బేబీలత తమ మహిళా లాయర్‌తో ఫోన్‌లో జరిపిన ఆడియో సంభాషణ సోషల్ మీడియాలో మంగళవారం విస్త ృతంగా హల్‌చల్ చేసింది.

## ఎవరీ వైభవ్ తనేజా... సత్య నాదెళ్ల, సుందర్ పిచాయ్ కంటే అధిక వేతనం!

**టెస్లా సీఎఫ్ఓ వైభవ్ తనేజాకు 2024లో 139 మిలియన్ డాలర్ల భారీ వేతనం**

**సత్య నాదెళ్ల, సుందర్ పిచాయ్ జీతాలను మించిన తనేజా ప్యాకేజీ**

**టెస్లా అమ్మకాలు తగ్గుతున్నా తనేజా జీతంపై చర్చ**

**ఎలాన్ మస్క్ జీతం తీసుకోకపోయినా, సీఎఫ్ఓకు భారీగా చెల్లింపులు**

**భారత మార్కెట్లోకి టెస్లా ప్రవేశంలో వైభవ్ తనేజా కీలక పాత్ర**

**ప్రమోషన్ తర్వాత స్టాక్ ఆప్షన్లతో పెరిగిన తనేజా వేతనం**

ప్రముఖ ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లాలో భారత సంతతికి చెందిన ఉన్నతోద్యోగి వైభవ్ తనేజా వార్షిక వేతనం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. 2023లో టెస్లా చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్ఓ)గా బాధ్యతలు చేపట్టిన ఆయన, 2024 సంవత్సరానికి గాను ఏకంగా 139 మిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో సుమారు రూ. 1,150 కోట్లకు పైగా) భారీ వేతనం అందుకున్నారని 'ది టెలిగ్రాఫ్' పత్రిక తన కథనంలో వెల్లడించింది. ఈ వేతనం టెక్ దిగ్గజాలైన మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల, ఆల్ఫాబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ వార్షిక జీతాల కంటే చాలా ఎక్కువ కావడం గమనార్హం.

**రికార్డు స్థాయిలో వేతనం** వైభవ్ తనేజా ప్రాథమిక వేతనం 400,000 డాలర్లు అయినప్పటికీ, సీఎఫ్ఓగా పదోన్నతి పొందిన తర్వాత ఆయనకు లభించిన స్టాక్ ఆప్షన్లు, ఈక్విటీ అవార్డుల కారణంగా ఆయన మొత్తం వేతనం ఈ స్థాయికి చేరింది. గత కొన్నేళ్లుగా ఒక ఫైనాన్స్ చీఫ్‌కి ఇదే అత్యధిక వేతనమని 'ది టెలిగ్రాఫ్' నివేదిక పేర్కొంది. అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (%ూజుజ%) ఫైలింగ్స్ ప్రకారం, మైక్రోసాఫ్ట్ చైర్మన్, సీఈఓ సత్య నాదెళ్ల 2024లో 79.106 మిలియన్ డాలర్ల వేతనం అందుకోగా, ఆల్ఫాబెట్ 2025 ప్రాక్సీ స్టేట్‌మెంట్ ప్రకారం సుందర్ పిచాయ్ 10.73 మిలియన్ డాలర్ల వేతనం స్వీకరించారు. వీరిద్దరితో పోలిస్తే తనేజా వేతనం చాలా రెట్లు అధికంగా ఉంది.

**టెస్లా పరిస్థితి, మస్క్ జీతంపై చర్చ** టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ చర్యలపై విమర్శలు వెల్లువెత్తిన నేపథ్యంలో, కంపెనీ అమ్మకాల్లో కొంత క్షీణత కనిపించింది. 2012 తర్వాత టెస్లా వార్షిక అమ్మకాల్లో ఇదే అతిపెద్ద తగ్గుదల కావడం గమనార్హం. ఇలాంటి పరిస్థితుల్లో వైభవ్ తనేజాకు ఇంత భారీ వేతనం అందడంపై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, టెస్లా వ్యవస్థాపకుడు ఎలాన్ మస్క్ మాత్రం కంపెనీ నుంచి ఎలాంటి జీతం తీసుకోవడం లేదు. ఈ నేపథ్యంలో తనేజా వేతనం మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది.

**వైభవ్ తనేజా ప్రస్థానం** ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి బ్యాచిలర్స్ ఆఫ్ కామర్స్ డిగ్రీ పొందిన వైభవ్ తనేజా, చార్టర్డ్ అకౌంటెంట్‌గా శిక్షణ పొందారు. ఆయన జులై 1999 నుంచి మార్చి 2016 వరకు ప్రైస్‌వాటర్‌హౌస్‌కూపర్స్ (%ూఃజ%) సంస్థలో భారతదేశం మరియు అమెరికాలో పనిచేశారు. మార్చి 2016 నుంచి, అమెరికాకు చెందిన సోలార్ ప్యానెల్ డెవలపర్ 'సోలార్‌సిటీ కార్పొరేషన్'లో వివిధ ఆర్థిక, అకౌంటింగ్ హోదాల్లో సేవలందించారు. 2016లో టెస్లా సోలార్‌సిటీని కొనుగోలు చేసింది. 2017లో టెస్లాలో కార్పొరేట్ కంట్రోలర్‌గా చేరిన తనేజా, అనతికాలంలోనే చీఫ్ అకౌంటింగ్ ఆఫీసర్‌గా ఎదిగారు. మార్చి 2019 నుంచి 2023 వరకు ఆ పదవిలో కొనసాగి, ఆ తర్వాత చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్‌గా నియమితులయ్యారు. గత రెండేళ్లుగా ఆయన ఈ పదవిలో కొనసాగుతున్నారు. అంతేకాకుండా, భారత మార్కెట్లోకి టెస్లా ప్రవేశానికి సంబంధించిన వ్యవహారాల్లోనూ తనేజా కీలక పాత్ర పోషిస్తున్నారు. జనవరి 2021లో టెస్లా భారతీయ విభాగం 'టెస్లా ఇండియా మోటార్స్ అండ్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్'కు డైరెక్టర్‌గా కూడా ఆయన నియమితులయ్యారు.




# ఒకప్పుడు కళ్ళకి నీళ్లు వచ్చేవి.

### -నేను చేస్తున్న ఎన్నో ప్రయత్నాలు వృధా అవుతున్నప్పుడ

**మంత్రాలయం మే20 పల్లె వెలుగు (ప్రతినిధి)** ఈభూమి బరువు అంతా కూడా నా బుజాల మీదే పడుతున్నది అన్న భావన కలిగింది.రోజు భగవంతుడిని వేడుకునే వాడిని నాకు అది కావాలి లేదా ఇది కావాలి అంటూ. ఏదో చిన్న ఆశ. ఎక్కడో దేవుడు వచ్చి సహాయ పడతాడు అని కొన్ని సార్లు పని అయ్యేది, మరి కొన్ని సార్లు అయ్యేది కాదు. ప్రతి సారి దేవుడి గుడికి వెళ్లి ఒక 40 రోజుల మండలం చేసి పని అయిపోతుంది అని అనుకునేవాడిని. అవ్వకపోతే చాలా బాధ పడేవాడిని మనము కష్టపడ్డ ప్రతి సారి ఫలితం ఉంటుంది అని పెద్దవాళ్ళు చెప్పారు, అందరి జీవితాల్లో పెద్దగా శ్రమ పడకుండానే ఫలితాలు వస్తున్నాయి కానీ మన జీవితం లో మటుకు ఈ ఫలితాలు ఎందుకు తారుమారు అవుతున్నాయి బాగా అనిపిస్తూ ఉండేది. కానీ జీవితం లో ముందుకు సాగే కొద్దీ నాకు అర్థం అయింది ఏంటి అంటే మనం శ్రమించడము మాత్రమే ముఖ్యం కాదు అని ఏదిశగా మనం ప్రయాణిస్తున్నాము ? ఏ దిశగా అటువైపు సాగుతున్నాము అనేది అన్నింటి కంటే కూడా ముఖ్యం. ఉదాహరణకు మనము క్రికెట్ ఆడుతున్నాం బాట్స్మన్ బంతిని మన వైపు కొట్టాడు, అతడిని రన్ అవుట్ చేయాలి అంటే మనము బంతి విసరాల్సింది వికెట్స్ వైపు. అంతే తప్పించి మన దిశ మార్చుకొని ఆ బంతిని జనాల వైపు విసిరితే అది ఎప్పటికి వికెట్స్ దెగ్గరికి చేరదు. ఎక్కువ మంది చేసే పొరపాటు ఏంటి అంటే ఒకటి శ్రమ పడకుండా ఫలితం ఆశిస్తారు, లేదా రెండు వాళ్ళు ఎన్నుకున్న పద్ధతి ఒకటి రెండు సార్లు ఫలితం ఇవ్వకపోతే అవుట్ అఫ్ ది బాక్స్ ఆలోచించరు తిరిగి మరలు అదే పద్ధతి లో సక్సెస్ ఆశిస్తారు. అందుకే చాలా మంది వారు అనుకున్నట్టు జీవితం ఉండదు. సక్సెస్ అనేది రావడానికి మన పరిశ్రమ తో పాటు ఆ దిశగా వస్తున్నా అవకాశం కూడా మనకి ఎదురు పడాలి లేదా మనకి ఆ అవకాశం అందుబాటులో ఉండాలి. దానికి కొందరి సహాయంతో మనము దాని దగ్గరకు చేరాలి. ఈమూడు కలిస్తేనే సక్సెస్ వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది. మనము అనుకున్నట్టు 95 శాతం జీవితం ఉండదు, అట్లా ఉంటె బాగుండు అని అనుకునే బ్యాచ్ ఈ ప్రపంచంలో ఎక్కువ ఉంటుంది. ఎప్పుడూ కూడా సిట్యుయేషన్స్ బట్టి మన నిర?యాణాలు తీసుకుంటూ జీవితాన్ని అల్లుకుపోతూ ఉండాలి. అంతే తప్పించి వాడి లాగ మనం లేమే అని బాధ పడుతూ కూర్చుంటే పనులు అవ్వవు. ఇంకో విషయం ఆధ్యాత్మికంగా మాట్లాడాలి అంటే చాలా మంది చేసే పొరపాటు ఏంటి అంటే దేవుడు చుట్టూరు తిరిగి తెగ కోరికలు కోరతారు అది చెయి ఇది చెయి అని పొరపాటున దేవుడు విని చేస్తే అదేదో తమ భక్తికి మెచ్చి వరాలు ఇచ్చాడనూకుంటారు. అందులో ఏమాత్రం నిజం లేదు గురు. చరిత్ర లో ఒక కథ ఉంది అందులో న ృసింహ సరస్వతి ఒక బీద బ్రాహ్మణుడు చనిపోతే అతన్ని బ్రతికిస్తాడు. పక్కనే ఉన్న ఒకరు ఆయన్ని అడుగుతారు స్వామి మీరు బ్రహ్మ రాతను మార్చి ఇది ఎట్లా చేసారు అని న ృసింహ సరస్వతి అంటారు. నేను బ్రహ్మ రాత మార్చలేదు . కేవలం తరువాత జన్మ నుంచి అతని ఆయుష్షు 30 ఏళ్ళు తీసి ఈ జన్మకు ధారా పోసాను అంతే అని చెప్తాడు . మనలో చాలా మంది విషయం లో కూడా పనులు అవుతున్నాయి అంటే భగవంతుడు మనం ఈ జన్మకు తెచ్చుకున్న భాగ్యం నుంచి కొంత తీసి మనకు ఈ సమయంలో ఇస్తున్నాడు తప్పించి కొత్తగా మనకు ఫేవర్ ఏమి చేయడం లేదు. సరిగ్గా సమయం వచ్చినప్పుడు మన భాగ్యం లో ఎక్కువ పుణ్యం లేకపోతె అంత కంటే పెద్ద సమస్యను ఎదురుకునే అవకాశం మనకు ఉండదు. ఇది తెలిసిన తరువాత నా జీవితం నేను అనుకున్నట్టు లేదు అంటే బహుశ ఇంకా వేరే దిశగా బాగుంటుందేమో అని అనుకోని నా జీవితం కచ్చితంగా ఇట్లాగే ఉండాలి అని అనుకోవడం మానేసాను. వచ్చిన సమస్యలను ఎదురుకుంటూ, పరిష్కారించు కుంటూ వెళ్తున్నాను.నాకు ఏది మంచిది అయితే అది చేయమని అడుగుతున్నాను.

# శ్రీకృష్ణుడు ఆదుకుంటానని ద్రౌపతికి మాట ఇస్తాడు.



**మంత్రాలయం మే20 పల్లె వెలుగు (ప్రతినిధి)** శ్రీక ృష?డు ఆపత్సమయంలో ఆదుకుంటానని ద్రౌపతికి మాట ఇస్తాడు. అలా వస్త్రాపహరణ సమయంలో ద్రౌపదికి అండగా నిలుస్తాడు. అరణ్యవాసంలో సమయం కాని సమయంలో దూర్వాస మహాముని శిష్య సమేతంగా సందర్శించినప్పుడు క ృష?డు ఆదుకుంటాడు. ఇంతటి అనుబంధం గల క ృష?డు రాయబారానికి వెళ్లేముందు ద్రౌపది అభిప్రాయం కోరగా ఆమె ఆక్రోశంతో సుయోధనుని మీద ప్రేమాతిశయంతో ధర్మరాజు ఇన్ని అవమానాలు సహించి ఊరుకున్నాడేమో గానీ, రావలసిన రాజ్యభాగం తీసుకోకపోతే పాండవులు అంతటి పిరికివాళ్లు, అసమర్థులు, అవివేకులు లేరని లోకులు నిందించరా? పాండవుల ముందు కౌరవులెంత? నాకు తోచింది చెప్పాను. మీకు తోచింది చేయండి' అని చెప్తుంది. ఈ సందరరేలో వివేకవంతురాలి గానూ, క్షేత్రధర్మాన్ని చాటిన ధీరవనితగానూ ద్రౌపది దర్శన మిస్తుంది.మహాభారతంలో ప్రధానపాత్ర ద్రౌపది. సహన శీలత, వాక్చాతుర్యం, ఆత్మవిశ్వాసం, నిజాయితీ, అన్యాయాన్ని ఎదిరించగలిగే శక్తి, తప్పులను ఎత్తి చూపడంలో కచ్చితత్వం, ధీరత్వం వంటి శుభలక్షణ సంపన్నురాలు ద్రౌపది. నేటి సమాజంలో ప్రతి చిన్న సమస్యకు కుంగిపోతూ జీవితాలను అంతం చేసుకుంటున్న మహిళలు ద్రౌపది చరిత్రను తెలుసుకుంటే సమస్య పరిష్కార శక్తిగా ఎదగడంతో పాటు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించుకొని సాధికారతను సాధించవచ్చు. ఆదిశగా మహిళలు అడుగులు వేస్తే ఎలాంటి ఇబ్బందులు, ఇక్కట్లు ఉండవని చెప్పవచ్చు.

# ఫలిస్తున్న మోదీ ప్రభుత్వ ప్రయత్నాలు.

### -ప్రపంచంలో 4వ అతిపెద్ద దేశంగా భారతదేశం



**మంత్రాలయం మే20 పల్లె వెలుగు (ప్రతినిధి)** ఇప్పుడు సముద్ర ఉత్పత్తుల ఎగుమతిదారులలో నాల్గవ అతిపెద్ద దేశంగా భారతదేశం అవతరించింది. 2025 ఆర్థిక సంవత్సరంలో 130 దేశాలు భారతీయ సముద్ర ఉత్పత్తులను దిగుమతి చేసుకున్నాయి. 2014-15లో 105 దేశాలు ఉన్నాయి. 2024-25లో భారతదేశం 16.85 లక్షల మెట్రిక్ టన్నుల సముద్ర ఉత్పత్తులను ఎగుమతి చేయగా, 2014-15లో ఇది 10.51 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉంది. భారత ప్రభుత్వం అనేక రంగాలపై ఏకకాలంలో పనిచేస్తోంది. దేశ ఆర్థిక వ్యవస్థను పెంచడానికి తయారీ రంగానికి ప్రాధాన్యత ఉన్న చోట ప్రోత్సహిస్తోంది. మరోవైపు, ఎగుమతులను పెంచడంపై ప్రభుత్వం వేగంగా క ృషి చేస్తోంది. అటువంటి పరిస్థితిలో, ప్రభుత్వం పడిన కష్టానికి ఇప్పుడు ఫలితం దక్కుతున్నట్లు కనిపిస్తోంది. ఇప్పుడు, ఎగుమతులకు సంబంధించి భారతదేశానికి వచ్చిన వార్తలను బట్టి, ప్రపంచ స్థాయిలో భారతదేశం తన బలాన్ని అమాంతం పెంచుకుంటోంది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, భారతదేశం ఇప్పుడు సముద్ర ఉత్పత్తుల ఎగుమతి పరంగా ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద దేశంగా అవతరించింది. భారతదేశం ఇప్పుడు సముద్ర ఉత్పత్తుల ఎగుమతి దారులలో నాల్గవఅతిపెద్దదిగా అవతరించింది. 2014-15లో 105 దేశాలు భారతీయ సముద్ర ఉత్పత్తులను దిగుమతి చేసుకోగా, 2025 ఆర్థిక సంవత్సరంలో 130 దేశాలు పెరిగాయని వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వశాఖ తెలిపింది. 2024-25లో భారతదేశం 16.85 లక్షల మెట్రిక్ టన్నుల సముద్ర ఉత్పత్తులను ఎగుమతి చేయగా, 2014-15లో ఇది 10.51 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉంది. ఆక్వాకల్చర్ పద్ధతుల్లో పురోగతి, మెరుగైన కోల్డ్ చైన్ మౌలిక సదుపాయాలు, అంతర్జాతీయ నాణ్యత నిబంధనలకు కట్టుబడి ఉంది. దీంతో దేశ సముద్ర ఎగుమతులు 2015 ఆర్థిక సంవత్సరంలో 5.4 బిలియన్ల నుండి 2024-25 నాటికి 7.2 బిలియన్లకు పెరుగుతాయని భావిస్తున్నారు. ఈ విస్తరణ భారతీయ సముద్ర ఉత్పత్తులకు పెరుగుతున్న ప్రపంచవ్యాప్తంగాడిమాండ్‌ను, అధిక విలువ కలిగిన మార్కెట్లలోకి ప్రవేశించడానికి ఎగుమతి దారులు చేస్తున్న ప్రయత్నాలు సతాలీతాలను ఇస్తున్నాయని ఒక అధికారి తెలిపారు. ఎగుమతి గమ్యస్థానాలు ఈవైవిధ్యీకరణ మార్కెట్ నష్టాలను తగ్గిస్తుంది. దీరెకాలిక వ ృద్ధికిఅవకాశాలను తెరుస్తుందని ఆయన అన్నారు. సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్లో భారతదేశం ర్యాంకింగ్ 2014-15లో ఎనిమిదవ స్థానం నుండి నాలుగు స్థానాలు మెరుగుపడింది. ఇది ప్రపంచ మార్కెట్‌లో దాని పెరుగుతున్న పోటీతత్వాన్ని, విశ్వసనీయతను సూచిస్తుంది. గత దశాబ్దంలో భారతదేశ సముద్ర ఎగుమతులు పరిమాణం, విలువ పరంగా బలమైన వ ృద్ధిని కనబరిచాయని, ప్రపంచ సముద్ర ఆహార వాణిజ్యంలో దేశాన్ని ప్రధాన పాత్రధారిగా నిలబెట్టాయని అధికారి తెలిపారు. ఈకాలంలో 3.15 శాతం సమ్మేళన వార్షిక వ ృద్ధి రేటుతో, భారతదేశం ప్రపంచ సగటు వ ృద్ధి రేటు 2.7 శాతం కంటే ముందుంది, అంతర్జాతీయ మత్స్య రంగంలో దాని వ ృద్ధి స్థానాన్ని మరింత బలోపేతం చేసింది.

# మాండవ్య జ్ఞానవంతుడైన రుషి

**మంత్రాలయం మే20 పల్లె వెలుగు (ప్రతినిధి)** ఒకప్పుడు, మాండవ్య అనే జ్ఞానవంతుడైన ఎఱీఱీషి ఉండేవాడు, అతను తన మనోబలానికి మరియు జ్ఞానానికి ప్రసిద్ధి చెందాడు. అతను నగర శివార్లలోని ప్రశాంతమైన ఆశ్రమంలో నివసించాడు, తన రోజులను లోతైన ధ్యానంలో మరియు సత్య మార్గాన్ని అనుసరిస్తూ గడిపాడు. ఒకరోజు, అతను తన సామాన్యమైన గుడిసె వెలుపల ఒక చెట్టు కింద నిశ్శబ్దంగా ధ్యానం చేసు కుంటుండగా, దొంగల గుంపు అతని ఆశ్రమంలో ఆశ్రయం పొందాడు, రాజు అధికారులు కూడా వారి బాటలో వెంబడించారు. వారు తమ దొంగతనమైన వస్తువులను ఒక మూలలో దాచిపెట్టి, కనిపించకుండా దాక్కున్నారు. రాజు సైనికులు దొంగల మార్గాలను అనుసరించి త్వరలోనే ఆశ్రమానికి చేరుకున్నారు. సైనికుల సేనాధిపతి, ఆజ్ఞాపించే స్వరంతో, దొంగలను చూశారా మరియు వారు ఎక్కడికి వెళ్లారని మాండవ్యుడిని అడిగాడు. మౌనవ్రతం లేదా మౌనవ్రతం అనే గొప్ప ప్రతిజ్ఞ జరిగింది. తన యోగాలో మునిగి పోయిన ఎఱీఱీషి మౌనంగా ఉండి స్పందించలేదు. సేనాధిపతి, అహంకారంతో తన ప్రశ్నను పునరావ ృతం చేశాడు, కానీ మాండవ్యకు ఏమి జరుగుతుందో తెలియదు. ఈలోగా, కొంతమంది పరిచారకులు ఆశ్రమంలోకి ప్రవేశించి దొంగిలించబడిన వస్తువులను కనుగొన్నారు. వారు వెంటనే తమ అన్వేషణలను తమ సేనాధిపతికి నివేదించారు. వారు కలిసి, ఆశ్రమాన్ని శోధించారు మరియు దొంగిలించబడిన వస్తువులను మరియు దొంగలు దాక్కున్నట్లు కనుగొన్నారు. అప్పుడు సేనాధిపతి ఒక నిర?యానికి వచ్చాడు. నిశ్శబ్ద ఎఱీఱీషి ఈ దోపిడీ వెనుక ప్రధాన సూత్రధారి అయి ఉండాలి. ఆపై, వాస్తవాలను ధ ృవీకరించ కుండా, కోపంగా ఉన్న రాజు నేరస్థుడిని ఈటెకు గుచ్చమని ఆదేశించాడు. సేనాధిపతి, రాజు ఆదేశాన్ని అమలు చేస్తూ,మాండవ్యుడిని గుచ్చివేసి, దొంగిలించబడిన వస్తువులను అప్పగించాడు. అదుతేంగా, అతని లోతైన యోగ సాధన కారణంగా, ఎఱీఱీషి గుచ్చబడిన అప్పుడు కూడా సజీవంగా ఉన్నాడు. అడవి నుండి వచ్చిన ఇతర ఎఱీఱీషులు ఈసంఘటన గురించి విని, ఏమి జరిగిందో తెలుసుకోవాలనే ఆసక్తితో పక్షుల రూపంలో మాండవ్య వద్దకు వచ్చారు. అతని సంకల్పం గురించి అడిగి నప్పుడు, మాండవ్య ప్రశాంతంగా సమాధానం ఇచ్చాడు, తెలియకుండానే అన్యాయమైన శిక్షను అమలు చేసిన రాజు సేవకులపై తప్ప మరెవరిపైనా నిందలు వేయలేదు. తన మనుగడలో ఉన్న మునిని చూసి ఆశ్చర్య పోయి, భయపడి, రాజు తన హాజరుతో అడవికి పరుగెత్తాడు, మాండవ్యను నిరాశ నుండి విముక్తి చేయమని ఆజ్ఞాపించాడు. తరువాత అతను తన ఉద్దేశపూర్వక అపరాధానికి క్షమాపణ కోరుతూ,వినయంగా ముని ముందు సాష్టాంగ నమస్కారం చేశాడు. రాజుపై కోపం పెట్టుకోని మాండవ్యుడు, నేరుగా ధర్మరాజు లేదా న్యాయానికి అధిపతి అయిన యముడి వద్దకు వెళ్లి, అతని శిక్ష వెనుక గల కారణాన్ని ప్రశ్నించాడు. ఐదు సంవత్సరాల పిల్లవాడిగా ఉన్నప్పుడు ఆ ముని సీతాకోకచిలుకల రెక్కలపై ముళ్ళు గుచ్చుకునే క్రీడలో మునిగిపోయాడని, చిన్నా పెద్దా అన్ని చర్యలకు పరిణామాలు ఉంటాయని యమ వినయంతో వివరించాడు. ఈ ద్యోతకం చూసి ఆశ్చర్యపోయిన మాండవ్యుడు, దీనికి శిక్ష నేరం కంటే చాలా గొప్పదిగా అనిపిస్తుందని చెప్పాడు. నేను అజ్ఞానిగా ఉన్నప్పుడు చేసిన పనులకు నువ్వు నన్ను ఎలా ఇలా చేస్తావు?మాండవ్య మహర్షి యమునిపై ఒక శాపం విధించాడు, అతను ప్రపంచంలో శూద్రుడిగా (సమాజంలోని అత్యల్ప వర్గాలు) జన్మిస్తాడని శాపం విధించాడు. తరువాత 12 సంవత్సరాల వయస్సు వరకు పిల్లలు చేసే ఏపనికి శిక్ష పడదని తీర్పు ఇచ్చాడు. ఈశాపం ఫలితంగా,యముడు ధర్మం మరియు జ్ఞానం యొక్క అసమానమైన జ్ఞానానికి ప్రసిద్ధి చెందిన విదురుడిగా అవతరించాడు. యముడు ఒక పనిమనిషి గరరేలో విదురుడిగా జన్మించాడు, అతనికి పరిపాలించే హక్కు లేదు, మరియు తన సోదరుడు ధ ృతరాష్ట్రుడికి రెండవ ఫిడేలు వాయిస్తూ చాలా కాలం జీవించాల్సి వచ్చింది.



# నాలుగు లేబర్ కోడ్ల ను రద్దు చెయ్యాలని కార్మిక సంఘాలు నిరసన







### -ప్రభుత్వ సంస్థలలో ప్రవేట్ రంగాన్ని అడ్డుకుంటాం

### -ప్రభుత్వాన్ని హెచ్చరించిన కార్మిక సంఘాలు

**నంద్యాల ప్రతినిధి. మే 20 . పల్లె వెలుగు** పెట్టుబడి దారులకు కార్పొరేట్ సంస్థలకు కార్మికులను ఉద్యోగులను నయా బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కార్మిక సంఘాలు గాంధీ చౌక్ నందు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీఐటీయూ పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, పట్టణ కార్యదర్శి కే మహమ్మద్ గౌస్, జిల్లా ఉపాధ్యక్షులు తోట. మద్దులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పి వెంకట లింగం, జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పి మురళీధర్, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను ఎన్నో ఏళ్లుగా సాధించుకున్న హక్కులను నిర్వీర్యం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక హక్కులను నాలుగు కోడ్లుగా విభజించి పరిపాలన చేయాలని ఆలోచన చేయుచున్నది.ఈ కోడ్లు అమలు అయితే దేశవ్యాప్తంగా విద్యుత్, రవాణా,బ్యాంకులో,ఇన్సూరెన్స్ స్టీల్ప్లాంట్ లో పది సంవత్సరాల నుండి అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కాకుండా విశాఖ స్టీల్ ప్రైవేటు పరం కాకుండా కార్మికులు అడ్డుకుంటున్నారు.ప్రైవేటీకరణ వలన కార్మికులపై, ప్రజలపై మరింత భారం పడుతుంది. ప్రభుత్వ సంస్థలు ప్రైవేట్ కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి పోతే ఆర్థిక సమానతలు మరింత పెరుగుతాయి. ప్రభుత్వం రంగాన్ని కాపాడుకొనిందుకే కార్మికులు సమ్మె చేస్తున్నారు. 15వ కార్మిక మహాసభ సిఫారసులు 1992 సుప్రీంకోర్టు తీర్పును పరిగణములోనికి తీసుకొని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి. భారత కార్మిక మహాసభల సిఫారసు అనుకూలంగా స్కీం వర్కర్లను వర్కర్లుగా గుర్తించి, కనీసం వేతనాలను, సామాజిక భద్రత అమలు చేయాలి.రాష్ట్రంలో దేశంలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు తీవ్రంగా ఉన్నాయి.చట్టం ప్రకారము పర్మినెంట్ కార్మికులు చేసి వారికి పర్మినెంట్ కార్మిక వేతనాలు,అలవెన్సులు,బెనిఫిట్. లు ఇవ్వాలి,సుప్రీంకోర్టు కూడా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పు చెప్పింది.కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.బిల్డింగ్ ,బీడీ, ఆటో. కార్మిక సంక్షేమ పథకాలను మరియు లేబర్ వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించాలి. రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళించిన బిల్డింగ్ కార్మికుల సంక్షేమ నిధిని తిరిగి జమ చేయాలి. ముఠా రవాణా కార్మికులకు కొత్తగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి. ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునర్దించాలి. ఈపిఎస్ కనీస పెన్షన్ 9000 పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో %ఎఱబ% నాయకులు సుబ్బారావు, గోపాల్,జైలాన్, హుస్సేన్, వెంకట్రావు, అన్వర్ మగుబుల్ బాషా, నారాయణ, మద్దిలేటి,మహిళ నాయకురాలు సుబ్బమ్మ, పకీరమ్మ, లక్ష్మీదేవి, అమ్మ కాశమ్మ, నాయకులు రంజిత్, ప్రతాప్, శివరాముడు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# వీర హనుమాన్ శోభాయాత్ర విజయవంతం చేయండి

### -విశ్వ హిందూ పరిషత్



**నంద్యాల ప్రతినిధి. మే 20. పల్లె వెలుగు** ):గత 8 సంవత్సరాలు గా హనుమాన్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని విశ్వ హిందూ పరిషత్ , బజరంగ్ దళ్ - నంద్యాల వారి ఆధ్వర్యంలో జరిగే వీర హనుమాన్ శోభాయాత్ర ను విజయవంతం చేయాలని నగర అధ్యక్షులు వెంకట సుబ్బయ్య పిలుపునిచ్చారు.ఈ సందరరేగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ హనుమంతుని తలచిన వెంటనే సకల భయాలు తొలగించి విజయం చేకూరుస్తాడని అటువంటి అంజనీ పుత్రుని జన్మదినం సందరరేగా ప్రతి ఏటా జరిగే శోభాయాత్ర ఈ సంవత్సరం అత్యంత వైభవోపేతంగా జరుపబోతున్నామని తెలిపారు.శోభాయాత్ర సహ ప్రముఖ్ యర్రగుంట్ల రాం ప్రసాద్ మాట్లాడుతూ 22 వ తేదీ గురువారం సాయంత్రం 4 గంటలకు శోభాయాత్ర టెక్కె మార్కెట్ యార్డ్ నుండి ప్రారంభమై ఆద్యంతం కోలాట , చెక్క భజనలతో , హనుమ వేషధారణలతో మరియు దైవ భక్తి పాటలతో హనుమంతుని విగ్రహ ఊరేగింపుతో సాగుతుందని తెలిపారు.బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ పోలేపల్లి సందీప్ మాట్లాడుతూ హైందవ శంఖారావం హిందూ సమాజంలో నింపిన సూర్తేకి కొనసాగింపుగా అత్యంత భారీ సంఖ్యలో హనుమ భక్తులు పాల్గొనే ఈ శోభాయాత్ర లో నంద్యాల నగర వాసులు కుటుంబ సమేతంగా పాల్గొని హనుమంతుని క ృపకు పాత్రులు కాగలరని అన్నారు. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు కాల్వ శేష సాయి , కమ్మయ్య , మోహన్ కిరణ్ , చింతలపల్లె వాసు , హిమ శేఖర్ , వెంకట సుబ్బారెడ్డి తదితర కార్యకర్తలు పాగొన్నారు.



# సమగ్ర శిక్ష సపోర్ట్ మద్రసల్లో విద్యా వాలీంటిర్ల నియామకం కొరకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

### -ఆంధ్ర ప్రదేశ్ ఉర్దూ టిచర్స్ అసోసియేషన్

**నంద్యాల ప్రతినిధి. మే 20 . పల్లె వెలుగు):** స్థానిక ముల్లాన్ పేట మున్సిపల్ బాలికల ఉర్దూ పాఠశాల లో సమగ్ర శిక్ష సపోర్ట్ అరబిక్ పాఠశాలల అసోసియేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షులు ఎండి. ఖరీఫ్ అధ్యక్షతన అరబిక్ పాఠశాలల నిర్వాహకుల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులు గా ఆంధ్ర ప్రదేశ్ ఉర్దూ టిచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ సి. అబ్దుల్ అజీజ్, నంద్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, షమీంబాను, అంజద్ షరీఫ్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్, అంజద్ షరీఫ్ మాట్లాడుతూ అరబిక్ పాఠశాలల లో విద్యా అభ్యస్తూన్న విద్యార్థుల భవిష్యత్తు కోసం తెలుగు దేశం పార్టీ హయం లో ఫార్మల్ ఎడ్యుకేషన్ బోధన కొరకు విద్య వాలీంటిర్ల నియామకం చేపట్టారు.ప్రతి విద్యా వాలీంటిర్ కు 10 వేల జీతం ఉన్నది.. కానీ గత 6 సంవత్సరాల నుండి గత ప్రభుత్వం విద్యవాలీంటీర్ల నియామకం చేపట్టడం జరగలేదు.అప్పటి నుండి ఇప్పటి వరకు అరబిక్ పాఠశాలల కు మధ్యాహ్న భోజనం, మూడు జతల యూనిఫాం, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తూ ఫార్మల్ విద్యా బోధించటకు విద్య వాలీంటిర్ల నియామకం చేయకపోవడం శోచనీయం.2025/2026 విద్య సంవత్సరానికి సమగ్ర శిక్ష రికగ్నైజెడ్ అరబిక్ పాఠశాలల కు మధ్యాహ్న భోజనం, యూనిఫాం, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయుటకు సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ 19 మే, ఆదేశాలు జారీ చేశారు.. పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసి విద్యా వాలీంటిర్ల నియామకం చేయుటకు ఎటువంటి చర్యలు తీసుకుపోతే ఫార్మల్ విద్య బోధన ప్రేష'ధాకం కా మారింది... కావున ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అరబిక్ పాఠశాలల లొ విద్య వాలీంటిర్ల నియామకం కొరకు ఆంధ్ర ప్రదేశ్ ఉర్దూ టిచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అరబిక్ పాఠశాలల నిర్వహకుల



తరుపున మైనారిటీ సంక్షేమం కొరకు, ఉర్దూ భాష అభివృద్ధి కి, ఉర్దూ విద్యార్థులకు గుణాత్మకం విద్యా అందించటకు కృషి చేస్తున్న రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్. ఎమ్. డీ, ఫారూఖ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర నాయకులు, ఎన్. ఎండి. ఇబ్రహీం, మద్రస అసోసియేషన్ నాయకురాలు, పర్వీన్ బాజి, జబిన్ బాజి,పాల్గొన్నారు.

# కార్మికులకు నష్టదాయకమైన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

### -కార్మిక చట్టాలను పరిరక్షించాలి
### ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి

**బేతంచెర్ల. మే 20 . పల్లె వెలుగు ):** పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు కార్మికులను నయా బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కార్మిక చట్టాలను పరిరక్షించాలని ప్రభుత్వ సంస్థల ప్రైవేటీ కరణ ఆపాలని సిఐటియు పట్టణ కార్యదర్శి టి.శివరాం,మండల కార్యదర్శి ఎ.వి.భాస్కర్ రెడ్డి,రైతు సంఘం మండల అధ్యక్షులు బి.నాగమద్దయ్య సిఐటియు ప్యాపిలి మండల కార్యదర్శి ఎస్.ఎ.చిన్న రెహమాన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక బేతంచెర్ల సర్కిల్ నందు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ

సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు బ్రిటిష్ కాలం నుండి పోరాటాల ద్వారా ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ యాజమాన్యాలకు అనుకూలంగా నాలుగు సివిల్ కోడ్ లుగా మార్చుతూ నరేంద్ర మోడీ నాయకత్వం లోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబించడం దుర్మార్గం అన్నారు.బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లాభాల్లో నడుస్తున్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలైన విద్యుత్తు ఎల్ఐసి బిఎస్ఎన్ఎల్ బ్యాంకులు రైల్వేలు విశాఖ ఉక్కు పరిశ్రమల ప్రైవేటీకరణకు పూనుకొని అందులో పని చేసే ఉద్యోగులను కార్మికులను తొలగించే ప్రయత్నం చేస్తున్నదన్నారు.అయితే విశాఖ స్టీలు ప్రైవేటు పరం కాకుండా పది సంవత్సరాలుగా కార్మికులు పోరాటాల ద్వారా కాపాడుకుంటు న్నారన్నారు. మరోవైపు కార్మిక చట్టాలను తుంగలో తొక్కి కనీస వేతనాల చట్టం,సమ్మె చేసే హక్కు,8 గంటల పని విధానం తదితర ముఖ్యమైనటువంటి




చట్టాలను తొలగించే ప్రయత్నం చేయడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు.స్కీం వర్కర్లను వర్కర్లుగా గుర్తించి కనీస వేతనం,సామాజిక భద్రత ఉద్యోగ భద్రత అమలు చేయాలన్నారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనంఇవ్వాలని,కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని,బిల్డింగ్ కార్మికుల వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించి రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించిన సంక్షేమ నిధిని తిరిగి జమ చేయాలని,లారీ ఆటో ముఠా రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఈపీఎఫ్ కనీస పెన్షన్ పది వేలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు. డిమాండ్స్ సాధన కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక వైఖరిని నిరసిస్తూ అఖిల భారత కార్మిక సంఘాలు ఈ రోజు జరప తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జూలై 9 కి వాయిదా వేయడం జరిగిందని కార్మికులు ఉద్యోగులంతా జూలై 9న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆదినారాయణ రెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి,చంద్ర,లక్ష్మన్న,మద్దయ్య,అన్వేష్,నాగేశ్వరరావు,బాలు,బాబు,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి




### స్కీమ్ వర్కర్స్ లో రాజకీయ వేధింపులు తగదుసీఐటియు

**బేతంచెర్ల మే 20 ( పల్లె వెలుగు).** పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు కార్మికులను, ఉద్యోగులను నయా బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కార్మిక సంఘాలు ( సీఐటీయు ) ఆధ్వర్యంలో మంగళవారం నాడు బేతంచెర్ల రైల్వే స్టేషన్ ఆవరణ నుండి పాతబస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడమైనది సిఐటియు పట్టణ నాయకులు రామాంజనేయులు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సిఐటియు నాయకులు ఎల్లయ్య, సంజీవ నాయుడు, వెంకటేశ్వర్లు, మదు శేఖర్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. ఎన్నో ఏళ్లుగా సాధించుకున్న హక్కులను నిర్వీర్యం చేసే దిశగా, కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి పరిపాలన చేయాలని ఆలోచన చేయుచున్నది. దేశవ్యాప్తంగా విద్యుత్, రవాణా, బ్యాంకుల్లో, ఇన్సూరెన్స్ లో 10 సంవత్సరాల నుండి సంస్థలను ప్రైవేటు కాకుండా,విశాఖ స్టీల్ ప్రైవేట్ పరం కాకుండా, కార్మికులు అడ్డుకుంటున్నారన్నారు. ప్రైవేటీకరణ వలన కార్మికులపై, ప్రజలపై మరింత భారం పడుతుందని, ప్రభుత్వ సంస్థలు ప్రైవేటు కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి పోతే ఆర్థిక సమానతలు మరింత పెరుగుతాయన్నారు. ప్రభుత్వం రంగాన్ని కాపాడుకునేందుకు కార్మికులు సమ్మె చేస్తున్నారని తెలిపారు. స్కీమ్ వర్కర్లను వర్కర్ల గుర్తించి, కనీస వేతనాలను, సామాజిక భద్రత అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దేశంలో కాంటాక్ట్ కార్మికుల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, చట్టం ప్రకారం పర్మినెంట్ కార్మికులు చేసి వర్క్ పర్మిట్ కార్మిక వేతనాలు, అలవెన్సులు, బెనిఫిట్ లు ఇవ్వాలని, సుప్రీంకోర్టు కూడా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పు చెప్పిందని వాడు తెలిపారు.బేతంచర్ల మండలంలో స్కీమ్ వర్కర్స్ పై మరియు వివోఏల పై రాజకీయ వేధింపులు ఎక్కువ అయ్యాయని వారు తెలిపారు. ఈ నియోజకవర్గంలో ప్రజా పరిపాలన కాకుండా, వ్యక్తిగత పరిపాలన జరుగుతుందని వీటన్నింటిని కార్మిక ఐక్య పోరాటలతోఎదుర్కొని, కార్మిక హక్కులను సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్, అంగన్వాడి, ఆటో వర్కర్స్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, లారీవర్కర్స్ యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ లో పనిచేస్తున్న కెప్టెన్ ( డ్రైవర్స్) కు కనీస వేతనం ఇవ్వాలి




### -ఉద్యోగ భద్రత కల్పించాలి
### -సీఐటీయూ

**నంద్యాల ప్రతినిధి. మే 20 .పల్లె వెలుగు :** తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ లో పనిచేస్తున్న కెప్టెన్ డ్రైవర్స్ కు కనీస వేతనం ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఈరోజు నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణ నుండి ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్ కార్యాలయంలోని ఏవో రవికుమార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ, నాగరాజు సిఐటియు జిల్లా కార్యదర్శి వి, బాల వెంకట్ తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ యూనియన్ రాష్ట్ర నాయకులు కిషన్ లు మాట్లాడుతూ తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ లో పనిచేస్తున్న డ్రైవర్స్ కు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26,000 ఇవ్వాలని, అలాగే ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, జీతాలు నాలుగు నెలలు 5 నెలలకు ఒకసారి పడుతున్నాయి అలా కాకుండా ఏ నెల నెల చెల్లించాలని, చట్ట ప్రకారం వీక్లీ ఆఫ్ పండగ, మరియు జాతీయ సెలవు దినాలు అమలు చేయాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, నాణ్యమైన సెల్ ఫోన్లు ఇచ్చి 5 జి సిమ్ లు ఇవ్వాలని, పొరపాటున ప్రమాదాలు జరిగితే ఏడు లక్షల ఎక్స్గ్రేషియా ఇన్సూరెన్స్ సౌకర్యం అమలు చేయాలని, యూనియన్ రాష్ట్రవ్యాపిత పిలుపులో భాగంగా



ఈరోజు నంద్యాల పట్టణంలోని ఈ నిరసన కార్యక్రమం జరుగుతుందని కాబట్టి ఈ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ సి ఐ టి యు అనుబంధం యూనియన్ అధ్యక్షులు కాజా, రఫీ ప్రధాన కార్యదర్శి రామోజీ రాజేంద్రప్రసాద్, ట్రెజరర్, సుభాన్ ,వెంకటేశ్వర్లు, చంద్రమౌళి, రసూల్, ఖాదర్ భాష, మనోహర్, ఖలీఫ్తుల్లా, రత్నాకర్, సంపత్, సురేష్ తోపాటు జిల్లావ్యాప్తంగా ఉన్న తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ లో పనిచేసే కార్మికులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు పంట సాగు హక్కు పత్రాలపై అవగాహన కార్యక్రమం

**చాగలమర్రి. మే 20 . (పల్లె వెలుగు ):** చాగలమర్రి మండలంలోని కదిరిపురం, కొలుములపేట మరియు మద్దూరు గ్రామాలలో స్థానిక మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజి ఆధ్వర్యంలో కౌలు రైతులకు పంట సాగు హక్కు పత్రాలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎ.ఒ కౌలు కార్డుల యొక్క ఆవశ్యకత మరియు వాటిని పొందడం వలన ప్రభుత్వం నుండి లభించే పథకాల గురించి వివరించారు. కౌలు కార్డుల పొందిన రైతులు సాగు చేస్తున్న పంటలకు ఏవైన ప్రకృతి వైపరిత్యాలు జరిగినప్పుడు పంట నష్ట పరిహారం, పంటల భీమా, బ్యాంకు ద్వార ఎళీళీణ సదుపాయం కూడా పొందవచ్చును.అదే విధంగా భూమి లేని కౌలుదారులకు అన్నదతా సుఖిభవా-పి.ఎం.కిసాన్ పథకం కూడా పొందే అవకాశం ఉన్నది అని తెలిపారు. కౌలు కార్డుల కొరకు కౌలు రైతు ఆధార్, భూ యజమాని ఆధార్, పొలం పాస్ పుస్తకం తీసుకుని వి.ఆర్.ఒ ద్వార దరఖాస్తు చేసుకొని పొందవచ్చును. కౌలు కార్డు కాల వ్యవధి 11 నెలలు మాత్రమే కనుక భూ యజమానులకు ఎటువంటి సందేహాలు, అపోహాలు అవసరం లేదని తెలియపరుస్తున్నము. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.



# పత్రిక , మీడియా , సోషల్ మీడియా కన్వీనర్ గా మంత్రి ఫరూక్



**నంద్యాల ప్రతినిధి. మే 20 . పల్లె వెలుగు ):** కడప లో జరుగు మహానాడు 2025 కమిటీలను టీడీపీ పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మహానాడు కమిటీలను ప్రకటించడం జరిగింది అందులో పత్రిక , మీడియా , సోషల్ మీడియా కమిటీ కన్వీనర్ గా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని ప్రకటించడం జరిగింది.

# మార్కెటింగ్ చైర్మన్ ఆరికట్ల జనార్ధన్ నాయుడుకి సన్మానాల వెల్లువ





**మర్రిపాడు మే 20 పల్లె వెలుగు :** ఆత్మకూరు మార్కెటింగ్ చైర్మన్ గా నూతనంగా నామినేటెడ్ పదవిని కైవసం చేసుకున్న ఆరికట్ల జనార్దన్ నాయుడుకి తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు సన్మానాల అభినందనలతో తమ అభిమాన నాయకుడికి అభినందనలు వెల్లువెత్తించారు. ఆత్మకూరు మార్కెటింగ్ చైర్మన్ అరికట్ల జనార్దన్ నాయుడు స్వగృహంలో మర్రిపాడు మండల వ్యాప్తంగా ఉన్న టిడిపి నాయకులు కార్యకర్తలు శాలువాలు పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలపడం జరిగింది. మాజీ ఎంపీపీ బంకా సుబ్బారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కిష?పాటి మధుసూదన్ రెడ్డి, వంగూరు గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ శివ మరియు గ్రామ టిడిపి నాయకులు,మాజీ ఎంపీపీ కటారి రమణయ్య, కార్యవుల.శ్రీనివాస్ యాదవ్, మన్నే.కొండారెడ్డి, పవన్,ఖాదర్పూర్ ఎస్సీ కాలనీ వాసులు మరియు పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇర్లపాడులో టిడిపి సభ్యత్వ కార్డుల పంపిణీ.

### ఆనం వీరాభిమాని దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి



**మర్రిపాడు మే 20 పల్లె వెలుగు :** మర్రిపాడు మండల పరిధిలోని ఇర్లపాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో గ్రామంలోని ఆయన వీరాభిమాని దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులకు కార్యకర్తలకు టిడిపి సభ్యత్వ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి సభ్యత్వాలు పొందిన ప్రతి ఒక్కరికి ప్రమాద భీమా ఆర్థిక సాయం ఐదు లక్షల నగదుకు లబ్ధిదారులు అవుతారని. అదేవిధంగా టిడిపి పార్టీ యొక్క బలోపేతానికి కృషి చేసే విధంగా టిడిపి కార్యకర్తలు ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి ప్రజలందరూ తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామకృష్ణ డిగ్రీ కాలేజ్ లో ఏపీపీఎస్సీ అన్ని పోటీ పరిక్షలకు రెండు నెలల ఉచిత శిక్షణ



**నంద్యాల ప్రతినిధి. మే 20 . పల్లె వెలుగు ):** రామకృష్ణ డిగ్రీ కాలేజ్(అటానమస్), నంద్యాల నందు గ్రూప్ 1 గ్రూప్ 2 బ్యాంకింగ్ ఏపీపీఎస్సీ మరియు అన్ని పోటీ పరిక్షలకు రెండు నెలల ఉచిత శిక్షణ శ్రీ రామకృష? డిగ్రీ కాలేజ్, నంద్యాల మరియు శ్రీ రాజరాజేశ్వరి కోచింగ్ సెంటర్ వారి ఆధ్వర్యములో ఆసక్తి గల నిరుద్యోగ యువతీ యువకులకు గ్రూప్ 1 గ్రూప్ 2 బ్యాంకింగ్ ఏపీపీఎస్సీ మరియు అన్ని పోటీ పరిక్షలకు ప్రత్యేక కోచింగ్ క్లాసులు ఏర్పాటు చేయబడ్డాయి అని రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫ్యాకల్టీతో, సమగ్ర కోర్సు కవరేజ్, మెటీరియల్, మరియు మెంటార్‌షిప్‌తో విద్యార్థుల భవిష్యత్తు మరియు ప్రభుత్వ ఉద్యోగ లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ కోచింగ్ కార్యక్రమం రూపకల్పన చేయబడింది అని కళాశాల చైర్మన్ డాక్టర్ జి రామక్రిష? రెడ్డి ఒక ప్రకటనలో తెలియచేసారు. కావున ఆసక్తి గల శ్రీ రామకృష? విద్యా సంస్థలలో చదివిన విధ్యార్థులతో పాటు ఇతర విద్యార్థిని విద్యార్థులు కూడా తరగతులను విన వచ్చునని తరగతులు ఈ నెల అనగా 21-05-25 నుండి ప్రారంభం అవుతాయని తెలిపారు.స్థలం: శ్రీ రామకృష? డిగ్రీ కాలేజ్, శ్రీనివాస నగర్, నంద్యాల.ఈ అవకాశాన్ని వినియోగించుకోండి %--% మీ లక్ష్యాన్ని చేరుకోండి అని కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బయ్య తెలిపారు. మరిన్ని వివరములకు కళాశాల ఆఫీస్ నందు లేదా ఈ క్రింద తెలిపిన ఫోన్ నెంబర్ 99852 40952 నందు సంప్రదించ గలరు.

# రైతాంగ సమస్యలపై సచివాలయాల దగ్గర నిరసన

### వినతిపత్రాలు అందజేసిన ఎపి. రైతుసంఘం.




**బేతంచెర్ల మే 20 (పల్లె వెలుగు ).**

సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా సచివాలయాల ముందు నిరసన కార్యక్రమాలను బేతంచెర్ల మండలంలోని బేతంచెర్ల, అంబాపురం,గూటు పల్లె,గోర్లగుట్ట,ఆర్ఎస్.రంగాపురం గ్రామాలలో రైతుల కౌలు రైతుల వ్యవసాయ కార్మికుల సమస్యలపై, గ్రామ సచివాలయాల దగ్గర నిరసన తెలిపి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమాలలో ఎపి.రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.సుబ్బ రాయుడు, మండల కార్యదర్శి పి. రామమోహన్,మండల నాయకులు నీలి వెంకట కృషా?రెడ్డి, పద్మావతమ్మ,డాక్టర్ గురుస్వామి,ఆలకుంట్ల మధు ,శ్రీరాములు, సి. శ్రీనివాసులు సి.లక్ష్మి దేవి,జయమ్మ,అంబాపురం మధు,జ్యోతమ్మ,శేషాద్రి,మహమ్మద్ రఫి తదితర రైతులు పాల్గొన్నారు.



# జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**మే 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర క్యాంపెయిన్ నిర్వహణ**
**మే 21 న జిల్లా స్థాయిలో యోగా దినోత్సవం సూచిక గా కర్టెన్ రైజర్ (ప్రారంభ సూచక సమావేశం)**
**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

కర్నూలు పల్లె వెలుగు ...జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు..కలెక్టరేట్ లోని మినీ కానారేన్స్ హాల్ లో జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం, మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహించనున్న యోగాంధ్ర క్యాంపెయిన్ ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు..ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని, అందుకు అనువైన స్థలాన్ని గుర్తించాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్, అడిషనల్ ఎస్పీ ని ఆదేశించారు..జూన్ 21 న యోగా దినోత్సవం సందరరేగా మే 21 వ తేది నుండి జూన్ 21 వ తేది వరకు యోగాంధ్ర క్యాంపెయిన్ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.. అందులో భాగంగా మే 21 వ తేదీన జిల్లా స్థాయిలో కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని నిర్వహించాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్, డిఎంహెచ్వో ను ఆదేశించారు.. యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా యోగా శిక్షకులకు శిక్షణ, ప్రజల్లో అవగాహన ముఖ్యాంశాలుగా ఉన్నాయన్నారు. శిక్షణ కోసం మండలానికి ఒక ట్రైనర్ ఆఫ్ ట్రైనర్ లను, అర్బన్ లో 4 వార్డులకు కలిపి ఒక ట్రైనర్ ఆఫ్ ట్రైనర్ లను గుర్తించి, జాబితాను సాయంత్రానికి ఇవ్వాలని కలెక్టర్ డిఎస్డిఓ ను ఆదేశించారు.. మే 21 నుండి 27 వరకు గుర్తించిన ట్రైనర్ ఆఫ్ ట్రైనర్ లకు జిల్లా స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.. మండల స్థాయిలో మాస్టర్ ట్రైనర్ లకు మే 28 నుండి జూన్ 3 వరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.. గ్రామ స్థాయిలో జూన్ 4 వ తేది నుండి 16 వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు..

యోగా కు సంబంధించిన పాటల పోటీలు, యోగా పెయింటింగ్ పోటీలు, యోగా వ్యాస రచన పోటీలను పాఠశాలల్లో, కళాశాలలో, యూనివర్సిటీ లలో, నిర్వహించాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి, ఇంటర్మీడియట్ ఆర్ఐఓ, సెట్కూరు సీఈఓ లను ఆదేశించారు.. జిల్లా స్థాయిలో ప్రజలకు యోగా పై అవగాహన కల్పించేందుకు గాను మే 27 వ తేది ర్యాలీ లను నిర్వహించాలన్నారు.. జూన్ 2వ తేదీన,రంగోలి పోటీలు నిర్వహించాలని కలెక్టర్ డిఆర్డిఏ, మెప్మా పిడి లను



ఆదేశించారు.. జూన్ 16వ తేదీ ఫ్యామిలీ యోగా ను నిర్వహించాలని, ఇందులో 3 తరాల వారు పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. జూన్ 17 వ తేదీన 75 ఏళ్ళు దాటిన వారికి ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహించాలని, జూన్ 18,19 తేదీలలో గ్రామం నుండి జిల్లా వరకు అన్ని స్థాయిలలో యోగా పోటీలు నిర్వహించాలన్నారు. యోగా లో పాల్గొనే వారితో రిజిస్ట్రేషన్లు చేయించాలని, ప్రజలు యోగా కార్యక్రమాల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, డిఎమ్హెచ్ఓ డా. శాంతి కళ, డిఆర్డిఏ పిడి రమణా రెడ్డి, మెప్మా పిడి నాగశివ లీల, యోగా అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# హనుమాన్ శోభాయాత్ర విజయవంతం చేయండి



నంద్యాల ప్రతినిధి. మే 20 . పల్లె వెలుగు ):విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ వారి ఆధ్వర్యంలో జరగబోవు హనుమాన్ జయంతి వేడుకలు 22-5-2025 గురువారం నంద్యాల టేక్కె మార్కెట్ యార్డు నుండి సాయంత్రం నాలుగు గంటలకు వీర హనుమాన్ శోభయాత్ర ప్రారంభమవుతుంది కాబట్టి మన హిందువు బంధువులందరినీ ఆహ్వానించడం కోసం విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు ప్రత్యేకంగా మన పద్మావతి నగర్ పార్కు నందు విచ్చేసి అక్కడ తిరుగుతున్నటువంటి పాదాచారులను అందరిని ఆహ్వానించడం జరిగింది .హను మాన్ జయంతి రోజున సాయంకాలం జరగబోవు వీర హనుమాన్ శోభాయాత్రకు రావాలని అలాగే ఆ వీర హనుమంతుని ఆశీస్సులు దీవెనలు ప్రతి ఒక్క హిందూ బంధువు స్వీకరించాలని మనసూార్తిగా ఆహ్వానించడం జరిగింది.

# నీటిని వృథా చేస్తే కొళాయి కనెక్షన్ కట్

**నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**



కర్నూలు పల్లె వెలుగు.. నగరంలోని ఎవరైనా తాగునీటిని వ ృథా చేస్తే సంబంధిత గ ృహ, వాణిజ్య సముదాయ కొళాయి కనెక్షన్ను కట్ చేయాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన బాపూజీ నగర్, పాత బస్టాండ్, సి.క్యాంపు రైతు బజార్ ప్రాంతాల్లో పర్యటించారు. బాపూజీ నగర్ నందు డ్రైనేజీ కాలువలో మురుగునీరు ప్రవాహం అధికంగా ఉండటంతో సిల్ట్ తొలగింపునకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని సమస్యను పరిష్కరించాలని హెల్త్ ఆఫీసర్ ను ఆదేశించారు. అదే ప్రాంతంలో కొందరు తాగునీటిని వ ృథా చేస్తుండడాన్ని గమనించిన కమిషనర్ స్థానిక ప్రజలకు నీటిని సక్రమంగా వాడుకోవాలసిన ఆవశ్యకతను వివరించారు. ఎవరైతే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ త్రాగు నీటిని వ ృథా చేస్తారో, అట్టి వారి కొళాయి కనెక్షన్ కట్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని, అయితే కొంతమంది విలువైన త్రాగు నీటిని రోడ్లు కడగటానికి, వాహనాలు కడగటానికి వాడుతూ తాగునీటిని దుర్వినియోగం చేయడం సమంజసం కాదన్నారు. తాగునీటిని పొదుపుగా వాడుకుంటూ నగరంలోని మిగిలిన ప్రజల త్రాగు నీటి అవసరాలకు నీరు అందుబాటులో ఉండుటకు సహకరించాలని కోరినారు. ఎవరైనా వ ృథా చేస్తున్నట్లు తమ ద ృష్టికి వస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రి, కొండారెడ్డి బురుజు సమీపంలోని అన్న క్యాంటీన్లను కమిషనర్ పరిశీలించి, అల్పాహారం చేస్తున్న వారితో ఆహార నాణ్యతపై ఆరా తీశారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తనిఖీదారులు వలి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



# కర్నూలు-విజయవాడ మధ్య జులై 2 నుండి విమాన సర్వీసు ప్రారంభం..

**రాష్ట్ర మంత్రి టి.జి భరత్**

కర్నూలు పల్లె వెలుగు..కర్నూలు నుండి విజయవాడకు జులై 2వ తేదీ నుండి విమాన సౌకర్యం ప్రారంభమవుతుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. ప్రస్తుతానికి సోమవారం, బుధవారం, శుక్రవారాల్లో ఈ సర్వీసు నడుస్తుందన్నారు. త్వరలో ప్రతి రోజూ ఈ విమాన సర్వీసు నడుపుతామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి



కింజరాపు రామ్మోహన్ నాయుడు చెప్పినట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కర్నూలు నుండి విజయవాడకు విమాన సర్వీసు అందుబాటులోకి రావడం శుభపరిణామం అన్నారు. ఓర్వకల్లు పారిశ్రామికాభివ ృద్ధిలో విమాన సర్వీసు ఎంతో కీలకమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును పలుమార్లు కలిసి ఈ విషయంపై చర్చించినట్లు ఆయన గుర్తుచేశారు. అడిగిన వెంటనే దీనిపై స్పందించి విమాన సర్వీసు అందుబాటులోకి తీసుకువచ్చిన కేంద్ర మంత్రికి కర్నూలు జిల్లా ప్రజల తరుపున మంత్రి టి.జి భరత్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి

**నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**
**56, 57వ సచివాలయాల అకస్మిక తనిఖీ**



కర్నూలు పల్లె వెలుగు .సచివాలయ సిబ్బంది తప్పని సరిగా సమయపాలన పాటించాలని, విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు ఆదేశించారు. మంగళవారం ఆయన బి.క్యాంపు 56వ, అరోర నగర్ 57వ సచివాలయాలను అకస్మిక తనిఖీ చేశారు. 56వ సచివాలయంలో విఆర్ఓ, ప్లానింగ్ కార్యదర్శులు అందుబాటులో లేకపోవడం, ఎక్కడికి వెళ్ళారో మూమెంట్ రిజిస్టర్లో నమోదు చేయకపోవడంతో కమిషనర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. వెంటనే వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ.. సచివాలయ కార్యదర్శులు జవాబుదారీతనంతో పనిచేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. సచివాలయానికి వచ్చే ప్రజలను పదేపదే తిప్పుకోకుండా, వారి మెప్పు పొందేలా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రజలు వచ్చినప్పుడు సంబంధింత కార్యదర్శి సెలవులో ఉంటే ఇన్ ఛార్జ్ కార్యదర్శి ఆ బాధ్యతను తీసుకోని ప్రజా సమస్యల పరిష్కారానికి క ృషి చేయాలని చెప్పారు. ప్రతినెలా మూడో శనివారం స్వరా?ంధ్ర - స్వఛారేధ్ర కార్యక్రమాన్ని ప్రతి సచివాలయ పరిధిలో పక్కాగా చేపట్టాలని, సచివాలయాన్ని కూడా శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.

# విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్దళ్ సిరివెళ్ల ప్రఖండ ఆధ్వర్యంలో శ్రీరామ సేన సాకారంతో వీర హనుమాన్ శోభాయాత్ర



సిరివెళ్ల పల్లె వెలుగు సిరివెళ్ల మండల పరిధిలోని ఎర్రగుంట్ల గ్రామంలో వీర హనుమాన్ పుట్టినరోజు సందరరేగా శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా 22-5-2025 అనగా గురువారం సాయంత్రం నాలుగు గంటలకు విశ్వహిందూ పరిషత్ సిరివెళ్ల ప్రకండ, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో శ్రీరామసేన సహకారంతో ఎర్రగుంట్ల గ్రామంలో సిరివెళ్ల మరియు రుద్రవరం మండలంలోని అన్ని గ్రామాల నుండి తాళాల భజన, బ ృందాల వారి భజన, మరియు మందలూరు గ్రామం వారిచే కోలాట కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా ఈ యొక్క కార్యక్రమం రామాలయం నుండి ప్రారంభమవుతుందని మరియు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీశ్రీశ్రీ అభినవ శంకరానంద స్వామీజీ శివరామ ఆశ్రమం చాగలమరి హాజరవుతున్నారని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా సిరివెళ్ల మరియు రుద్రవరం మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వీర హనుమాన్ శోభాయాత్రలో హిందూ బంధువులందరూ వేలాదిగా పాల్గొని వీర హనుమాన్ క ృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ వైవి రామయ్య, నడిపి సుబ్బారెడ్డి, నాగమల్లేశ్వర రెడ్డి, బజరంగ్దళ్ రాజశేఖర్ రెడ్డి, నాగిరెడ్డి, దామోదర్, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన బీమా. జన సైనికుల్లో ధీమా తేజ నాథ్.



శిరివెళ్ల :పల్లె వెలుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ గారి సారథ్యంలో జనసేన పార్టీ ప్రవేశపెట్టిన బీమా సౌకర్యం జన సైనికులకు ఒక ధీమాగా ఉందని శిరివెళ్ల మండల జనసేన పార్టీ యువ నాయకుడు ఇరిగేలా అన్న అభిమాని కరివేముల తేజనాథ్ పేర్కొన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఇరిగెల రాంపుల్లారెడ్డి మరియు ఇరిగేలా బ్రదర్స్ సారథ్యంలో జనసేన పార్టీ సభ్యత్వం కోసం యువకులు పోటీపడి సభ్యత్వం చేసుకున్నారని తెలిపారు .జన సైనికుల కుటుంబాలకు ఐదు లక్షల బీమా ఉండడం వల్ల జీవితానికి ఒక ధీమాగా ఉందని కే. తేజనాథ్ పేర్కొన్నారు. ఐరిగేలా బ్రదర్స్ సారథ్యంలో జనసేన పార్టీ సభ్యత్వానికి విశేషణ స్పందన లభించడం హర్షించదగ్గ విషయమని అన్నారు.

# స్వచ్ఛభారత్ స్వచ్ఛంధ్ర అంటే ఇలా ఉండాల కలెక్టర్ గారు





దొర్నిపాడు మే 20 పల్లె వెలుగు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల లోపరిసరాలు పరిశుభ్రంగా ఉండాల నే సంకల్పంతో ప్రతి నెల మూడవ శనివారం స్వఛ్ ఆంధ్ర,స్వఛభారత్, స్వఛ్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది, కానీ ప్రభుత్వ ఆదేశాలను అధికారులు బేకే తార్ చేస్తూ నిర్లక్ష్యం వహించడం వల్ల గ్రామాలలో పారిశుద్ధ పనులు పడకేసి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు పవిత్రమైన హిందూ ముస్లింలకు సంబంధించిన దేవాలయాల సమీపంలో మురికి కూపముల మారి దర్శనమిస్తున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న తీరు మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో స్వఛభారత్ పనితీరును చూడవచ్చు అంటున్నారు ప్రజలు, దొర్నిపాడు నడిబొడ్డున అంకాలమ్మ, గంగమ్మ చౌడేశ్వరి దేవి, కుళాయి స్వామి వెంకటాద్రినాయన దేవాలయాలు ఉన్నాయి, ఇన్ని పవిత్రమైన ఆలయాలు ఉన్నా వీటిని ద ృష్టిలో పెట్టుకోనైనాఅధికారులు పరిసరాలను పరిశుభ్రం చేయాలి కానీ పరిశుభ్రత దేవుడు ఎరుగు కనీసం మూడు నెలలకు ఒకసారి అయినా బ్లీచింగ్ చల్లిన పాపాన పోలేదని ప్రజలు అంటున్నారు త్రాగునీటిట్యాంకులను శుభ్రంశుభ్రం చేసి బ్లీచింగ్ వేసిన దాఖలాలు లేవంటున్నారు ప్రజలు, పవిత్రమైన దేవాలయాల సమీపంలో మటన్ మార్కెట్ నిర్వహిస్తున్న సంబంధిత పంచాయతీ అధికారులు లాభ పేక్షనేదేంగా పనిచేస్తున్నారని ప్రజలు అంటున్నారు, గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలను ద ృష్టిలో పెట్టుకొని మట్టి మిద్దెలలో నివాసం ఉంటున్న ప్రజలను అప్రమత్తం చేస్తూ సురక్షిత ప్రాంతాలకువెళ్లాలంటున్నారు అదేవిధంగా పరిసరాలను పరిశుభ్రం చేయించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు

# అభివ ృద్ధి పనులు వేగంగా పూర్తి చేయండి.

**కమిషనర్ ఎన్.మౌర్య**



తిరుపతి చీఫ్ బ్యూరో మే 20 పల్లె వెలుగు నగరంలో జరుగుతున్న అభివ ృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని జీవకోన, రాజీవ్ గాంధీ కాలని తదితర ప్రాంతాల్లో అభివ ృద్ధి పనులతో పాటు పారిశుధ్య పనులను ఇంజినీరింగ్, హెల్త్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ జీవకోన వంటి ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన అన్ని అభివ ృద్ధి పనులు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. అలాగే అక్కడ జరుగుతున్న అభివ ృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఇంటింటి చెత్త సేకరణ పక్కగా చేయాలని, ఎక్కడా చెత్తకుప్పలు లేకుండా పారిశుధ్య పనులు చేపట్టాలని అన్నారు. డ్రెయినేజీ కాలువలు శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. చెత్త తొలగించడం, కాలువలు శుభ్రం చేయడం వంటివి ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, తుడా ఈఈ రవీంద్ర, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారి రవి, ఉన్నారు.

# టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు



చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు మే 20 : కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ లోని వైసీపీ వాలంటీర్ లు, కార్యకర్తలు మురుగేష్, రాజప్ప, చంద్రప్ప, మురుగేష్, అర్ముగం, రాజా, గురుస్వామి డి. వెంకటేష్ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్, కడ పొలిటికల్ చైర్మన్, ఏమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, తెలుగు యువత రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి సమక్షంలో పంచాయతీ సమన్వయ కమిటీ అధ్యర్యంలో టీడీపీ తీర్థం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జి మహేంద్ర, రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి చేక్కునత్తం మణి, యూనిట్ ఇంచార్జి కనకరాజు, పార్టీ అధ్యక్షులు బీరప్ప, సీనియర్ నాయకులు తిమ్మప్ప, మాజీ సర్పంచ్ దేవేంద్ర, రాము తదితరులు పాల్గొన్నారు.



# మన బ్రహ్మోస్ సత్తా చాటింది: రష్యాలో భారత రాయబారి

భారత్, రష్యాల మధ్య రక్షణ రంగంలో సహకారం అంతకంతకూ బలపడుతోందని, ముఖ్యంగా పాకిస్థాన్పై చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో 'మేడ్ ఇన్ ఇండియా' రక్షణ పరికరాల సమర్థత నిస్సందేహంగా రుజువైందని రష్యాలో భారత రాయబారి వినయ్ కుమార్ స్పష్టం చేశారు. ఓ రష్యన్ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ కీలక విషయాలను వెల్లడించారు. "ఇటీవలి కాలంలో ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత ద ృఢపడ్డాయి. మనం కేవలం సైనిక పరికరాలను కొనడం, అమ్మడం మాత్రమే కాదు, రక్షణ ఉత్పత్తుల సంయుక్త అభివ ృద్ధి మరియు ఉత్పత్తిలోనూ పాలుపంచుకుంటున్నాం. భారత్లో తయారైన బ్రహ్మోస్ (రష్యా-భారత్ సంయుక్తంగా అభివ ృద్ధి చేసిన సూపర్సోనిక్ యాంటీ-షిప్ క్షిపణి) వంటి ఆయుధాలు తమ సామర్థ్యాన్ని అనేకసార్లు నిరూపించుకున్నాయి.

# నంద్యాల పార్లమెంట్ మహానాడు జరుగు స్థల ప్రాంగణాన్ని పరిశీలిన




**-టిడిపి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లెల రాజశేఖర్ గౌడ్ , ఎన్ఎండి ఫిరోజ్**

**నంద్యాల ప్రతినిధి. మే 20 . పల్లె వెలుగు ):**నంద్యాల పార్లమెంట్ మహానాడు 2025 జరుగు స్థల ప్రాంగణాన్ని నంద్యాల టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ , జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మరియు నాయకులతో కలిసి నంద్యాల టేక్కే మార్కెట్ యార్డ్ స్థల ప్రాంగణాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లెల రాజశేఖర్ గౌడ్ , ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు టేక్కే మార్కెట్ యాడ్ లో జరుగు పార్లమెంట్ మహానాడు ను జయప్రదం చేయాలని టిడిపి శ్రేణులకు పిలుపునివ్వడం జరిగింది . కనీవిని ఎరగని రీతిలో పార్లమెంట్ మహానాడు జరుగుతుందన్నారు దీనికి పార్లమెంట్ వైజ్ గా 7 నియోజకవర్గాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొంటున్నారన్నారు .. ప్రతి ఒక నాయకుడు , కార్యకర్త ఈ మహానాడులో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

# తుడా పరిధిలో కొత్త లేఔట్ల ఏర్పాటుకు స్థలాలను పరిశీలన చేస్తున్నాం.

**తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య**



**తిరుపతి చీఫ్ బ్యూరో మే 20 పల్లె వెలుగు** తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ పరిధిలోని సూళ్లూరు పేట, నాయుడుపేట, వెంకటగిరి ప్రాంతాల్లో కొత్తగా లేఅవుట్లు ఏర్పాటు చేసేందుకు స్థలాలను పరిశీలన చేస్తున్నామని తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అన్నారు. మంగళవారం తుడా అధికారులతో కలసి నాయుడుపేట, సూళ్లూరుపేట, వెంకటగిరి ప్రాంతాల్లో లేఅవుట్లు వేయడానికి అనువైన ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారంగా తుడా పరిధిలో ప్రజలకు ఉపయోగకరంగా ఉండే భూములను గుర్తిస్తున్నామని అన్నారు. ఆ భూములు కొనుగోలు చేసి అందులో లేఅవుట్లు వేసి అభివృద్ధి చేస్తామని అన్నారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఉపాధ్యక్షులను కలిసి సూళ్లూరుపేట లోని పార్క్ ను, రోడ్లను అభివృద్ధి చేయాలని కోరారు. తుడా పరిధిలో బడ్జెట్ పరిశీలించి అన్ని పనులు చేయిస్తామని అన్నారు. ఈ స్థల పరిశీలనలో తుడా సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష?రెడ్డి, ఈ.ఈ. రవీంద్ర, సిపిఒ దేవికుమారి, ఎల్.ఏ.ఓ. సుజన, నాయుడుపేట, సూళ్లూరుపేట, వెంకటగిరి అధికారులు, సిబ్బంది ఉన్నారు.



# శుద్ధజల కేంద్ర నిధుల వినియోగం పై విచారణ జరపండి

**మాజీ సర్పంచ్ ఆర్ ఓబుల కొండారెడ్డి.**

**శిరివెళ్ల మే 20 పల్లె వెలుగు :** మండలం కోటపాడు గ్రామపంచాయతీలో గల శుద్ధ జల కేంద్రానికి సంబంధించి సుమారు 15 లక్షల నిధులు గోల్మాల్ జరిగినట్లు కోటపాడు గ్రామపంచాయతీ రికార్డులు తెలియజేస్తున్నాయి. మాజీ సర్పంచ్ ఆర్ ఓబుల కొండారెడ్డి అను నేను మరియు నా సతీమణి అనంతమ్మ గారు గ్రామపంచాయతీ సర్పంచులు గా ఉన్న సమయంలో ఎస్పీవై రెడ్డి సహకారంతో పాటు సొంత నిధులు వెచ్చించి శుద్ధజల కేంద్రాన్ని ఏర్పాటు చేశాము. గ్రామ ప్రజలకు శుద్ధజలం అందించే కార్యక్రమం ఏర్పాటు చేశాము. అయితే గ్రామపంచాయతీ సర్పంచ్ భర్త గురప్ప మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి షరీఫాబి శుద్ధ జల కేంద్రాన్ని వారు వ్యక్తిగత ఆదాయ వనరుగా మార్చుకొని శుద్ధ జలం ద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రామపంచాయతీకి వాడకుండా నిధులు దుర్వినియోగం చేశారు. ప్రతి ఏటా సుమారు 3 లక్షల 50 వేల రూపాయలు వస్తుండగా వారి హయాంలో నేడు సుమారు 15 లక్షల రూపాయల నిధులు గోల్మాల్ జరిగాయి. గ్రామ ప్రజల కోసం ఏర్పాటుచేసిన శుద్ధ జల కేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శి మరియు సర్పంచ్ భర్త సొంత ఆదాయ వనరుగా ఏర్పాటు చేసుకొని వ్యక్తిగతంగా డబ్బులు వాడుకొని దుర్వినియోగం చేయడం వల్ల గ్రామపంచాయతీకి తీవ్ర నష్టం వాటిల్లింది. గ్రామపంచాయతీలో శుద్ధ జల కేంద్రం యొక్క మెయింటెనెన్స్ జమ ఖర్చుల వివరాలు ఎక్కడే గాని రికార్డులలో పొందుపరచలేదని 2024 డిసెంబర్ నెల 30వ తేదీ జిల్లా కలెక్టర్ గారికి మరియు డివిజనల్ పంచాయతీ అధికారి వారికి ఫిర్యాదు చేశాను. వారు ఉన్నతాధికారులు మండల స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేసి విచారించమని ఆదేశించారు అయితే ఇంతవరకు అర్జీ పై ఎటువంటి స్పందన లేదు.

కావునా ఇప్పటికైనా శిరివెళ్ల మండల ఎంపీడీవో గారైనటువంటి మీరు తక్షణమే నిధుల గోల్మాల్ పై విచారణ



జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోటపాడు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఆర్ ఓబుల కొండారెడ్డి అర్జీ ద్వారా పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయండి




**సిరివెళ్ల పల్లె వెలుగు** ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయండి మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గల అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేయాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు నాయక్ మహమ్మద్ పేర్కొన్నారు స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ భవనంలో ఎంపీడీవో సి శివ మల్లేశ్వరప్ప అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు మండల స్థాయి అధికారులు తమ తమ శాఖల పరిధిలోని ప్రగతి నివేదికలను సమావేశంలో చదివి వినిపించారు. సమావేశానికి ప్రతి అధికారులు సంబంధిత ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరు అయ్యి తమ పరిధిలోని సమస్యలను సమావేశం దృష్టికి తీసుకురావాలని సమావేశానికి గైర్హాజరు అయ్యే వారికి నోటీసులు ఉన్నట్లు తెలిపారు ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో ఏపీ కెనాల్ మరియు తెలుగు సమావేశానికి గైర్హాజరు కావడంతో ఈ సందర్భంగా సంజయ్సా నోటీసులు కొడతామని ఈ సందర్భంగా ఎంపీడీవో సిసిఓ మల్లేశ్వరప్ప పేర్కొన్నారు. రీ సర్వే గ్రామాలలో రైతులు తమ తమ పోలాలకు సంబంధించిన భూమి రికార్డులను రీ సర్వే అధికారులకు చూపించి సక్రమంగా ఎంట్రీ చేశారో లేదో ప్రారంభ దశలోనే పరిశీలించుకోవాలని తాసిల్దార్ పుష్పకుమారి రైతులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయండి





**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ప్రతినిధి. మే 20 .పల్లె వెలుగు ):**ఈ నెల 21వ తేది నంద్యాల పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో అందరి చేత యోగ నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్టేట్ ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూప్, అంతర్జాతీయ యోగా దినోత్సవం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ లోని వీడియో కానారేన్స్ హాలులో నుండి వీడియో కానారేన్స్ లో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విషు?చరణ్, డిఆర్ఓ రాము నాయక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా నంద్యాల పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో అందరి చేత యోగ నిర్వహించేందుకు ముమ్మరంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రజాప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేయడంతో పాటు అందరికీ ఆహ్వాన కార్డులు అందజేయాలని డిఆర్ఓను కలెక్టర్ ఆదేశించారు. ఇండోర్ స్టేడియంతో పాటు పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున శానిటేషన్ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. అదే విధంగా యోగ డే కోసం చక్కటి బ్యాక్ డ్రాప్ ఏర్పాటు చేసి కర్టెన్ రైజర్స్ సిద్ధం చేయాలని డిఎస్డిఓ, డిఎంహెచ్ఓ, మున్సిపల్ కమీషనర్ లను ఆదేశించారు. అలాగే కార్యక్రమంలో యోగ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులను, యోగా కోచ్ లను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలన్నారు. నెల రోజుల పాటు జరిగే యోగ కార్యక్రమాలకు జిల్లా, మండల, గ్రామ స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలసి వుందన్నారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ స్టేట్ ప్రాజెక్టు మానిటరింగ్ గ్రూప్ ద్వారా రాష్ట్రంలో ఉన్న వివిధ ప్రాజెక్టుల్లో పురోగతి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. 50 కోట్లకు పైబడి ఉన్న ప్రాజెక్టులను నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో సమీక్ష చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఈ సమీక్ష ద్వారా వివిధ శాఖలకు సంబంధించిన అంశాలు నేరుగా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో ఉన్న ప్రాజెక్టులో జిల్లా కలెక్టర్ నేరుగా సమీక్ష నిర్వహించి పురోగతి సాధించాలన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఈ నెల 21వ తేది నుండి ప్రారంభించి నెల మొత్తం జూన్ 21వ తేది వరకు యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్ అనే నినాదంతో వివిధ కార్యక్రమాలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి గారు విశాఖపట్నంలో పాల్గొని ప్రారంభించడం జరుగుతుందన్నారు. యోగ మన జీవితంలో భాగస్వామ్యం చేసుకోవడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. అందుకు ఈ కార్యక్రమాల్లో ప్రజలను, విద్యార్థులను, యువతను పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. పబ్లిక్ పర్సెప్షన్ (ప్రజా అభిప్రాయం)కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందజేస్తున్న సదుపాయాలు, పౌర సేవలపై వారు సంతృప్తిగా ఉన్నారా లేదా అని ఎప్పటికపుడు కలెక్టర్లు సమీక్ష నిర్వహించుకోవాలన్నారు. ప్రభుత్వం పట్ల ప్రజల అభిప్రాయాన్ని సంతృప్తికరంగా ఉండే విధంగా క్రింద స్థాయి అధికారులతో చర్చించి ప్రభుత్వం పట్ల ప్రజల మన్ననను చూరగొనేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## ఏపీలో ఇక రేషన్ వ్యాన్ల ద్వారా ఇంటింటికి రేషన్ సరఫరా చేసే విధానం రద్దు : మంత్రి నాదెండ్ల మనోహర్



**అమరావతి :చీఫ్ బ్యూరో మే 20పల్లె వెలుగు** ఏపీలో రేషన్ దుకాణాల ద్వారానే రేషన్ సరఫరా చేస్తామని,రేషన్ వ్యాన్లను రద్దు చేస్తున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. మంగళవారం మంత్రివర్గ సమావేశం అనంతరం కేబినెట్ నిర?యాలను మంత్రి వివరించారు. జూన్ 1వ తేదీ నుంచి 15 వరకు చౌకధర దకాణాల ద్వారానే రేషన్ సరఫరా చేస్తామని, 66 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు డోర్ డెలివరీ చేస్తామన్నారు. రాష్టంలో మొత్తం 9,260 వాహనాలను ఉచితంగా ఆయా లబ్దిదారులకు బదలాయిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

# భారీ వర్షాలపై అధికారులను అప్రమత్తం చేశాం

**- కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు**
**- ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగినా సమాచారమివ్వండి**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ చీఫ్ బ్యూరో మే 20 పల్లె వెలుగు** రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశముందన్న వాతావరణ శాఖ, ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, మునిసిపల్, వ్యవసాయ తదితర శాఖల అధికారులను అప్రమత్తం చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా 9154 970 454 నంబరుతో కమాండ్ కంట్రోల్ కేంద్రం (సీసీసీ) ఏర్పాటు చేశామని.. ప్రజలు తమకు ఎలాంటి ఇబ్బంది కలిగినా ఈ నంబరులో సంప్రదించి, సమాచారమివ్వాలని సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా, సరఫరాలో ఆటంకం లేకుండా పంచాయతీరాజ్, మునిసిపల్ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి, నిరంతరం పరిస్థితిని సమీక్షించాలన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా.. రోడ్లపై నిలిచిన నీటిని ఎప్పటికప్పుడు బయటకు పంపేందుకు అవసరమైన సిబ్బంది, ఇంజిన్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఒకవేళ ఎక్కడైనా చెట్లు కూలితే వెంటనే తొలగించేలా ఆదేశాలిచ్చామన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని.. చెట్ల కింద నిలుచోవడం వంటివి చేయొద్దని, వాహనాలను భద్రమైన ప్రదేశాల్లో పార్కింగ్ చేసుకోవాలని, వర్షాలు పడే సమయంలో అవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సహాయక చర్యలు అవసరమైనా చేపట్టేందుకు అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. వ్యవసాయ, అనుబంధ రంగాల జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ పంటల రక్షణకు సంబంధించి తగు సూచనలు చేయాలన్నారు. ఒకవేళ విద్యుత్ స్తంభాలు నేలకొరిగితే వెంటనే పునరుద్ధరించి, సరఫరాకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.



## పంటల మద్దతు ధరలకు పార్లమెంట్లో చట్టం చేయాలి -సిపిఎం

**పాములపాడు మే 20 పల్లె వెలుగు -:** రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు మద్దతు ధర ప్రకటించి పార్లమెంట్లో చట్టం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి వెంకటేశ్వరరావు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఏపీ రైతు సంఘం కమిటీ మేరకు మండలం లోని చే లిమిల్ల పాములపాడు గ్రామ సచివాలయ అధికారులకు మంగళవారం వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది అన్ని పంటలకు ధరలు అమాంతంగా పడిపోయి రైతాంగం తీవ్రమైన సంక్షోభానికి గురైంది అన్నారు బర్లీపోగాకు మినుములు పెసలు కందులు కొనె నాథుడు లేడన్నారు రైతుల వ్యవసాయ కార్మిక కౌలు రైతుల రుణాలు రద్దు చేయాలన్నారు అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు 20 వేల రూపాయలు వెంటనే అందించాలన్నారు విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఉపసంహరించాలన్నారు నూతన మార్కెట్ పాలసీ విధానాన్ని రద్దు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు డి సోమన్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎస్ బాలయ్య పొగాకు రైతులు కోట్ల నాగేశ్వర్రెడ్డి ఎంసీ నారాయణ గోపాల్ రెడ్డి మండల నాయకులు రంగస్వామి పాల్గొన్నారు



## ఎహెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి పరామర్శ

**కొత్తపల్లి- పల్లె వెలుగు** :గుండెపోటుతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ లింగస్వామి కుటుంబాన్ని నంద్యాల పోలీస్ కంట్రోల్ రూమ్ సీఐ బీ.ఆర్ కృష?య్య, ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డిలు మంగళవారం ఎస్ఐ జయ శేఖర్ తో కలసి ఎం.లింగాపురం గ్రామంలో పరామర్శించారు. లింగాపురం గ్రామానికి చెందిన లింగస్వామి(54) అనే వ్యక్తి నంద్యాల పోలీస్ కంట్రోల్ రూమ్లో హెడ్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన మంగళవారం ఛాతిలో నొప్పి రావడంతో అక్కడికక్కడే కుప్పకూలీ గుండెపోటుతో మరణించాడాని అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయన మృతదేహాన్ని స్వంతగ్రామమైన లింగాపురం తరలించామన్నారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబానికి ఆర్థిక సహాయంగా ప్రభుత్వ సహాయంగా రూ.50,000,పోలీసు సంఘం తరఫున రూ.50,000లను ఆయన భార్య సుహాసినికి అందించామని చెప్పారు. ఆయన మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించనున్నటు చెప్పారు.



# జిల్లాలో యోగాంధ్రను విజయవంతం చేయాలి

**- యోగా ఔన్నత్యాన్ని చాటిచెప్పేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి**
**- అధికారులతో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో మే 20 పల్లె వెలుగు జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర పేరుతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించనుందని.. నెల రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు క ృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. యోగాంధ్రపై కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం కలెక్టరేట్ నుంచి అధికారులతో టెలీ కానారెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే యోగా ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రతిఒక్కరూ క ృషిచేయాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో యోగా సంబంధిత కార్యక్రమాలను నిర్వహించాలని, ఉద్యోగులు, సిబ్బంది కూడా కొంత సమయం పాటు యోగా సాధన చేయాలన్నారు. పాఠశాల, కళాశాల విద్యార్థులకు వ్యాస రచన, వక్త ృత్వం వంటి పోటీలు నిర్వహించాలని సూచించారు. బాపూ మ్యూజియం, కొండపల్లి ఖిల్లా, గాంధీ హిల్ వంటి చారిత్రక, పర్యాటక ప్రాంతాల్లోనూ యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, మునిసిపల్, వైద్య ఆరోగ్యం.. ఇలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి యోగాంధ్రను విజయవంతం చేసేందుకు క ృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. టెలీ కానారేన్స్‌లో విజయవాడ నగరపాలక సంస్థ మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర



హెచ్ఎం, ఆర్డీవోలు కావూరి చైతన్య, కె.బాలక ృష?, కె.మాధురి, వివిధ శాఖల జిల్లాస్థాయి, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# దేశ రక్షణకు అంకితమైన సైనిక సంక్షేమంలో భాస్వాములు కండి..





**సైనిక సంక్షేమ నిధికి సహాయం సామాజిక భాధ్యత..**
**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**

ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో మే 20 పల్లె వెలుగు దేశం కోసం ఆహర్నిసలు సేవలు అందిస్తూ విధి నిర్వహణలో అటుపోట్లను ఎదుర్కొంటున్న సైనికుల సంక్షేమంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని సైనిక సంక్షేమ నిధికి సహాయం అందించడం సామాజిక భాధ్యతగా భావించి విరాళం అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. సైనిక సంక్షేమ నిధికి విరాళంగా కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంకు లిమిటెడ్ ప్రతినిధులు అందించిన లక్ష రూపాయల చెక్కును మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఆయన ఛాంబర్‌నందు జిల్లా సైనిక సంక్షేమ అధికారి లెఫ్టనెంట్ కమాండర్ డా. కె. కళ్యాణ వీణకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ రక్షణకు ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ఆహర్నిశలు పోరాడి అమర వీరుల్కైన సైనిక కుటుంబాలను ఆదుకోవాల్సిన భాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంకు లిమిటెడ్ ప్రతినిధులు సామాజిక భాధ్యతగా లక్ష రూపాయల విరాళాన్ని సైనిక సంక్షేమ నిధికి విరాళంగా అందించడం వారి దాత ృత్వానికి నిదర్శనం అన్నారు. దేశ రక్షణ, ప్రక ృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు భారత జవానుల ధ్కైర్యసహసాలు తెగువకు జాతి యావత్తు గర్విస్తుందన్నారు. ఇటివల పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడికి ప్రతికారంగా మన సైనికులు పోరాడిన తీరు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. నేడు మనం స్వేచ్ఛంగా జీవించగలుగుతున్నామంటే అందుకు కారణం భారత సైనికుల రక్షణే కారణమన్నారు. దేశ రక్షణకి పాటుపాడుతున్న ప్రతి సైనికునికి మనం ఎంతో రుణపడి ఉన్నామన్నారు. వీర మరణం పొందిన సైనికుల తల్లిదండ్రులకు, వితంతువు అయిన భార్యకు అనాదుల్కైన పిల్లలకు మనకు తోచిన రీతిలో స్పందించి విరాళాలు అందించడం ద్వారా కొంత మేరకు లోటు తీర్చగలిగే అవకాశం ఉంటుందన్నారు. సైనిక సంక్షేమ నిధికి సహాయం అందించేందుకు ముందుకు రావాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికార సర్జన్ లెఫ్టనెంట్ కమాండర్ డా. కె. కళ్యాణ వీణ, కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంకు లిమిటెడ్ జనరల్ మేనేజర్ కె.వి. మారుతిరావు, జిల్లా క్లస్టర్ హెడ్ టి. రామక ృష?లు పాల్గొన్నారు.

# ఒలింపిక్ పతకం సాధనే లక్ష్యం కావాలి

**- వోల్గా ఆర్చరీ అకాడమీకి పీ4 స్ఫూర్తితో క్రీడా పరికరాలు**
**- మార్గదర్శిగా అమరావతి బోటింగ్ క్లబ్**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో మే 20 పల్లె వెలుగు విలువిద్యలో క్రీడాకారులకు మరింత నైపుణ్యాలను అందించి.. వచ్చే ఒలింపిక్ క్రీడల్లో వోల్గా ఆర్చరీ అకాడమీలో శిక్షణ పొందిన క్రీడాకారులు పతకాన్ని సాధించడమే లక్ష్యంగా శిక్షణ అందించి.. నగరానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, పీ 4 విధానం సూర్తితో క్రీడా పరికరాలను అందించేందుకు ముందుకొచ్చిన అమరావతి బోటింగ్ క్లబ్ ప్రతినిధులను అభినందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో వోల్గా ఆర్చరీ అకాడమీకి రూ. 1.16 లక్షల విలువైన ఆర్చరీ ఉపకరణాలను అమరావతి బోటింగ్ క్లబ్ ప్రతినిధులు కలెక్టర్ లక్ష్మీశ చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మనదగ్గర ప్రతిభ ఉన్న విలువిద్య క్రీడాకారులు ఎంతోమంది ఉన్నారని.. వారికి మరింత నాణ్యమైన శిక్షణ అందిస్తే ఒలింపిక్‌తో పాటు వివిధ అంతర్జాతీయస్థాయి పోటీల్లోనూ రాణించే సత్తా ఉందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న పీ4 విధానాన్ని సూర్తిగా తీసుకొని వోల్గా ఆర్చరీ అకాడమీకి అమరావతి బోటింగ్ క్లబ్ మార్గదర్శిగా సహాయం అందించినట్లు తెలిపారు. ఆర్చరీ అకాడమీ ఎలాంటి లాభాపేక్ష లేకుండా శిక్షణ అందిస్తూ మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తోందని.. ఈ నేపథ్యంలో బంగారు కుటుంబమైన అకాడమీకి సహాయమందించేందుకు బోటింగ్ క్లబ్ ముందుకొచ్చినట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో అమరావతి బోటింగ్ క్లబ్ (ఏబీసీ) సీఈవో



తరుణ్ కాకాని, వోల్గా ఆర్చరీ అకాడమీ చీఫ్ కోచ్ చెరుకూరి సత్యనారాయణ, ఆర్చరీ నేషనల్ కమిటీ సభ్యులు బీవీ రమణ, జిల్లా ట్రెజరర్ జి.ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలు , రైతాంగ సమస్యలను పరిష్కరించాలి







**ఆంధ్రప్రదేశ్ రైతు వ్యవసాయ కార్మిక సంఘం**

కొత్తపల్లి- పల్లె వెలుగు : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు వేతనాలు సక్రమంగా లేక పనుల వద్ద కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. మరో ప్రక్క రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు లేక నష్టపోతున్నారు. ఉపాధి కూలీల సమస్యలను రైతాంగ సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మండలంలోని ముసలమడుగు, పెద్ద గుమ్మడాపురం, శివపురం , గ్రామ సచివాలయాల ముందు నిరసన తెలియజేసి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు రైతు సంఘం నాయకులు ఎస్ సంజీవ రాయుడు దాసు మాట్లాడుతూ ఉపాధి హామీకి కేంద్రం నిధులు తగ్గించి తూట్లు పొడుస్తుంది. పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు లేవు కూలీలకు ఇచ్చే సమ్మర్ అలవెన్సులు వాటర్ అలవెన్సులు మెట్ల పారితోషికం ఇవ్వడం లేదు చేసిన పనులకు వేతనాలు సక్రమంగా రావడం లేదు అన్నారు.కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో రైతులకు మద్దతుగా చట్టం తెస్తానని చేసిన వాగ్దానం మరిచిపోయింది. రైతుల పంటకు గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోతున్నారు. పొగాకు మినుము కంది ప్రతి మిరప తదితర పంటలను అతి తక్కువ ధరకు అమ్ముకొని రైతులు అప్పుల పాలవుతున్నారు. వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అన్నారు.రైతులను ఉపాధి కూలీలను ఆదుకునేందుకు ప్రతి కుటుంబానికి 200 రోజులు పని కల్పించి రోజు వేతనం 600 రూపాయలు ఇవ్వాలని ఉపాధి కూలీలకు వారం వారం బిల్లులు చెల్లించాలని పని ప్రదేశాలలో నీడ మెడికల్ కిట్లు మంచినీటి సౌకర్యం కల్పించాలని అన్నారు రైతుల పంటకు మద్దతు ధర చట్టాన్ని పార్లమెంటులో చేయాలని అన్నదాత సుఖీభవ 20000 రూపాయలు వెంటనే ఇవ్వాలని రైతులు వ్యవసాయ కూలీలు కౌలు రైతులు అప్పులన్నింటిని రద్దు చేయాలని తదితర డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దాసు, వెంకటేశ్వర గౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ప్రసాద్, సత్యరాజు, చిన్న చిన్నయ, దేవకుమార్, వెంకటరమణ, నబి సాహెబ్, మహమ్మద్ షరీఫ్, పెద్ద శేషన్న, చిన్న శేషన్న, నాగ లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రం విలేజ్ ఉన్నత పాఠశాలలో ముగిసిన సమ్మర్ క్యాంప్

కేసముద్రం, మే 20(పల్లె వెలుగు): తెలంగాణ విద్యాశాఖ ఆదేశానుసారం ఈనెల 6 నుండి 20 వరకు 15 రోజులపాటు వేసవి సెలవులలో 15 సం.ల లోపు బాల బాలికలకు 'సమ్మర్ క్యాంప్' జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేసముద్ర%శీ% విలేజ్ లో నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రామనర్సయ్య తెలిపారు. ఈ క్యాంపులో బాలబాలికలకు క్రీడలలో నైపుణ్యాలు, బొమ్మలు గీయడం, బొమ్మల్ని తయారు చేయడం, కుట్టు, అల్లికలు మొదలగు అంశాల్లో మెలకువల్ని నేర్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంపు వల్ల మాకు వేసవి సెలవులు సద్వినియోగం అయ్యాయని, అలాగే మేము ఎన్నో విషయాల్ని ఉపాధ్యాయుల ద్వారా నేర్చుకున్నామని, ప్రతి సంవత్సరం ఇలాగే నిర్వహిస్తే బాగుంటుందన్నారు. గ్రామం లోని వివిధ పాఠశాలలో చదివే విద్యార్థులమంత ఒకచోట కలిసే అవకాశం వచ్చిందన్నారు. సమ్మర్ క్యాంపులో ఆటలు పోటీలు నిర్వహించి గెలిచిన వారికి, యాక్టివ్ గా పాల్గొన్న వారికి చివరి రోజున ముగింపు కార్యక్రమంలో వారికి బహుమతులు, అలాగే 15 రోజులపాటు విద్యార్థులకు వివిధ రకాల స్నాక్స్, అల్పాహారం అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రాం నర్సయ్య తెలిపారు. ఈ క్యాంపు నిర్వహణలో ఫిజికల్ డైరెక్టర్ కస్తూరి పద్మ, సైన్స్ టీచర్ టి నాగమణి,



సోషల్ టీచర్ జి రోజారాణి, క్రాఫ్ట్ టీచర్ యు సుజాత, తెలుగు, గణిత ఉపాధ్యాయులు ఎస్ సుధాకర్, ఇ శ్రీనివాస్ వివిధ అంశాలపై బోధించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్ నిమ్మల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాన్ని ఉల్లంఘిస్తే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు

**- ఆకస్మిక తనిఖీలను ముమ్మరం చేయాలి**
**- క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో మే 20 పల్లె వెలుగు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ (పీసీ-పీఎన్‌డీటీ) చట్టాన్ని ఉల్లంఘిస్తే స్కానింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తప్పవని.. సమన్వయ శాఖల అధికారుల బ ృందాలు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు, డెకాయ్ ఆపరేషన్లను ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్‌లో గర్భస్థ పిండలింగ నిర్ధారణ నిషేధ చట్టం, ఏఆర్‌టీ-సరోగసీ చట్టాల అమలుపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం జరిగింది. కమిటీ సభ్యులు, సెకండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ కమ్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జ్ ఎ.సత్యానంద్ హాజరైన సమావేశంలో కమిటీ ఛైర్మన్, కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ఫిర్యాదులు వస్తే వాటిని త్వరితగతిన విచారించి, తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని.. చట్టంలోని నిబంధనలపై ప్రజల్లో విస్త ృత అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు వైద్య ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమం, పోలీస్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ప్రస్తుతమున్న స్కానింగ్ కేంద్రాలకు అదనంగా కొత్త రిజిస్ట్రేషన్లకు సంబంధించిన తొమ్మిది దరఖాస్తులను, మూడు రెన్యువల్ దరఖాస్తులను, నాలుగు క్యాన్సిలేషన్ దరఖాస్తులను కమిటీ పరిశీలించి, చర్చించి, ఆమోదం తెలిపింది. అదేవిధంగా ఏఆర్‌టీ లెవెల్-1 కేటగిరీకి సంబంధించిన రెండు దరఖాస్తులు, ఏఆర్‌టీ లెవెల్-2 కేటగిరీకి సంబంధించిన రెండు దరఖాస్తులతో పాటు సరోగసీ క్లినిక్‌కు సంబంధించి ఒక దరఖాస్తుకు కమిటీ ఆమోదం తెలిపింది. కొత్తగా స్కానింగ్ కేంద్రాల ఏర్పాటుకు, రెన్యువల్‌కు, మార్పులు, చేర్పులకు వచ్చే దరఖాస్తులను క్షుణ?ంగా పరిశీలించిన అనంతరం మాత్రమే కమిటీకి నివేదించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.సమావేశంలో డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, వాసవ్య స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జి.రేష్మీ, ఐవీఎఫ్ స్పెషలిస్ట్ డా. పద్మజ, ఎన్‌హెచ్ఎం డీపీఎంవో డా. నవీన్ పాల్గొన్నారు.

## దళిత విద్యార్థి జేమ్స్ దాడిని ఖండించిన పిడియస్ యు ఎం.అంకన్న





కడప పల్లె వెలుగు ప్రతినిధి మే 20 తిరుపతి, విద్యానికేతన్ ఇంజనీరింగ్ కాలేజీలో మూడవ సంవత్సరం చదువుతున్న జేమ్స్ ను చంపేందుకు ప్రయత్నించడం దారుణమైన చర్యని,పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న ఒక ప్రకటనలో ఖండించారు. కడప జిల్లా కేంద్రం పిడియస్ యు రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో మంగళవారం వారు మాట్లాడుతూ.. ఈ దుర్మార్గానికి పాల్పడిన రౌడీషీటర్ సాయి రూపేష్, చోటా బ్లేడ్ గ్యాంగ్ ల పై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రుయా ఆస్పత్రిలో చేరిన బాధిత విద్యార్థి జేమ్స్ కు మెరుగైన వైద్యం అందించాలన్నారు. రౌడీషీటర్ అండ్ గ్యాంగ్ పై తిరుచానూరు పోలీసులు నామమాత్రపు కేసు నమోదు చేయడం సిగ్గు చేటని మండిపడ్డారు. కులం పేరుతో దూషించి చంపేందుకు కుట్ర చేసిన వారి పై హత్యాయత్నం, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు.జేమ్స్ కు తక్కువ జాతివాడంటూ ప్రతి రోజు అవమానించడం, మూత్రం నోట్లో పోసి ఒకటిన్నర రోజు చిత్ర హింసలు పెట్టడం, ఆటవిక చర్యతో పాటు కులదురంకార చర్య అన్నారు. ఈ దుర్మార్గమైన చర్యను పిడియస్ యు రాష్ట్ర కార్యవర్గంగా తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ దుర్మార్గానికి పాల్పడిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. జేమ్స్ కు న్యాయం కోసం రాష్ట్ర ప్రభుత్వం స్పందించి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడియస్ యు నగర నాయకులు వెంకటేష్,అఖిల్ నాయుడు,రాజా పాల్గొన్నారు.

## కడప ప్రకాశ్‌నగర్‌లో ముంపు సమస్యపై తక్షణ స్పందన ఎమ్మెల్యే మాధవి గారు చర్యలు



కడప పల్లె వెలుగు ప్రతినిధి మే 20 కడప నగరంలోని ప్రకాశ్‌నగర్‌లో బహుళ అంతస్తుల భవనాల వద్ద గుర్రపుడెక్క మూసేయడంతో మురుగు ప్రవాహానికి ఆటంకం ఏర్పడి, వర్షాకాలంలో ముంపు పరిస్థితులు ఏర్పడే ప్రమాదం నెలకొంది. ఈ రోజు ప్రదేశాన్ని కడప ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ప్రభుత్వ విప్ రెడ్డప్పగారి మాధవి స్వయంగా సందర్శించి, పరిస్థితిని సమీక్షించారు. సంబంధిత అధికారులతో చర్చించి, గుర్రపుడెక్కను తొలగించి కాలువలో మురుగు ప్రవాహాన్ని పునరుద్ధరించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షాకాలానికి ముందే ప్రజల ఇబ్బందులు తలెత్తకుండా చూడటమే లక్ష్యంగా మాధవి చర్యలు చేపట్టారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ప్రవీణ్ కుమార్

బనగానపల్లె మే 20 పల్లె వెలుగు జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా బనగానపల్లె పట్టణంలోని హై స్కూల్ గ్రౌండ్ నందు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు మరియు ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ వారి ఆధ్వర్యంలో మంగళవారం నాడు మెగా రక్తదాన శిబిరాన్ని సీఐ ప్రవీణ్ కుమార్,ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు టంగుటూరి సీనయ్య ప్రారంభించారు. ముందుగా భారత్ - పాక్ ల మధ్య యుద్ధంలో అమరుడైన మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడి అవసరమైన వారికి సంబంధించిన గ్రూప్ రక్తం లభించక ఎంతో మంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు చోటు చేసుకుంటుండడం మనకు తెలిసిందే.అందువలన స్థానిక ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ సభ్యులు చేస్తున్న కార్యక్రమాలు ఎంతో అమోఘమని వారు కొనియాడారు.అదే విధంగా యువకులు సమాజంలో చెడు అలవాట్లకు దూరమై ఇటువంటి మంచి కార్యక్రమాలకు చేయూత, ప్రోత్సాహాన్ని ఇవ్వాలని వారు సూచించారు.యువత ఇటువంటి కార్యక్రమాల్లో ముందుండి ఇతరులను ప్రోత్సహించాలని వారు అన్నారు.రక్తదాన కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేయడం జరిగిందని అలాగే రక్తదానం చేసినవారికి ప్రశంసాపత్రాలను అందజేయడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ప్రతినిధి షాషావలి,పబ్బి కుర్రాడు,ఉదయ్, జాకీర్,అశోక్,సాయిరాం,అత్తార్ అన్ను,మారుతీ సాకారం,బ్లడ్ అచ్చు, మౌల,మహేష్,కర్నాటి అభిలాష్,సూర్య వర్ధన్ రెడ్డి,టీచర్ నాగరాజు, మల్లారెడ్డి,నగేష్,హైదర్ తదితరులు పాల్గొన్నారు..



## మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





**నరసాపురం: చీఫ్ బ్యూరో మే 20, పల్లె వెలుగు** స్వయం సహాయక సంఘాల మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు మంగళవారం నరసాపురం మండలం పలు గ్రామాలలో స్వయం సహాయక గ్రూపులు నిర్వహిస్తున్న యూనిట్లను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా లక్ష్మణేశ్వరం గ్రామంలో పిండి వంటలు స్వీట్లు తయారు చేసే యూనిట్, సార్వ గ్రామంలో మినీ డైరీ యూనిట్, తూర్పుతాళ్లలో ఫ్లోర్ మిల్లు పచ్చళ్ళు తయారు చేసే యూనిట్, చామకూరి పాలెం లో డొక్క తాడు పరిశ్రమను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి క్షేత్రస్థాయిలో పరిశీలించి, యూనిట్ నడిపే వారి సభ్యులతో మాట్లాడారు. కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మీ పిల్లలు ఏమి చదువుతున్నారు, ఏమి పనులు చేస్తారని ఆరా తీశారు. మీరు తయారు ఐటమ్స్, మార్కెట్ ఏ విధముగా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యూనిట్ సభ్యులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని అన్నారు. స్వశక్తితో నిలబడేందుకు బ్యాంకు రుణాలు బ్యాంకు లింకేజీ సి ఐ ఎఫ్, స్త్రీ నిధి, పీఎం ఈజీ ఏపీ, తదితర ప్రభుత్వ బ్యాంకు రుణాలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్డిఓ దాసిరాజు, డి ఆర్ డి ఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, తాహసిల్దార్ అయితం సత్యనారాయణ, ఏపిఎం నాగభూషణం నాయుడు, సీసీలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రేపురాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ జిల్లాపర్యటన



**భీమవరం: చీఫ్ బ్యూరో మే 20, పల్లె వెలుగు** రాష్ట్ర పర్యాటకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ మే 21 బుధవారం పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా సమాచార శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. 21వ తేదీ విజయవాడ నుంచి బయలుదేరి సుమారు ఉదయం 11.00 గంటలకు భీమవరం చేరుకోనున్నారు. అనంతరం భీమవరం ఏరియా ఆసుపత్రిని సందర్శించి ఆరోగ్య మౌలిక సదుపాయాల సమీక్ష,, సిబ్బందితో సంభాషిస్తారు. అర్బన్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించడం - పోషకాహార చార్ట్, రికార్డుల తనిఖీ, అంగన్వాడి వర్కర్లతో పిల్లలతో సంభాషిస్తారు. ఉదయం యోగా సెషన్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో పాల్గొనడం, ప్రసంగం యోగాలో పాల్గొనే వారితో సంభాషించడం, దీపం పథకం పొందుతున్న లబ్ధిదారుని గృహాన్ని క్షేత్రస్థాయిలో సందర్శిస్తారు. పారిశుధ్యం, తాగునీరు, గృహనిర్మాణం కింద సౌకర్యాల సమీక్ష. సరసమైన ధరల దుకాణం రేషన్ స్టాక్ సమీక్ష, పనితీరు పరిశీలన, ధాన్యం సేకరణ కేంద్రాన్ని సందర్శించడం నాణ్యత తనిఖీ, స్టాక్ స్థితి, రైతులతో సంభాషించడం, హౌసింగ్ లేఅవుట్ సందర్శన, లబ్ధిదారులతో ముఖాముఖి, జిల్లా అధికారులతో సమావేశమై పలు ఆదేశాలు జారి, ప్రభుత్వ వసతి గృహం సందర్శన, పిల్లలతో సంభాషించి మౌలిక వసతులు, ఆహార పదార్థాలు తనిఖీ, ప్రకృతి సేద్యాన్ని సాగు చేస్తున్న క్షేత్ర పరిశీలన, గ్రామ సచివాలయం సందర్శన, ప్రజలకు అందిస్తున్న సర్వీసులు పరిశీలన, కాళ్ల మండలం కొప్పుపల్లె లో రాత్రి బస చేయనున్నట్లు జిల్లా సమాచార శాఖ ఆ ప్రకటనలో తెలిపింది.

# మహానాడు సూపర్ సక్సెస్



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మే 20** పార్టీ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు నియోజక వర్గం నందు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో 8000 మందితో "నియోజక మహానాడు" సూపర్ సక్సెస్ కావడం జరిగింది.అనుకున్న జనాభా కంటే దానికి రెట్టిపుంగా నాయకులు,కార్యకర్తలు,నందమూరి అభిమానులు,ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేయడం జరిగింది.లి ఈ నియోజక వర్గ మహానాడుకు ముఖ్య అతిథులుగా పోలిట్ బ్యూరో సభ్యులు %డ% కడప జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప శ్రీనివాసుల రెడ్డి ,అనంతపురం మాజీ ఎమ్మెల్యే %డ% ప్రొద్దుటూరు నియోజక వర్గ మహానాడు పరిశీలకుడు ప్రభాకర్ చౌదరి పాల్గొన్నారు. నియోజక వర్గ మహానాడు నందు ప్రొద్దుటూరు అభివృద్ధికి సంబంధించి ప్రవేశ పెట్టిన తీర్మానాలనునాయకులు,కార్యకర్తలు,నందమూరి అభిమానులు,ప్రజలు ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ,రాష్ట్ర నాయకులు %జ.వీ% సురేష్ నాయుడు ,మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య ,మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి ,రాష్ట్ర వక్ోబోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ ,ప్రొద్దుటూరు పరిశీలకుడు ప్రసాద్ ,మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆసం రఘురామి రెడ్డి ,%ఎ.నా% ముక్తియార్ ,జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి ,తెదేపా పట్టణ అధ్యక్షుడు %జు.ఎ% సుధాకర్ రెడ్డి ,మండల కన్వీనర్ బాబుల్ రెడ్డి ,నాయకులు బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి ,వంగల నారాయణ రెడ్డి ,సుధాకర్ రెడ్డి ,కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జబిబుల్లా ,%దీ.జ% నాయకులు బొర్రా రామాంజనేయులు ,చల్లా రాజగోపాల్ యాదవ్ ,వద్ది బాలుడు గారు,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు ,టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి ,తెదేపా మాజీ మండల అధ్యక్షుడు సిద్ధారెడ్డి నాగముని రెడ్డి ,%ఖ.జ% కెనాల్ డిస్ట్రిబ్యూటరి వైస్ చైర్మన్ ద్వార్శల గురివి రెడ్డి ,%ుచీుఖజ%



జిల్లా అధ్యక్షులు చింతకుంట కుతుబుద్దీన్ ,డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్ ధనిరెడ్డి రామచంద్రా రెడ్డి ,మాజీ పట్టణ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు గారు,మున్సిపల్ కౌన్సిలర్లు,బేపారి బ్రదర్స్,మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు,నందమూరి యువ సేవాసమితి సుదర్శన్,సుబ్బయ్య,గ్రామ సర్పంచ్లు,మాజీ గ్రామ సర్పంచ్లు,అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలు బోగా శివకళ్యాణి ,కోటా శ్రీదేవి రమా,సుబ్బమ్మ,భాగ్యమ్మ,నాయకులు,కార్యకర్తలు,నందమూరి అభిమానులు,ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవం చేసుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలి

### ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు ఆస్పత్రులలోనే మెరుగైన వైద్య పరీక్షలు, చికిత్స అందించేందుకు వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### ఆసుపత్రులలో రోగులకు అందుతున్న సేవలపై వైద్యాధికారులు, ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**నరసాపురం చీఫ్ బ్యూరో మే 20 పల్లె వెలుగు** మంగళవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి నరసాపురం ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓ.పి రిజిస్టర్లు, పలు విభాగాలను, వైద్య సేవలు అందించే అన్ని వార్డులు క్షుణ?ంగా పరిశీలించారు. అక్కడ అందుతున్న సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి వార్డులో చంటి బిడ్డ తల్లులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో డాక్టర్లు ప్రతిరోజు వచ్చి శ్రద్ధగా చూస్తున్నారా, మీకు సౌకర్యాలు ఎలా ఉన్నాయి, బెడ్ షీట్లు రోజూ మారుస్తున్నారా అని ప్రశ్నించి అడిగి సమాచారం తెలుసుకున్నారు. టాయిలెట్స్, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సౌకర్యాలు పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డి సి హెచ్ ఎస్, ఆసుపత్రి కమిటీ సభ్యులు, వైద్యాధి కారులుతో మాట్లాడుతూ సిబ్బంది పనితీరు, ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలు, వారికి అందిస్తున్న మందులు, ఆసుపత్రికి ప్రతిరోజు వచ్చే రోగుల సంఖ్య, ఆసుపత్రిలో జరుగుతున్న ఆపరేషన్లు వంటి విషయాల పై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యాధికారులు, డాక్టర్లు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించి రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు పెంచేందుకు గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు ఉచిత అల్ట్రాసౌండ్ స్కానింగ్ చేయడానికి ప్రముఖ వైద్యులు డాక్టర్ పద్మావతి ముందుకు రావడం పట్ల జిల్లా కలెక్టర్ ఆమెను అభినందించారు. కంటి వైద్యానికి సంబంధించి ఏ స్కాన్ అవసరమని కమిటీ సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా కలెక్టర్ స్పందించి ఏ స్కాన్ కొనుగోలుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎమర్జెన్సీ, క్యాజువాలిటీ విధుల నిర్వహణలో షిఫ్ట్ వారీగా పనిచేసి రోగులకు మెరుగైన సేవలు అందించే విధంగా చూడాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ను ఆదేశించారు. రెవిన్యూ డివిజనల్ అధికారి, మున్సిపల్ కమిషనర్ మరియు ఆసుపత్రి కమిటీ సభ్యులు తరచుగా ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందుతున్న సేవలపై ఎప్పటికప్పుడు పరివేక్షించాలన్నారు. చెవి, ముక్కు, గొంతు ఆపరేషన్లకు సంబంధించి అవసరమైన మిషన్లు వైద్య సేవ నిధుల ద్వారా కొనుగోలు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గుండెపోటు వచ్చిన సమయంలో ప్రాణాపాయ స్థితి నుండి కాపాడడానికి రూ.45 వేలు విలువైన తేనిప్లేక్టసే ఇంజక్షన్ ఉచితంగా చేయడం జరుగుతుందని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఈ ఇంజక్షన్ గురించి వైద్య సిబ్బంది ద్వారా అందరికీ తెలిసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కుక్కకాటు, పాము కాటుకు సంబంధించిన ఇంజక్షన్లు ఎప్పుడు ఆసుపత్రిలో అందుబాటులో ఉండే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.ఆసుపత్రిలో ఏసీ, నాన్ ఏసీ గదుల అద్దె పెంపునకు సంబంధించి కమిటీ సభ్యులతో సంప్రదించి నిర?యం తీసుకోవాలన్నారు. ఆసుపత్రి అవసరాలకు నాలుగు ఏసీలు కొనుగోలుకు కలెక్టర్ అనుమతి మంజూరు చేశారు. ఈ సమావేశంలో ఆర్డిఓ దాసిరాజు, డి సి హెచ్ ఎస్ పి.సూర్యనారాయణ, ఆస్పత్రి కమిటీ సభ్యులు డాక్టర్ ఎం.కోటేశ్వరరావు, డాక్టర్ ఎనుమల సతీష్, పోలిశెట్టి నళిని, ఆసుపత్రి సూపరింటెండెంట్ సంపత్ కుమార్ , డాక్టర్లు, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, తహసిల్దార్ సత్యనారాయణ, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## నరసాపురం పట్టణం ఎన్టీఆర్ కాలనీలో లబ్ధిదారులకు అందుతున్న ప్రభుత్వ పథకాలపై ఆరా...

### ఉచిత గ్యాస్ సిలిండర్ పొందుతున్నారా
### పింఛన్ ఎంత వస్తుంది
### రేషన్ బియ్యం ప్రతినెల తీసుకుంటున్నారా
### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**నర్సాపురం చీఫ్ బ్యూరో మే 20 పల్లె వెలుగు** మంగళవారం నరసాపురం పట్టణం ఎన్టీఆర్ కాలనీలో ఎస్సీ, బీసీ సంక్షేమ హాస్టల్స్ పనులు పరిశీల చేయుటకు వచ్చిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కాలనీలో నివాసం ఉంటున్న తాడి అనసూయ, లంక కనకదుర్గతో మాట్లాడుతూ మీకు ప్రభుత్వం అందించే పింఛన్ సొమ్ము ప్రతినెల అందుతుందా, ఎంత అందుతుంది, ఉచిత గ్యాస్ సిలిండర్ పొందుతున్నారా, గ్యాస్ డెలివరీ డబ్బులు తీసుకుంటున్నారా, ఎం డి యు వాహనం ప్రతినెల మీ ఇంటి వద్దకు వచ్చి రేషన్ సరుకులు అందిస్తున్నారా అని అరా తీశారు. ప్రతినెల రూ.4 వేలు చొప్పున ప్రతినెల మొదటి తేదీనే అందుకుంటున్నామని, ఇప్పటికీ ఉచితముగా రెండు గ్యాస్ సిలిండర్లు తీసుకున్నాము అని, గ్యాస్ డెలివరీకి డబ్బులు అడగడం లేదని, రేషన్ బియ్యం బాగున్నాయని, ఇబ్బందులు ఏమి లేవని ఆ మహిళలు బదులుఇవ్వగా జిల్లా కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో ఆర్డీవో దాసిరాజు, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, తాహసిల్దార్ అయితం సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

## స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధి పొందాలి



**ఏలూరు చీఫ్ బ్యూరో , మే, 20 : పల్లె వెలుగు** రాష్ట్ర సెర్ప్ సీఈఓ శ్రీమతి కరుణ వాకాటి ఏలూరు జిల్లాలో స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధిని పరిశీలించేందుకు మంగళవారం ఏలూరు జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏలూరు స్థానిక రెవిన్యూ అతిథి గృహానికి చేరుకున్న కరుణ వాకాటి ని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పూలమొక్కను అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో స్వయం సహాయక సంఘాల మహిళలకు అందిస్తున్న రుణాలు, వాటిని వారు ఏ విధంగా సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారన్న విషయాలను జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ని కరుణ వాకాటి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో స్వయం సహాయక సంఘాల మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాల ద్వారా స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించుకుని అభివృద్ధి పథంలో వెళుతున్నారని, రుణాల రికవరీ కూడా 99 శాతానికి పైగా ఉందని, బ్యాంకులు కూడా డ్వాక్రా సంఘాలకు రుణాలు అందించేందుకు ఆసక్తి చూపుతున్నాయని చెప్పారు.

## వాతావరణం మార్పు దృశ్య రైతులు అప్రమత్తంగా ఉండాలి

### ఇప్పటి వరకు జిల్లాలో 6.92 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం చీఫ్ బ్యూరో మే 20 పల్లె వెలుగు** మంగళవారం కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లాలోని ధాన్యం కొనుగోలు సేకరణ భద్రత పై జిల్లా డివిజన్ మండల స్థాయి కమిటీలతో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ మార్పులు దృశ్య రైతులకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 6.92 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యమును రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం జరిగిందన్నారు. వర్షాభావం కారణంగా ఏఎంసీ గోదాములలో భద్రపరచాలని, తార్పాలిన్ తో ధాన్యమును కప్పి భద్ర పరచాలని అన్నారు. మండల స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. మండల స్థాయిలో ఇచ్చిన నివేదిక ప్రకారం ధాన్యం కొనుగోలు లక్ష్యాలను కేటాయించడం జరిగిందన్నారు. గోనే సంచులు విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడటం జరిగిందన్నారు. ఎక్కడ రైస్ మిల్లు వద్ద దిగుమతి విషయంలో జాప్యం లేకుండా త్వరితగతిన దిగుమతి చేయటం జరిగిందని అన్నారు. మండల స్థాయి కమిటీలు నిరంతరము శ్రమిస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ఏమైనా సమస్యలు ఉంటే రైతు సేవా కేంద్రాలు, మండల స్థాయి అధికారులు లేదా జిల్లా టోల్ ఫ్రీ నెంబర్ 8121676653, ఫోన్ చేసి సమస్యలను పుష్కరించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ గూగుల్ మీట్ లో డివిజన్ అధికారులు, జిల్లా సివిల్ సప్లయ్ డిస్టిక్ మేనేజర్ టి.శివరామ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి జెడ్..వెంకటేశ్వరరావు, జిల్లా కోపరేటివ్ అధికారి నాగరాజు, డీఎస్ఓ ఎన్ సరోజ, జిల్లాలో రెవెన్యూ డివిజన్ అధికారులు, తాహసిల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులు, పాల్గొన్నారు.

## గిరిజనులకు జ్యూట్ బ్యాగుల ట్రైనింగ్



**కొత్తపల్లి- పల్లె వెలుగు :** మండలంలోని శివపురం గూడెం లో జ్యూట్ బ్యాగు ల తయారీ ట్రైనింగ్ 10రోజుల ప్రోగ్రాం కార్యక్రమాన్ని ఐటీడీఏ పీవో వెంకట శివ ప్రసాదు ప్రారంభించారు ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ సీసీడీపీ కన్జర్వేషన్ కం డెవలప్మెంట్ ప్రోగ్రాం కింద ఐ టి డిఎ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది వీరికి అన్ని రకాల జ్యూట్ బ్యాగులు తదితర ఉత్పత్తుల గురించి మంచి పరిజ్ఞానం ఉన్న వారితో 20 మంది చెంచు గిరిజనమహిళలకుట్రైనింగ్ ఇప్పించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ గుండల నాయక్ హార్టికల్చర్ ఆఫీసర్ ధనుంజయ స్కూల్ హెచ్ఎం వీరన్న లు తదితరులు పాల్గొనడం జరిగింది

# ముందుకు కదలని సచివాలయ వీఆర్వో ల పదోన్నతుల దస్త్రం

### అయోమయం లో 150 మంది వీఆర్వో లు పట్టించుకోని జిల్లా రెవిన్యూ యంత్రాంగం

**నంద్యాల మే 20,పల్లె వెలుగు :-** కర్నూలు, నంద్యాల జిల్లాలో 150 మంది వీఆర్వోల పదోన్నతుల దస్త్రం ముందుకు కదలడం లేదు. సచివాలయ వ్యవస్థ ఏర్పడిన తొలినాళ్లలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 469 మందిని గ్రేడ్-2 వీఆర్వోలను నియమించారు. రెండేళ్ల తర్వాత పదోన్నతి ఇస్తామని గత ప్రభుత్వం 2023లో జీవోను విడుదల చేసింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 150 గ్రేడ్-1 వీఆర్వో పోస్టులు ఖాళీలు ఉన్నాయి. గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ' కూటమి' ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రేడ్-2 వీఆర్వోలు ప్రస్తుత కలెక్టర్ రంజిత్ బాషాను కలిసి గోడు వెళ్లబోసుకున్నారు. జీవో ప్రకారం అర్హుల జాబితాను సిద్ధం చేయాలని గత సంవత్సరం అక్టోబరు పదో తేదీన జిల్లా కలెక్టర్ ఉత్తర్వులి చ్చారు. ప్రస్తుత సంవత్సరం జనవరి ఏడో తేదీకి సీనియారిటీ జాబితా తయారు చేశారు. 150 ఖాళీలకు రోస్టర్ తయారు చేసి దాని ఆధా రంగా అర్హులతో తుదిజాబితాను మార్చి నెల 25వ తేదీ నాటికి ఒక వారం అనగా 03.04.2025 అభ్యంతరాల గడువుతో సిద్ధం చేశారు. ఒక వారం అభ్యంతరాల వ్యవధి పూర్తయిన తర్వాత వారు ఏప్రిల్ 19 వరకు ఆలస్యం చేసి ఏప్రిల్ 19న వచ్చినా %వా.జ% విభజన ఉత్తర్వులు సాకుగా చుయించి 30 ఏప్రిల్ న సవరించబడిన తుదిజాబితాను ఒక వారం అభ్యంతరాల గడువుతో సిద్ధం చేసి విడుదల చేసారు.మే 9 నాటికి ఒక వారం అభ్యంతరాల వ్యవధి పూర్తయిన ఇప్పటి వరకు పదోన్నతులు కల్పించలేదు. కలెక్టర్ ఈ ఫైల్‌ను ఆమోదించారని సమాచారము. కానీ సంబంధిత అధికారులు ప్రొసీడింగ్స్ ఇవ్వడానికి ఆలస్యం చేస్తున్నారు. వీరితో పాటు మొదలయిన జనవరిలో జూనియర్ అసిస్టెంట్ నుండి సీనియర్ అసిస్టెంట్ పదోన్నతులు పూర్తయ్యాయి. శ్రీకాకుళం జిల్లా %ఎ.=.ా% గ్రేడ్ 2 నుండి గ్రేడ్ 1 వరకు ప్రమోషన్లు కేవలం 2 నెలల్లోనే పూర్తయ్యాయి. కలెక్టర్ గ చోరవ తీస్కోని ప్రమోషన్లు ఇవ్వాల్సిందిగా పలువురు సచివాలయ వీఆర్వో లు కోరుతున్నారు.

## బుడమేరు, వాగుల గండ్లు పూడ్చివేత, మరమ్మత్తు పనులకు రూ.48.15 కోట్లు మంజూరు.

### కేబినెట్ ఆమోదం తెలిపిందని వెల్లడించిన శాసనసభ్యులు కృష్ణ ప్రసాదు కొన్నిరోజుల్లోనే కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నిక.

**ఎన్టీఆర్ జిల్లా, (మైలవరం), చీఫ్ బ్యూరో మే 20 పల్లె వెలుగు** బుడమేరు, వాగుల గండ్లు పూడ్చివేత, మరమ్మత్తు పనులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.48.15 కోట్లు మంజూరుకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపిందని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష?ప్రసాదు వెల్లడించారు

మైలవరం పట్టణంలో మంగళవారం నిర్వహించిన మినీ మహానాడు కార్యక్రమంలో ఎమ్మెల్యే క ృష?ప్రసాదు మాట్లాడుతూ ఈ మేరకు ప్రభుత్వ ఉన్నతాధికారుల నుంచి సమాచారం అందినట్లు వెల్లడించారు. అతి త్వరలోనే వీటి మరమ్మతుల పనులను చేపట్టనున్నట్లు వెల్లడించారు.

గత ఏడాది ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో కురిసిన అకాల వర్షానికి మైలవరం నియోజకవర్గం వ్యాప్తంగా బుడమేరు, కోతుల వాగు, పులివాగు, చెరువులకు చాలా చోట్ల గండ్లు పడిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించి 126 పనులకు గానూ రూ.48.15కోట్ల అంచనా వ్యయంతో ఎమ్మెల్యే క ృష?ప్రసాదు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.

రానున్న ఖరీఫ్ సీజన్లోపు ఈ పనులను పూర్తి చేయాల్సి ఉంది. కానీ నిధులు మంజూరు కానందున వాటి మరమ్మత్తు పనులు నిలిచిపోయాయి. దీనిపై పట్టు వదలని విక్రమార్కునిలా శ్రమించిన శాసనసభ్యులు క ృష?ప్రసాదు ఎట్టకేలకు నిధులు సాధించారు. ఈ సమస్యపై అసెంబ్లీ సమావేశాల్లో సైతం ప్రస్తావించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కు, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులను ప్రత్యేకంగా కలిసి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తాజాగా క్యాబినెట్ నుంచి గ్రీన్ సిగ్నల్ రావటంతో అతి త్వరలోనే పనులు ప్రారంభించి, సాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో పూర్తి చేస్తామని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి, మంత్రి నిమ్మల రామానాయుడు గారికి, ఉన్నతాధికారులకు క ృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా మరి కొన్ని రోజుల్లోనే కొండపల్లి మున్సిపాలిటీకి చైర్మన్ ఎన్నిక కూడా ఉంటుందన్నారు. మినీ మహానాడు రోజున ఈ రెండు శుభవార్తలు వినటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ నెల 22న ఎన్టీఆర్ జిల్లా స్థాయి మహానాడు కూడా మన మైలవరం నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి సి.ఏ కన్వెన్షన్ హాల్లో నిర్వహిస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూడా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు హాజరై, జిల్లా స్థాయి మహానాడును కూడా విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తను గౌరవం ఇచ్చి, తిరిగి గౌరవం పొందుతానని అన్నారు.




తన పట్ల అనుచితంగా ప్రవర్తించి తనను కావాలని ఎవరైనా సరే ఇబ్బంది పెడితే నా రియాక్షన్ కూడా అంతకు వందరెట్లు ఎక్కువగా ఉంటుందన్నారు. కేవలం ఎన్నికల అప్పుడే రాజకీయాలని మిగతా సమయంలో ప్రజాసేవ, అభివ ృద్ధి తన ప్రధాన ధ్యేయమన్నారు. రాత్రి నిద్ర సమయంలో, భోజన విరామం సమయంలో తప్పితే తన పూర్తిగా ప్రజలతోనే మమేకమై నియోజకవర్గ అభివ ృద్ధి కోసం శ్రమిస్తున్నట్లు వెల్లడించారు. తను సత్యాన్ని, ధర్మాన్ని నమ్మానని అన్నారు. లోపల ఒకటి, బయట ఒకటి చెప్పటం తన నిజం కాదన్నారు. ప్రజలకు చేయగలిగినంత మంచి పనులు చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేద్దామన్నారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గెలుపే ధ్యేయంగా పనిచేయాలి..





### -కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది
### ౹సమిష్టి కృషితో నియోజకవర్గంలో తెదేపాజండా ఎగరవేద్దాం
### -జిల్లా టీడీపీ అధ్యక్షులు, టీడీపీ ఇన్ చార్జ్

**మంత్రాలయం , మే 20, :** రాబోయే స్థానిక పంచాయతీ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షులు తిక్కా రెడ్డి, మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇన్ చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి అన్నారు.
మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మంత్రాలయం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మినీ మహానాడు కార్యక్రమానికి డోన్ టిడిపి ఇన్చార్జ్ ధర్మవరపు సుబ్బారెడ్డి, కర్నూలు ఎంపీ బస్తి పాటి నాగరాజు హాజరయ్యారు. ముందుగా దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఇప్పటి నుంచే పార్టీని గ్రామస్థాయి నుంచి పటిష్ట పరచాలన్నారు. సూపర్ సిక్స్ లో భాగంగా పలు సంక్షేమ పథకాలు ప్రజలకు అందించామన్నారు. నామినేట్ పదవులు వచ్చిన రాకపోయినా క్రమశిక్షణతో పార్టీకి పని చేయాలన్నారు. కులాన్ని చూసి ఓటు వేయరని లీడర్ షిప్ ను చూసి ఓటు వేస్తారన్నారు. తెదేపా హయంలోనే మంత్రాలయం నియోజకవర్గంలో సిసి రోడ్లు, పులికనుమ, ఆర్డీఎస్ ప్రాజెక్టులు, తదితర సంక్షేమ పథకాలు తీసుకురావడం జరిగిందని, అయినా టిడిపి జెండాను మంత్రాలయంలో ఎగర వేయలేక పోవడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటి నుంచే రాబోయే స్థానిక పంచాయతీ ఎన్నికల్లో క్లస్టర్లు బూతు ఇన్చార్జిలు, మండల నాయకులు, నియోజకవర్గ ఇన్చార్జ్ తో కలిసికట్టుగా పనిచేసి స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని ప్రకటించినా నియోజకవర్గంలోని ప్రతి టీడీపీ నాయకులు, కార్యకర్తలు సహకరించి వారి గెలుపుకు క ృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు రామక ృషా?రెడ్డి , రాకేష్ రెడ్డి , రాజేష్ రెడ్డి , పల్లెపాడు రామిరెడ్డి , ముత్తురెడ్డి , కౌతాళం టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య, యువ నాయకులు సురేష్ నాయుడు, బసలదొడ్డి ఈరన్న , వరదరాజు, అశోక్ రెడ్డి , ఎంపిటిసి మేకల వెంకటేష్ , బంగారం నరసింహ , రాఘవేంద్ర , మాజీ జెడ్పీటిసి లక్ష్మయ్య , మాలపల్లి మాజీ సర్పంచ్ చావడి వెంకటేష్, చంద్ర, ఆర్ లక్ష్మయ్య , నాలుగు మండలాల టీడీపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి !



### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పబ్బాపురం సమీపంలో ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభ స్థలం వద్ద అధికారులతో సమావేశం

**కడప చీఫ్ బ్యూరో , మే 20 : పల్లె వెలుగు** ఈ నెల 26 నుండి 29వ తేదీ వరకు జిల్లాలో పర్యటించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను ప్రోటోకాల్ నిబంధనల మేరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జేసీ అదితిసింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, ..లతో కలిసి.. జిల్లాలో ముఖ్యమంత్రి పాల్గొనే సికే.దిన్నె మండల పరిధిలోని పబ్బాపురం సమీపంలో ఏర్పాటు చేసే బహిరంగ సభా స్థలం వద్ద జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు జారీచేశారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా విధులు కేటాయించిన అధికారులందరూ.. ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పక పాటించాలన్నారు. ముఖ్యమంత్రి పాల్గొనే సభా ప్రాంగణం, పరిసరాలలో పారిశుద్ధ్య పనులు పక్కాగా వుండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పాల్గొనే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా వుండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. . ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, డిపివో రాజ్యలక్ష్మి, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, పోలీసు, ఫైర్ ఆఫీసర్ ధర్మా రావ్, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ ఎస్ ఈ శ్రీనివాస రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### డ్వాక్రా సంఘాల సభ్యులకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ2182. 16 కోట్ల రుణ ప్రణాళిక లక్ష్యం సీఈఓ కరుణ వాకాటి




**ఏలూరు, చీఫ్ బ్యూరో మే, 20 పల్లె వెలుగు** ఏలూరు జిల్లాలో డ్వాక్రా సంఘాల సభ్యులకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ. 2182. 16 కోట్ల రుణ ప్రణాళిక లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని సెర్ప్ సీఈఓ శ్రీమతి కరుణ వాకాటి చెప్పారు. స్థానిక వట్లూరు లోని టిటిడిసి నందు మంగళవారం డీఆర్డీఏ అధికారులు, సిబ్బంది, డ్వాక్రా సంఘాల సభ్యులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తో కలిసి కరుణ వాకాటి పాల్గొన్నారు. ఈ సందరరేగా కరుణ వాకాటి మాట్లాడుతూ జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళల జీవనోపాధుల నిమిత్తం స్వయం ఉపాధి కార్యక్రమాలకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2182. 16 కోట్ల రూపాయలు రుణాలుగా అందించడం జరుగుతుందన్నారు. దీనికోసం వార్షిక జీవనోపాధుల రుణ ప్రణాళిక సర్వే మరియు సూక్ష్మ రుణ ప్రణాళిక తయారీలో డ్వాక్రా సంఘ సభ్యులకు అవగాహన కలిగించడం, తదితర అంశాలపై అవగాహన కలిగించారు. రుణాలు పొందే డ్వాక్రా సంఘాల సూక్ష్మ రుణ ప్రణాళికలను ఈ నెలాఖరులోగా రూపొందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సూక్ష్మ రుణ ప్రణాళికల రూపకల్పన, లబ్ధిదారుల ఎంపికలో హార్టికల్చర్, ఫిషరీస్, పశు సంవర్ధక, పరిశ్రమల శాఖ మొదలగు శాఖల సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో డ్వాక్రా సంఘాలు అభివ ృద్ధి బాటలో పయనిస్తున్నాయని, డ్వాక్రా సంఘాల మహిళలకు మంజూరుచేసిన రుణాలు 99 శాతానికి పైగా వసూలవుతున్నాయన్నారు. రుణాలు సద్వినియోగం చేసుకుని డ్వాక్రా సంఘాల మహిళలు ఆర్థికాభివ ృద్ధి సాధిస్తున్నారని చెప్పారు. . డి.ఆర్.డి. ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్, డా.ఆర్. విజయరాజు, ప్రాజెక్ట్ మేనేజర్, డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్లు, ఎపియంలు, సీసీలు మరియు విఓఏలు, తదితరులు హాజరు అయ్యారు.



### ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు...



**పల్లె వెలుగు వెలుగోడు:**ప్రముఖ చలనచిత్ర సినీ నటుడు, మ్యాన్ ఆఫ్ మాసేస్ జూనియర్ ఎన్టీఆర్ 42వ జన్మదిన వేడుకలను వెలుగోడు పట్టణంలో మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. జూనియర్ ఎన్టీఆర్ మండల ప్రెసిడెంట్ . ఎస్ ఎం వలి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను అభిమానుల సమక్షంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని తమ అభిమాన నటుని పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందరరేగా ప్రెసిడెంట్ ఎస్ ఎం వలి మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ మండల వైస్ అసోసియేషన్ ఏర్పాటు చేసి ఆ అసోసియేషన్ ద్వారా పేద విద్యార్థుల విద్యాభివ ృద్ధి కోసం క ృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అభిమానులు వెంకటేష్, ప్రసాద్, మస్తాన్, సల్మాన్, ఆసిఫ్, తులసి, రాజు, హబీబుల్లా తదితరులు పాల్గొన్నారు.

### మే 22న తిరుమలలో హనుమజ్జయంతి వేడుకలు

**తిరుమల చీఫ్ బ్యూరో మే 20 పల్లె వెలుగు** ప్రతి సంవత్సరం వైశాఖ మాసం బహుళదశమినాడు తిరుమల క్షేత్రంలో ఘనంగా నిర్వహించే హనుమజ్జయంతి వేడుకలు ఈ ఏడాది మే 22వ తారీఖున టీటీడీ అత్యంత వైభవంగా నిర్వహించనుంది. శ్రీవారి ఆలయానికి ఎదురుగానున్న శ్రీ బేడి ఆంజనేయస్వామివారికి, కాలినడకబాటలో ఏడవ మైలు వద్ద ఉన్న శ్రీప్రసన్న ఆంజనేయస్వామి వారికి హనుమజ్జయంతినాడు ప్రత్యేక పూజలు జరుగనుంది. తిరుమలలోని జాపాలి తీర్థంలో కూడా హనుమజ్జయంతి ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించబడుతుంది. ఈ సందరరేగా సాంప్రదాయానుసారం టీటీడీ తరపున శ్రీ జపాలి హనుమాన్ కు పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. కాగా మొదటి ఘాట్‌రోడ్డులోని ఏడవమైలు వద్ద ఉన్న శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి నిలువెత్తు విగ్రహానికి అదే రోజు సాయంత్రం 3 గంటలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను టీటీడీ నిర్వహిస్తుంది. ఈ నేపథ్యంలో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు టీటీడీ భక్తులు, స్థానికుల సౌకర్యార్థం ఉచిత రవాణా సౌకర్యాన్ని తిరుమల నుండి ఏడో మైలుకు, తిరిగి తిరుమల చేరడానికి కూడా కల్పిస్తున్నది.

### కడప విమానాశ్రయంలో ఆక్టోపస్ బృందం మాక్ డ్రిల్ నిర్వహణ



**కడప చీఫ్ బ్యూరో మే 20 పల్లె వెలుగు** ఉగ్రవాదులు విమానాశ్రయంపై దాడికి దిగితే, అటువంటి పరిస్థితిని ఎలా సమర్థవంతంగా ఎదుర్కోవాలో అర్థం చేసుకునేందుకు ఆక్టోపస్ బ ృందం ఆధ్వర్యంలో కడప ఎయిర్‌పోర్ట్‌లో మాక్ డ్రిల్ నిర్వహించబడింది. ఈ డ్రిల్‌కి ఏ ఎస్ పి మూర్తి నేత ృత్వం వహించారు. జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ సిమ్యులేషన్‌లో ఉగ్రదాడి సంభవించిన సందరరేలో పోలీసు శాఖ, రెవెన్యూ, వైద్య, అగ్నిమాపక శాఖల సమన్వయ చర్యలను పరిశీలించారు. డ్రిల్లులో కమలాపురం సీఐ ఎస్.కె రోషన్, వల్లూరు ఎస్సై బి పెద్ద ఓబన్న, రెవెన్యూ అధికారులు, వైద్య సిబ్బంది, ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులు చురుకుగా పాల్గొన్నారు. ఈ మాక్ డ్రిల్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో విభిన్న విభాగాల మధ్య సమన్వయం, స్పందన వేగం మరియు తక్షణ చర్యలపై స్పష్టత పెరిగిందని అధికారులు తెలిపారు.



# శ్రీ శ్రీ శ్రీ మహాయోగి తిక్క లక్ష్మమ్మ అవ్వ జాతర





## కబడ్డీ పోటీలో విజేతలకు బహుమతులు పంపిణీ డబ్బా ఈరన్న యూనిట్ ఇన్చార్జి,,,,

నందవరం పల్లె వెలుగు మే 20 నందవరం మండల పరిధిలో కనకవీడు గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ మహాయోగి తిక్క లక్ష్మమ్మ అవ్వ జాతర సందరరేగా ఎమ్మిగనూరు నియోజకవర్గం సభ్యులు బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు 17వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరిగిన కబడి పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు మంగళవారం రోజున పంపిణీ చేసిన టిడిపి యువ నాయకులు వారు మాట్లాడుతూ యువతకు క్రీడారంగంలో కృషి పట్టుదలతో ముందుకెళ్లాలని యువత తలుచుకుంటే ఏదైనా సాధించగల శక్తి సామర్థ్యాలు ఈ వయసులోనే ఉన్నాయని గ్రామాలలో క్రీడా రంగంలోముందుకెళ్లాలని వారికి ఎటువంటి సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. గ్రామస్థాయి నుండి మండల స్థాయి మండల స్థాయినుండి జిల్లా స్థాయి, జిల్లా స్థాయిని రాష్ట్రస్థాయి జాతి స్థాయిలో ముందుకెళ్లాలని కొనియాడారు. గెలుపొందిన టీములు ఎన్టీఆర్ యూత్, బిజీ శివ టీమ్, సోమ నాయుడు టీమ్, లకు మొదటి బహుమతి రు,10016, రెండవ బహుమతి రు 60 16,మూడో బహుమతి రు,4016 ప్రధానం చేసిన టిడిపి యువ నాయకుడు డబ్బా ఈరన్న, పిడుదు హనుమంతు,మాన్ దొడ్డి వీరన్న డిలర్ మునుస్వామి, డీలర్ నరసింహులు డీలర్ దుబ్బన్న, రామలింగప్ప, శాస్త్రి, రాంబాబు మినుగు ఈరన్న, మల్లయ్య ఈరన్న, కోట్ ఎంపేర్ల, కోటి, రాముడు, నాయుడు, టిడిపి కార్యకర్తలు యువకులు మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటిన్ కు 15 వేలు విరాళం.



అర్థ వీడు మే 20 పల్లె వెలుగు ప్రకాశం జిల్లా .గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి గారిని అర్ధవీడు మండలం బొల్లుపల్లె గ్రామ పంచాయతీకి చెందిన కాయకాకుల రవికుమార్ పోక వెంకట శివ పోక సురేష్ లు మర్యాపూర్వకంగా కలిసి అన్న క్యాంటీన్ నిర్వహణకు తమ వంతు సహకారంగా 15 వేలు ఆర్థిక సహాయం ఎమ్మెల్యే గారికి అందచేశారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే అభినందించారు.

## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కార్డులు పంపిణీ చేసిన జనసేన నాయకులు



మహానంది మే 20 పల్లె వెలుగు:- జనసేన పార్టీ బీమా జన సైనికుల ధీమాగా ఉంటుందని జనసేన నాయకులు జంగం మహేష్, చక్రపాణి పేర్కొన్నారు. మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నవారికి పార్టీ సభ్యత్వం కార్డులను పంపిణీ చేశారు. జనసేన పార్టీ సభ్యత్వంతో ఐదు లక్షల వరకు ప్రమాద బీమా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పిన్న కృష్ణ మూర్తి,నాగేంద్ర, దుర్గ,జనసైనికులు పాల్గొన్నారు.

# కార్యకర్తే పార్టీకి అధినేత





## కార్యకర్తల కృషి ఫలితమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ విజయం.

## మే 27, 28, 29 తేదీల్లో కడపలో జరిగే మహానాడు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేద్దాం.

## గిద్దలూరు మహానాడు కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల.

అర్థవీడు .మే 20 పల్లె వెలుగు వ్యవసాయ రిపోర్టర్

ప్రకాశం జిల్లా. గిద్దలూరు .కార్యకర్తే టీడీపీకి అధినేత అని బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండే పార్టీ అని తెలుగుదేశం అని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం పట్టణంలోని విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి చిత్ర పటానికి నివాళులు అర్పించి తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అండతో పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఎమ్మెల్యే అన్నారు. అధికారంలో ఉన్న లేకపోయినా కార్యకర్తలకు సీఎం చంద్రబాబు నాయుడు గారు ఎల్లప్పుడూ అండగా ఉన్నార నీ గతంలో పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి ప్రమాద భీమా ద్వారా రూ. 2 లక్షలు అందిస్తే ప్రస్తుతం రూ. 5 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు. ఇటీవల నియోజకవర్గలో రోడ్డు ప్రమాదంలో మరణించిన కార్యకర్తల కుటుంబాలకు కూడా ఒక్కొక్కరికి రూ. 5 లక్షలు పరిహారం అందించడం జరిగిందన్నారు.బీసీ ఎసి ఎస్టీ మైనారిటీ వర్గాలకు రాజ్యాధికారం ఇచ్చిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు.రాష్ట్రం విడిపోయిన తర్వాత రాష్ట్రానికి పెద్ద దిక్కులగా సీఎం చంద్రబాబు 2014లో నిలబడ్డారని రాష్ట్రం అభివృద్ధి చెందుతున్న తరుణంలో ప్రస్తుత మాజీ సీఎం జగన్ మోసపూరితమైన హామీలు ఇచ్చి 2019లో అధికారంలోకి వచ్చారని అన్నారు.

అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇష్టానుసారంగా వ్యవహరించారాని రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి దివాలా తీసేలా చేశారన్నారు. తిరిగి రాష్ట్రాన్ని చంద్రబాబు బాగు చేస్తున్నారని అన్నారు. అన్ని వర్గాల వారిని ఆదుకుంటూ ఇచ్చిన హామీలన్నిటిని నిలబెట్టుకుంటూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ఈనెల 27, 28, 29 తేదీలలో కడపలో జరిగే మహానాడు కార్యక్రమాన్ని కార్యకర్తలు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమానికి కార్యకర్తలు భారీగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, జడ్పీటీసీ సభ్యులు, మార్కెట్ యార్డ్, నగర పంచాయతీ, సొసైటీ బ్యాంకు చైర్మన్లు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, ప్రధాన కార్యదర్శులు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలు పాటించాలి ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి



మహానంది మే 20 పల్లె వెలుగు - వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలను పాటించాలని మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మహానందిలో ముమ్మరంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలన్నారు. సరైన ధ్రువపత్రాలు లేని వారికి జరిమానా విధించమన్నారు.

# కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి ఊపిరి

# 4 ఏళ్లలో టెక్స్‌టైల్ పార్క్ పూర్తి



**ఎమ్మిగనూరులో ఎన్టీఆర్, బీవీ విగ్రహాలను ఏర్పాటు**

**ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి**

**స్థానిక సంస్థల్లో విజయం సాధించాలి**

**ఎంపీ బస్తిపాటి నాగరాజు**

**టీడీపీ పాలన స్వర?యుగం : తిక్కారెడ్డి,,,,,**

**పార్టీకి సేవ చేసిన వ్యక్తులకు పార్టీ అండ,**

**సోమిశెట్టిజి**

**విజయవంతంగా మహానాడు**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 20 కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి ఊపిరి అని, పార్టీ జెండాను కష్టకాలంలో మోసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని, గత ఏడాది మాజీ సీఎం జగన్ మహానాడుకు రాకుండా కార్యకర్తలకు అడ్డుకున్నారని, గత ఎన్నికల్లో ఎన్ని అడ్డంకులు సృష్టించిన కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చామని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కుర్ని కళ్యాణ మండపంలో ఎమ్మిగనూరు నియోజకవర్గం మహానాడు కార్యక్రమం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఎంపీ బస్తిపాటి నాగరాజులు పాల్గొన్నారు. ముందుగా ర్యాలీగా బయలుదేరి పార్టీ జెండాను ఆవిష్కరించి, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వాన్ని అంతం చేసి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు కూటమి మంచి పాలనను తీసుకొచ్చామన్నారు. ఈ 11 నెలల కాలంలో అన్న క్యాంటీన్, పెన్షన్ల పెంపు, సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లుగా భావించి ముందుకు పోతున్నామన్నారు. గ్రామాల్లో, వార్డుల్లో రోడ్లు వేసి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. జిడిపి ద్వారా శాశ్వత తాగునీటి పరిష్కారం కోసం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశీర్వాదంతో 300 కోట్లు కేటాయించడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు. ఎంతో కష్టపడి టెక్స్ టైల్ పార్కును తీసుకొచ్చానని దానిని కూడా వైసిపి నాయకులు శిలాఫలకంకే పరిమితం అనడం సిగ్గుచేటు అన్నారు. గతంలో నా తండ్రి బీవీ మోహన్ రెడ్డి ఇదే టెక్స్ టైల్ ను తీసుకొస్తే అప్పటి సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి కడపకు తీసుకువెళ్ళింది ఎవరని ప్రశ్నించారు. నాలుగేళ్ల లోపు ఈ పార్కును పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చి వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి తీరుతానని స్పష్టం చేశారు. పశ్చిమ ప్రాంతంలోని గుండ్రేవుల, ఆర్డీఎస్ ప్రాజెక్టులను వైసిపి ప్రభుత్వం నాశనం చేసిందని మండిపడ్డారు. త్వరలోనే ఆదోని డివిజన్ కు సాగు తాగునీరు అందించే ప్రాజెక్టును రూపకల్పనకు తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మిగనూరులో దాదాపు రెండు నెలలోపే దివంగత ఎన్టీఆర్, మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి ల విగ్రహాలను రెండు సర్కిళ్లల్లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రతి వార్డులో, గ్రామంలో బీవీ నగర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని, అందరికీ పదవులు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల్లో విజయం సాధించాలి ఎంపీ బస్తిపాటి నాగరాజు త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో విజయం సాధించాలని ఎంపీ బస్తిపాటి నాగరాజు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మహానాడు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో అభివృద్ధి చెందుతున్న ప్రాంతం ఎమ్మిగనూరు అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సహకారంతో చేనేత కొరకు ఎంపీ నిధులు కింద చేనేత శాలకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సహకారంతో కర్నూల్ విమానాశ్రయం నుండి విజయవాడ ప్రాంతానికి ప్రత్యేక విమానాన్ని కేటాయించడం జరిగిందని ఇందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. టెక్స్ టైల్ పార్కు కోసం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఎంతో శ్రమించారన్నారు. బీసీ హాస్టల్లకు రూ. కోటి రూపాయలు నిధులు కేటాయించినట్లు తెలిపారు. టీడీపీ పాలన స్వర?యుగం తిక్కారెడ్డి కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి ఊపిరి అని టిడిపి జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి పేర్కొన్నారు. ఎమ్మిగనూరు మహానాడు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలు అంకితభావంతో పనిచేసేటప్పుడే పార్టీకి మనుగడ ఉంటుందన్నారు. అటువంటి కార్యకర్తలు టిడిపిలోకి ఉన్నారని గుర్తు చేశారు. మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి ద్యాస అంతా ఎమ్మిగనూరు వైపే ఉండేదని గుర్తు చేశారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన మొట్టమొదటిగా అగ్ని ప్రమాదంలో కొట్టాలు కాలిపోయిన సమయంలో ఎమ్మిగనూరుకు ఫైర్ ఇంజన్ తీసుకొచ్చారని తెలిపారు. అలాంటిది మొదలై ఉమ్మడి నియోజకవర్గం ఉన్నప్పుడు అన్ని గ్రామాలను అభివృద్ధి చేసి నేటికీ గుర్తు వచ్చేలా చేశారని ఆయన కొనియాడారు. అలాంటి అభివృద్ధిని తనయుడుగా డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ముందుకు తీసుకెళ్లడం సంతోషకరంగా ఉందన్నారు. తాను మంత్రాలయం ఇంచార్జి ఉన్నప్పుడు పులికనుమ ప్రాజెక్టు సాధించడం జరిగిందని తెలిపారు. కార్యకర్తలకు అండగా తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు పార్టీకి సేవ చేసిన వ్యక్తులకు పార్టీ అండ కూడా చైర్మన్ సోమిశెట్టి పార్టీకి జెండా మోసి సేవలు చేసిన ప్రతి వ్యక్తికి న్యాయం జరుగుతుందని, అధైర్య పడాల్సిన అవసరం లేదని కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. మహానాడు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి బివి మోహన్ రెడ్డి పేరును రాష్ట్రంలో కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా ఎక్కడ మర్చిపోరున్నారు. గత ఐదు సంవత్సరాలు మాజీ సీఎం జగన్ ను నమ్మి ప్రజలు మోసపోయారన్నారు. రాష్ట్రంలో వైసిపి పార్టీ అడ్రస్ లేకుండా ప్రజలు చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని ప్రజలు అఖండ విజయంతో కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడం జరిగిందన్నారు. సీఎం చంద్రబాబు మన రాష్ట్రాన్ని ప్రపంచ పఠంలో నిలబెట్టాలని ఎంతో శ్రమిస్తున్నారని ఆయనకు ప్రతి ఒక్కరు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దశల వారికి అమలు చేస్తూ సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు తీసుకు వెళ్తున్నామని తెలిపారు.



# "టీడీపీ నిర్లక్ష్యం కారణంగా వైయస్ఆర్ హెల్త్ క్లినిక్స్ మూసివేత

## గ్రామీణ ప్రజల ఆరోగ్య భద్రత నాశనం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 20** ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని ముగతి గ్రామం నందు తన స్వగృహంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు నేరుగా, తక్షణ ఆరోగ్య సేవలు అందించాలనే మహత్తర ఆవశ్యకతను గుర్తించి, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 2019–20లో చేపట్టిన వైయస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్స్ (%ూ= ఎఎజం%) కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య రంగంలో సంచలనమైన మార్పులను తీసుకువచ్చింది. ఈ హెల్త్ క్లినిక్స్ పేద, మధ్యతరగతి ప్రజలకు వారి గ్రామంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో అదుతేమైన సేవలందించాయి. దేశంలో ఇలాంటి వాస్తవం మరో రాష్ట్రంలో లేదు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం 10,000కి పైగా హెల్త్ క్లినిక్స్ ఏర్పాటు చేసి, సుమారు 3,000–4,000 జనాభా ఉన్న ప్రతి గ్రామానికి ఒక వైద్య కేంద్రం ఏర్పాటు చేసింది. సర్వత్రా వైద్య సదుపాయాలు 14 రకాల ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు మరియు చికిత్సలు, ఇందులో బీపీ, షుగర్, టిబి స్క్రీనింగ్, రక్త పరీక్షలు, మాతృశిశు సంరక్షణ, టీకాలు, ఆహార సూచనలు, మలేరియా నిర్ధారణలు ఉన్నాయి. ప్రముఖమైన మల్టీ లెవల్ హెల్త్ ప్రొవైడర్లు (%మీూ): దీ.ూఎ చీబతీంఱఅస్త్ర% పూర్తి చేసిన యువతులను నియమించి, %ూచీవీ%లు, ఆశా వర్కర్లతో కలిసి గ్రామస్థాయిలో ఆరోగ్య సేవల కోసం సమన్వయం చేశారు. ప్రతి రోజు వైద్య సేవలు గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిస్థితిని మానిటర్ చేసి, అనుమానాస్పద కేసులను తక్షణమే వైద్య పరీక్షలకు తరలించారు. కరోనా సమయంలో కీలక పాత్ర: మహమ్మారి సమయంలో క్లినిక్స్‌లో ఉచిత రక్తపరీక్షలు, వైద్య సలహాలు అందించడం ద్వారా వైరస్ వ్యాప్తి నియంత్రణకు గొప్ప సహకారం అందించారు. 2025 ఏప్రిల్ 24 తేదీన హెల్త్ క్లినిక్స్‌లో పనిచేస్తున్న %మీూ%లు తమ వేతనాలు, ఇన్సెంటివ్స్ విడుదలకు వేటు పడడంతో సమ్మె నిర్వహిస్తున్నారు ఈ సమ్మె కారణంగా, వైద్య కేంద్రాలు మూతపడటం, గ్రామీణ ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందకపోవడం తీవ్ర పరిస్థితిని సృష్టించింది. పేద, మధ్యతరగతి ప్రజలు ప్రైవేట్ దవాఖానాలకు వెళ్ళాల్సి వస్తోంది, వారు అధిక ధరకే వైద్యం పొందాల్సి ఉంది. ప్రభుత్వం ఇప్పటి వరకు %మీూ%ల సమస్యలకు పరిష్కారం చెప్పక, నిర్లక్ష్యం ప్రదర్శించింది. మల్టీ లెవల్ హెల్త్ ప్రొవైడర్ల వేతనాలు, ఇన్సెంటివ్స్ చెల్లించాలి. వైయస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్స్‌ను వెంటనే తిరిగి ప్రారంభించాలి. ఆరోగ్య సిబ్బంది పట్ల గౌరవం, శ్రమకు తగిన విలువ ఇవ్వాలి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య సేవల కొనసాగింపు కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా పేదల ఆరోగ్య హక్కుల పరిరక్షణపై ప్రభుత్వం తగిన బాధ్యతలు వహించాలి. వైయస్ఆర్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆఫీసు నేరుగా మానిటరింగ్ చేయడంతో ఆరోగ్య రంగానికి భారీ మార్పులు వచ్చాయి. గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ఆధునీకరణతో పేదలకు క్షుణ?మైన వైద్య సేవలు అందించడానికి ప్రాధాన్యం ఇచ్చారు. ఉచిత మందుల పంపిణీ, పరీక్షల సౌకర్యాలు, యోగ్యత ఉన్న నర్సింగ్, ఆరోగ్య సిబ్బంది నియామకాలు వలన గ్రామీణ ఆరోగ్యం మెరుగుపడింది. సమగ్ర ఆరోగ్య సంరక్షణతో పేద కుటుంబాల జీవిత ప్రమాణాలు మెరుగయ్యాయి అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో నందవరం మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాఘవరెడ్డి, మల్లికార్జున,భీముడు, హుస్సేని పాల్గొన్నారు

# ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు




**మంత్రాలయం పల్లె వెలుగు ప్రతినిధి:** స్థానిక కొండగేని కాలనీలో జూనియర్ ఎన్టీఆర్ 42వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం అభిమానులు డీలర్ నరసన్న , గాలం వీరేష్ , ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కీర్తిశేషులు నందమూరి తారక రామారావు మనవడిగా తెలుగు చలనచిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నాడన్నారు. ఆర్ ఆర్ ఆర్ చిత్రంతో దేశవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకోని ఎనలేని కీర్తి పొందాడన్నారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో తక్కువ సమయంలో రికార్డులను బద్దలు కొట్టిన ఘనత ఒక్క జూనియర్ ఎన్టీఆర్ కే సాధ్యమన్నారు. తాత స్థాపించిన తెలుగుదేశం పార్టీలో రాబోయే రోజుల్లో కీలక నేతగా ఉంటాడన్నారు. అభిమానుల మేలుకోరే సౌమ్యుడుగా మంచి మనిషిగా గొప్ప మనసున్న హీరోగా అభిమానుల గుండెల్లో ఎప్పటికీ ఉంటాడన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని మంచి చిత్రాలు సందేశాత్మక చిత్రాలు తీసి అభిమానుల మన్ననలను సొంతం చేసుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోని , కుటుంబ సభ్యుల ఆశీర్వాదాలు ,అభిమానుల ఆశీర్వాదాలతో గొప్ప హీరో కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నందమూరి అభిమానులు బసప్ప , నారాయణ , ఇమ్రాన్ , మొబైల్ రాజు , కే బీ నరసన్న , రామాంజనేయులు , దుబ్బయ్య , తదితరులు పాల్గొన్నారు...

# ఏసిబి దాడుల్లో 2.8 కిలోల బంగారం స్వాధీనం నంద్యాల కలకలం






**లంచారాహితి కలకలం విద్యుత్ శాఖ ఏడీఏ అరెస్ట్**

**బంగారం, భవనాలు, ప్లాట్... ఏడీఏ వద్ద లంచపు సామ్రాజ్యం బయటపడింది!**

**చిన్న కమ్మలూరు రైతులపై లంచం వేటు %--% ఏసిబి అధికారుల అరుదైన దాడి**

**ఆస్తుల పైనే దాడి ఏడీఏ కుటుంబానికి షాక్**

**లంచం తీసుకుంటూ ప్రత్యక్షంగా పట్టుబడిన అధికారిపై కేసు నమోదు**

**విద్యుత్ శాఖలో అవినీతి అంతరాలం రుద్రవరం నుండి నంద్యాల దాకా దర్యాప్తు**

## నంద్యాలలో ఎసిబి సోదాలు

**పల్లె వెలుగు మే 20:-( క్రైమ్ రిపోర్టర్)** నంద్యాలలో ఏసిబి అధికారులు మంగళవారం సోదాలు నిర్వహించారు. ఈనెల 16వ తేదీన రుద్రవరం మండలం చిన్న కమ్మలూరు కు చెందిన రైతు లింగస్వామి, రామకృష? ఆచారి నుండి లంచం తీసుకుంటూ ఉండగా విద్యుత్ శాఖ అధికారి ఏ డి ఏ రవికాంత్ చౌదరి, మరో వ్యక్తిని ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన అనంతరం కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్కు ఆదేశించారు. అనంతరం ఏసీబీ డి. ఎస్. పి సోమన్న ఆధ్వర్యంలో ఏడిఏ రవికాంత్ చౌదరి ఆయన భార్య హిమబిందుకు సంబంధించి లాకర్లను తనిఖీ చేయగా దాదాపు 2 కిలోల 80 గ్రాముల బంగారు ఆభరణాలు గుర్తించినట్లు సమాచారం . దీంతోపాటు నంద్యాల సమీపంలోని రైతు నగరంలో ఒక ప్లాట్ , నివాస భవనాన్ని గుర్తించినట్లు సమాచారం. ఇప్పటికే ఏసీబీ అధికారులు కూలంకషంగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తుంది. విచారణలో మరిన్ని విశేషాలు బయటకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. అవినీతి అక్రమాలకు సంబంధించి మహానంది, బండి ఆత్మకూరు, రుద్రవరం, నంద్యాల, ఆళ్లగడ్డ తదితర ప్రాంతాల్లో పనిచేస్తున్న అధికారుల వివరాలు కొరకు ఆరా తీసినట్లు సమాచారం. ఈ దాడుల్లో ఎసిబి డిఎస్పి సోమన్న తో పాటు సిఐ కృష?య్య పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# కౌలు రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య



**గూడూరు పల్లె వెలుగు మే 20** సాగు కోసం చేసిన అప్పులు తీర్చలేక మనస్తాపానికి గురై కౌలు రైతు పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఇది. పోలీసుల వివరాల మేరకు. గూడూరు మండల పరిధి మునగాల గ్రామానికి చెందిన చాకలి పెద్ద రంగన్న (44) 5 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని సాగు చేశారు. అందులో నష్టాలు రావడంతో పాటు గతంలో చేసిన వాటితో కలిసి రూ.12 లక్షలు అప్పులయ్యాయి. వాటిని తీర్చలేక చాకలి పెద్ద రంగన్న మనస్తాపానికి గురై మంగళవారం పురుగు మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే కోడుమూరు ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యశాలకు తీసుకెళ్లారు. అక్కడ డాక్టర్లు పరీక్షించగా పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు తెలిపారు . మృతుడు భార్య చాకలి సునీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

# దారి ఇరుకుగా మారిందంటూ నిరసన

**అమరాపురం పల్లె వెలుగు మే 20:** మండల పరిధిలోని గౌడన కుంట గ్రామం ఇందిరమ్మ కాలోని అంగనవాడికి వెళ్లే దారి బురద మయమై ఇరుకుగా మారిందంటూ ఆ కాలోనివాసులు మంగళవారం తహసిల్దార్ కార్యాలయం మరియు ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. దారి ప్రక్కన ఉన్న పొలాల రైతులు ట్రాక్టర్ తో మట్టిని తోలి దారికి ఒకవైపు పెద్ద కట్టను వేయడంతో ఉన్న దారి కాస్త ఇరుకుగా మారడంతో పాటు వర్షం వచ్చి బురుదగా మారిందని, అధికారుల వద్ద వాపోయారు. వెంటనే మట్టి కట్టను తొలగించి దారిలో నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కార్యాలయం వద్ద సీనియర్ అసిస్టెంట్ రజిత మరియు ఎంపీడీవో కార్యాలయం వద్ద సీనియర్ అసిస్టెంట్ నాగరాజు కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ కాలోని వాసులు జయరామప్ప, వీర కేతరాయ, పద్మక్క, విజయమ్మ, పార్వతమ్మ, ఎన్జీరప్ప, నవీన్ కుమార్, శివమ్మ, భాగ్యమ్మ, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# యాపిల్ తింటే అందం, ఆరోగ్యం.

## ఏ పండ్లు తిన్న మంచిదే. కానీ కొన్ని చాలా మంచివి. వాటిలో ఆపిల్ పండ్లు చాలా మంచివి.....

**అనంతపురం మే 20 పల్లె వెలుగు ప్రతినిధి** యాపిల్ పండులో అనేక పోషకాలు, విటమిన్లు ఉంటాయి. రోజూ ఒక యాపిల్ తినడం వల్ల చర్మ సౌందర్యం మెరుగుపడి కాంతివంతంగా మారుతుంది. యాపిల్లో విటమిన్ ఎ, బి కాంప్లెక్స్, విటమిన్– సి పుష్కలంగా ఉన్నాయి. ఇవి చర్మం మీద సూక్ష్మక్రిములు, అదనపు నూనెను తొలగించడంలో సహాయపడుతాయి. ఈ పండులో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా మెరిసేలా చేయడంలో సహాయపడతాయి. వృద్ధాప్య సంకేతాలను తగ్గిస్తుంది. ముఖం మీద మొటిమలు, నల్ల మచ్చలను తగ్గిస్తుంది. రోజూ యాపిల్ తింటే చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. సూర్యుడి నుంచి వెలువడే హానికర నువ్వు కిరణాల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. కళ్ల కింద నల్లటి వలయాలను తగ్గిస్తుంది. యాపిల్ను బాగా మిక్స్ చేసి వచ్చే జ్యూస్లో కాటన్ బాలు అద్ది ముఖం అంతటా అప్లై చేయాలి. ఇలా కాసేపు ఉంచాలి. ముఖం పూర్తిగా ఆరిన తర్వాత నీటితో ఫేస్ క్లీన్ చేసుకోవాలి. ఇలా వారంలో 2,3 రోజులు చేస్తే ముఖం కాంతివంతంగా మారుతుందని సౌందర్య నిపుణులు సూచిస్తున్నారు.



# ఉచిత విద్యపై ఈరోజు స్పందించిన విద్యాశాఖ అధికారులను విధుల నుండి తొలగించాలి...

## రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ ఎస్ ఓ డిమాండ్...



**రాజుపాలెం పల్లె వెలుగు ప్రతినిధి మే 20** రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ, రాజుపాలెం మండల విద్యాశాఖ అధికారులు 1.శివ జ్యోతి, 2.రామస్వామి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం రైట్ టు ఎడ్యుకేషన్ ద్వారా వెనుకబడిన వర్గాల వారికి ప్రైవేట్ పాఠశాలల్లో 25% ఉచిత సీట్లు కేటాయించాలని ఏప్రిల్ 15 నుండి మే 19 వరకు ఆన్లైన్ డేట్ ఇవ్వడం జరిగింది అయితే ఈ మధ్యలో ఎక్కడే గాని రాజుపాలెం మండల విద్యాశాఖ అధికారులు గానీ అక్కడ పనిచేస్తున్న %జౣ% లు స్పందించకపోవడం ఎటువంటి ప్రకటనల ద్వారా కానీ గ్రామాలలో ప్రచారం ద్వారా తెలియపరచకపోవడం సిగ్గుచేటని వారు విమర్శించారు,గత మూడు రోజులుగా రాజుపాలెం మండల విద్యాశాఖ అధికారులపై కంప్లైంట్ ఇవ్వడం జరిగింది, 20–5–2025 తేదీన పర్లపాడు గ్రామంలో %జౣ% తో ఈరోజు కరపత్రాలు పంచడం నెలరోజుల నుంచి స్పందించకుండా ఈరోజు స్పందించడం విద్యాశాఖకు సిగ్గుచేటని వారు ఆవేదన వ్యక్తం చేశారు,విద్యార్థుల కోసం పనిచేస్తూ లక్షల రూపాయలు జీతాలు తీసుకుంటూ విద్యార్థులకు న్యాయం చేయలేని ఇటువంటి అవినీతి అధికారులపై జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకుని వీరిని తక్షణమే విధుల నుండి తొలగించాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం లేనిపక్షంలో ఉద్యమాలను చేపడుతామని తెలియజేస్తున్నాం.....

# గడివేములలో జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించిన అభిమానులు..



**పల్లె వెలుగు గడివేముల.** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలంలో జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈరోజు అభిమానుల కార్యకర్తలు ఆనందంఉత్సవాలతో కట్ చేసి బాణా సంచరాలు పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో చేసుకోవాలని ఆయనకు భగవంతుని కృపతో ఆరోగ్య ఆశీస్సులు బాగుండాలని కోరుకుంటూ భారీ అభిమానుల జన సందోహంతో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు వెంకటేష్, ఇదియ్ తుల్లా చందు యాదవ్,రఘు,ఖలీల్,సాయి, ఫారుక్, జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు..

# టీటీడీ సివిఎస్వో గా కె.వి మురళీకృష్ణ



**తిరుమల చిప్ బ్యూరో మే 20 పల్లె వెలుగు** టీటీడీ సీవీఎస్వోగా కెవీ మురళీకృష్ణను నియమించిన ఏపీ ప్రభుత్వం గతంలో ఏఎస్పీగా తిరుమలలో విధులు నిర్వహించిన మురళీకృష్ణ ప్రస్తుతంవిశాఖపట్నం 16 వ బెటాలియన్ కమాండెంట్ ఎస్పీగా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న మురళీకృష్ణను మరో రెండు రోజుల్లో టీటీడీ సీవీఎస్వో గా బాధ్యతలు స్వీకరించనున్న మురళీకృష్ణ

# కార్మిక వ్యతిరేక రైతు వ్యతిరేక విధానాలపై నిరసన



**మంత్రాలయం పల్లె వెలుగు ప్రతినిధి:** కోసిగి.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక రైతు వ్యతిరేక విధానాలపై సిఐటియు , రైతు సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం కోసిగి లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి రాముడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను తెచ్చిందని వీటిని రద్దు చేసి కార్మిక చట్టాలను అమలు చేయాలని స్కీం వర్కర్లకు కనీస వేతనం 26000 రూపాయలు ఉద్యోగ భద్రత కల్పించాలి ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనీ , రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలని , ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు వీరేష్ , పూజారి శ్రీనివాసులు , ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటమ్మ , సుజాత , ఆటో యూనియన్ నాయకులు వెంకటేశ్వర్లు , శ్రీను , నాగలింగ , నరసింహులు , వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వీరేష్ తదితరులు పాల్గొన్నారు..

# విద్యుత్ షాకుతో యువకుడు మృతి

**సి బెలగల్ పల్లె వెలుగు మే 20** విద్యుత్ మరమ్మతులు చేస్తున్న సమయంలో ఒక యువకుడు మరణించిన ఒక దురాంతకరమైన సంఘటన చోటుచేసుకుంది సి బెలగల్ మండలం పోలకల్ గ్రామానికి చెందిన తిరుపాల్ కుమారుడు నాగరాజు13 సంవత్సరాలు 8వ తరగతి చదువుతున్నాడు వేసవి సెలవులు కావడంతో అదే గ్రామానికి చెందిన విద్యుత్ పనుల కాంట్రాక్టు చేస్తున్న శేఖర్ సి బెలగల్ మండలం బ్రాహ్మణ దొడ్డి గ్రామంలో విద్యుత్ పనులు చేయడానికి తీసుకువెళ్లాడు పనులు చేస్తుండగా విద్యుత్ శాఖకు గురై మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు



## జొన్నల కొనుగోలు కేంద్రాన్ని తనకి చేసిన ఏడిఏ



**నారాయణఖేడ్ మే/20/ పల్లె వెలుగు** నాగల్ గిద్ద మండల కేంద్రంలో జొన్నలు కొనుగోలు కేంద్రాన్ని తనకి చేస్తున్న ఏడిఏ నూతన్ కుమార్ మండల కేంద్రమైన నాగలగిద్ద లో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం నారాయణఖేడ్ ఏ డి ఏ నూతన్ కుమార్ ఏవో ప్రవీణ్ చారి తో కలిసి తనకి చేశారు ఈ సందఠరేగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు అనంతరం ఫర్టిలైజర్ల షాప్ డీలర్లతో సమావేశమైన్నారు

## కాట్రపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తహశీల్దార్.

**కేసముద్రం, మే 20( పల్లె వెలుగు:**కాట్రపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం కేసముద్రం తహశీల్దార్ వివేక్, నాయబ్ తహశీల్దార్ ఎర్రయ్య, పిఏసిఎస్ ధన్నసరి సిఈఓ మల్లారెడ్డితో కలిసి సందర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి తరలించిన ధాన్యం వివరాలను సెంటర్ ఇన్చార్జి మహేష్ ను అడిగి తెలుసుకున్నారు పాల్గొన్నారు. 20 వేలకు పైగా బస్తాల ధాన్యం తరలించామని, మరొక ఐదు లారీల ధాన్యం మాత్రమే ఉందని సెంటర్ ఇన్చార్జి జల్లే మహేష్ తెలిపారు. మిగతా ధాన్యాన్ని తరలించి మూడు రోజుల్లో సెంటర్ ను మూసివేయనున్నట్లు తహశీల్దార్ తెలిపారు.



## కెంకెర లో ఘనంగా సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు




**అమరాపురం పల్లె వెలుగు మే 20**: మండల పరిధిలోని కెంకెర గ్రామం నందు ప్రముఖ సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. డీజే వాయిద్యాలతో పురవీధుల గుండా జూనియర్ ఎన్టీఆర్ చిత్రపటాన్ని ఊరేగిస్తూ న ృత్య ప్రదర్శనలతో ఘనంగా కేక్ కట్ చేసి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని వీక్షించేందుకు గ్రామ ప్రజలు తండోపతండాలుగా హాజరైనారు. హాజరైన ప్రతి ఒక్కరికి జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు క ృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేసుకోవడం కేంకెర గ్రామ ప్రజల సహాయ సహకారాలు ఉన్నందువల్ల సాధ్యమైందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కెంకెర శివన్న కుమారుడు ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం జూనియర్ ఎన్టీఆర్ అసోసియేషన్ సభ్యులు యువరాజ్ ప్రత్యేక క ృతజ్ఞతలు గ్రామ ప్రజలకు తెలియజేశారు. అలానే ఇలాంటి పుట్టినరోజు వేడుకలు వందల కొద్ది జరుపుకోవాలని గ్రామ ప్రజల మరియు ఎన్టీఆర్ అభిమానుల తరపున శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు యువరాజ్ తెలియజేశారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న జర్నలిస్ట్ కు ఆర్థిక సాయం



**హిందూపురం మే 20 పల్లె వెలుగు ప్రతినిధి** హిందూపురం పట్టణంలో అనేక సంవత్సరాలుగా జర్నలిస్ట్ గా పనిచేస్తున్న జర్నలిస్ట్ రాజగోపాల్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం హిందూపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజనేయులు ద ృష్టికి రావడంతో దివ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వేణుగోపాలరావు ద ృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి రాజగోపాల్ ఆరోగ్యం కోసం తక్షణ సహాయంగా మంగళవారం రూ.10,000 చెక్కును అందజేశారు.

# సామర్థ్యాల అభివృద్ధి ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు.






## ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమంలో ఎంఈఓ లు

**కేసముద్రం, మే 20 పల్లె వెలుగు** :ఎఫ్ఎల్ఎన్ తో సామర్థ్యాలను అభివ ృద్ధి చేయడం ద్వారా విద్యార్థుల్లో మంచి ఫలితాలను తీసుకురావచ్చని కేసముద్రం, ఇనుగుర్తి మండలాల విద్యాశాఖాధికారులు కాలేరు యాదగిరి, జంగా రూపారాణి లు అన్నారు. కేసముద్రం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 2 మండలాల ప్రాథమిక ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ 5 రోజుల శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. ప్రతిరోజు సమయపాలన పాటిస్తూ శిక్షణను బాగా ఉపయోగించుకొని విద్యార్థుల్లో సామర్థ్యాలు పెంచేలా క ృషి చేయాలన్నారు. అనంతరం 158 మంది ఉపాధ్యాయులకు మూడు గదుల్లో మండల రిసోర్సు పర్సన్లు శిక్షణ ఇచ్చారు. మొదటి రోజు తెలుగు, ఆంగ్లం, గణితం సబ్జెక్టులలోని ఎఫ్ఎల్ఎన్ అంశాలపై శిక్షణ ఇచ్చారు. వివిధ క ృత్యాలు, పరస్పర చర్చల ద్వారా అర్ధవంతమైన శిక్షణ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్పి కె.సారంగం, ఎంఆర్పీలు గనె యాదగిరి, బొరిగం రాములు, ఏదునూరి అశోక్, ఎన్నం భాస్కర్, వెలమల భాస్కర్, వట్నాల సత్యనారాయణ, మేకల సురేష్ నాయుడు, జి. మోహనక ృష?, ఘనపురం క ృష?, ఎస్.భాస్కర్, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ ఎస్ కె ఖాదర్, కంప్యూటర్ ఆపరేటర్ వెన్ను భిక్షపతి, సీఆర్పీలు ఎం.డి. సుల్తానా, బండారు స్వాతి, ఇస్సంపల్లి ఉదయ్, చీర మురళి, నేలకొండ నాగవాణి, పులి సరిత, ధారావత్ రవి, నేరెళ్ల పద్మ తదితరులు పాల్గన్నారు.



## దివ్యాంగులను పెళ్లి చేసుకున్నవారికి ప్రోత్సాహకం పెంపు: తెలంగాణ ప్రభుత్వం



సమాజం దివ్యంగులను చిన్న చూపు చూస్తుంది. ఈ ధోరణి మారాలి. ఎందుకంటే ఈ ప్రపంచం లో ఏ నిమిషానికి ఏమి జరుగునో ఎవరికీ తెలుసు? ఈ రోజు వాళ్ళు, రేపు మనం కావచ్చు..... వాళ్ళ కి కూడా ఓ భాగ స్వామి కావలిసిందే..... వాళ్ళు కూడా సంతోషం గా ఉండాలిసిండెనని తెలంగాణ ప్రభుత్వం.... దివ్యాంగులను పెళ్లి చేసుకున్న వారికి ఇచ్చే ప్రోత్సాహకాలను పెంచుతూ ప్రభుత్వం కీలక నిర?యం తీసుకుంది. ఇప్పటి వరకు రూ.50 వేలుగా ఉన్న ప్రోత్సాహక సాయాన్ని రూ. లక్షకు పెంచుతున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే, ఇక నుంచి ఇద్దరు దివ్యాంగులు వివాహం చేసుకున్నా

## మున్సిపల్ సిబ్బందికి వైద్య శిబిరం నిర్వహణ.




**కేసముద్రం, మే 20 పల్లె వెలుగు** మున్సిపల్ సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై ద ృష్టి పెట్టి ఆరోగ్యంగా ఉండాలని కేసముద్రం మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి మండల వైద్యాధికారి డా.నంబి కిషోర్ అన్నారు. మంగళవారం కేసముద్రం పిహెచ్సి వైద్య బ ృందంతో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ నంబి కిషోర్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ శివరాం, మున్సిపాలిటీ వార్డ్ ఆఫీసర్స్ ప్రభాకర్, అహ్మద్ అన్సారీ, సి హెచ్ ఓ సాజిద్, సూపర్ వైజర్ చారి, ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వల్ప కాలిక పంటలతోనే రైతులకు మేలు.

### కల్వల రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహణ.



**కేసముద్రం, మే 20 పల్లె వెలుగు:** వ్యవసాయంలో దీరెకాలిక పంటలకు బదులు స్వల్పకాలిక పంటలతో రైతులకు మేలని క ృషి విజ్ఞాన కేంద్రం మల్యాల శాస్త్రవేత్తలు తెలిపారు. మంగళవారం మండలం లోని కల్వల రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వం రైతులకు సూచించిన తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించుకోవడం, అవసరం మేరకు రసాయనాలను వినియోగించి, నేల ఆరోగ్యాన్ని కాపాడడం, విత్తనాలు పురుగు మందులు, ఎరువుల కొనుగోలు రశీదులను భద్రపరుచుకొని, నష్టపరిహారాన్ని పొందడం, సాగునీటిని ఆదా చేసుకోవడం, పంట మార్పిడి పాటించి, ఎక్కువ ఆదాయం పొందడం, చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడుకుంటూ, పచ్చిరొట్ట ఎరువులు, పశువుల పెంట, చెరువు మట్టి వలన కలిగే ఉపయోగాలను రైతులకు శాస్త్రవేత్తలు వివరించారు. రాబోయే వానకాలం సీజన్ 2025 –26 గాను వివిధ పంటలలో సాగు చేసే వివిధ రకాల విత్తనాలు, మేలైన యాజమాన్య పద్ధతులు, వరి పంటలో నేరుగా విత్తనాలు వెదజల్లి మంచి దిగబడులు పొందేలా సలహాలు సూచనలు అందించారు. రైతులు పురాతన మూస పద్ధతులను విడనాడి, నూతన వ్యవసాయ పద్ధతులను అనుసరించి, ఖర్చులను తగ్గించి మంచి దిగబడులు పొందాలని కోరారు. పంట అవశేషాలను కాల్చకుండా నేలలో కలిపి దున్నడం వల్ల నేలకు లాభమన్నారు. ఈ కార్యక్రమంలో కెవికె మల్యాల ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మాలతి, మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీరా శ్రీనివాసరావు, కె వి కె మల్యాల శాస్త్రవేత్తలు డాక్టర్ రాంబాబు, డాక్టర్ క్రాంతి కుమార్, మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి వెంకన్న, గ్రామ రైతులు, మండలంలోని ఆయా క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు లావణ్య, రాజేందర్, శ్రీనివాస్, రవివర్మ, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## అభిమానించే ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటా.

### మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్.

### బిఆర్ఎస్ టౌన్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే 58 వ పుట్టినరోజు వేడుకలు



**కేసముద్రం, మే 20 పల్లె వెలుగు** తనపై అభిమానం చూపే ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని మహబూబాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం బానోత్ శంకర్ నాయక్ పుట్టినరోజు వేడుకలను బిఆర్ఎస్ కేసముద్రం పట్టణ అధ్యక్షుడు వీరు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి నుండి బైక్ ర్యాలీ ప్రారంభించి మహాత్మ జ్యోతిబాపూలే కేంద్రం మీదుగా పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు నిర్వహించి, గజమాల ధరింపజేసి శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే 58వ పుట్టినరోజు సందఠరేగా పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అంతకుముందు మండలంలోని వివిధ గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ జన్మదినం సందఠరేగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహమ్మద్ నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, సీనియర్ నాయకులు నీలం దుర్గేష్, రావుల శ్రీనాథ్ రెడ్డి, ఓలం చంద్రమోహన్, జాటోత్ హరీష్ నాయక్, మోడెం రవీందర్ గౌడ్, సట్ల వెంకన్న, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.





## పారిశుధ్య కార్మికులకు జమాఅతే ఇస్లామీ హింద్ సన్మానం, నిత్యవసరాల పంపిణీ



**అనంతపురం అర్బన్ మే 20 పల్లె వెలుగు ప్రతినిధి** అనంతపురంలో ధార్మిక సామాజిక సేవా సంస్థ జమాఅతె ఇస్లామీ హింద్ సభ్యులు పారిశుధ్య కార్మికులను సన్మానించి, వారికి సబ్బులు, నూనె, అరటిపండ్లు అందజేశారు. ఉషోదయం ముందే ప్రజల పరిశుభ్రత కోసం శ్రమించే కార్మికులను ఉద్యోగులుగా కాక, సమాజ సేవకులుగా చూసి వారి సేవలను గుర్తించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిలాన్, అసేన్, ఏజాస్, ఉమర్, అమీనుల్, హాజీపీర తదితరులు పాల్గొన్నారు. కార్మికుల కష్టాన్ని గుర్తించి వారితో అందరూ మానవీయతతో వ్యవహరించాలన్న సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా జె. ఎహె. ఐ.సభ్యులు తెలిపారు.

## ఆక్రమణలపై (దుకాణాలపై )చర్యలు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం అర్బన్ మే 20 పల్లె వెలుగు ప్రతినిధి** అనంతపురం కలెక్టరేట్లోని మినీ కానారేన్స్ హాల్లో కాలువల ఆక్రమణలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ వీడియో కానారేన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందఠరేగా కలెక్టర్ మాట్లాడుతూ.. అనంతపురంలో కాలువలను ఆక్రమించిన వారికి నోటీసులు అందజేయాలని తెలిపారు. జిల్లాలో కాలువలు, చెరువులు, వంకలు ఆక్రమణకు గురికాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జీసస్ నగర్లో అక్రమంగా వెలసిన దుకాణాలను మంగళవారం మునిసిపల్ అధికారులు తొలగించారు. విద్యుత్ కార్యాలయానికి ఆనుకుని ఉన్న ఖాళీ స్థలంలో కొందరు అక్రమంగా దుకాణాలను ఏర్పాటు చేసినట్లు సమాచారం. దీంతో మునిసిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు జేసీబీతో అక్కడికి చేరుకుని అక్రమంగా వెలసిన అన్ని బంకులను పాక్షికంగా తొలగించారు. దుకాణాలను ఏర్పాటు చేసుకున్న యజమానులు అధికారులతో స్వల్ప వాగ్వాదానికి దిగారు.

## ఆర్టీసీ బస్టాండ్ లో అంత జిల్లా కలెక్టర్ వినోద్



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com